www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

శ్రీకాకుళం 16

బుధవారం 30 ఆగస్టు 2017





పాఠశాలలో వరదనీరు

నరసన్నపేట బోర్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి వరదనీరు చేరి.. చెరువును తలపించింది. పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడ్డారు. తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు చిన్నారులను ఎత్తుకుని తరగతి గదులకు తీసుకెళ్లారు.

- నరసన్నపేట

అల్పపీడనం ముంచేసింది

- నిండుకుండల్లా చెరువులు
- ఉధృతంగా నదులు

మధ్య పేజీల్లో

కడగండ్లు

- జిల్లాలో భారీ వర్షాలకు 70 చెరువులు, గెడ్డలకు గండ్లు
- వరద నీటిలోనే పంట పొలాలు
- కుళ్లిన నాట్లు... ఆందోళనలో రైతులు
- గండ్లు పూడ్చాలని కలెక్టర్ ఆదేశం



పాలకొండ : వరిపైరుపై ఇసుకమేటలు



వమరవెల్లి వద్ద వరదనీటిలో పంట పొలాలు



పాలకొండ : వరదనీటిలో కుళ్లిన వరినాట్లును చూపిస్తున్న రైతు

జలదిగ్బంధం



మెళియాపుట్టి : గోకర్ణపురంలో అనారోగ్యానికి గురైన చిన్నికృష్ణను మంచంపై తీసుకెళ్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి/ శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి/ పాలకొండ టౌన్)

వాన తెరిపిచ్చినా... నీరు వదలడం లేదు. వరికి ఊపిరి పోస్తుందనుకున్న వర్షం... పంటను నిలువునా ముంచేసింది. పొలాల్లో ఇసుక మేటలు వేసేలా చేసింది. రహదారులను ఛిద్రం చేసింది. నీటి దాటికి తట్టుకోలేక కల్వర్టులు కళ్లు తేలేశాయి. చెరువులు.. గెడ్డలు కట్టలు తెంచుకొని రోడ్ల మీద పడుతున్నాయి. జనావాసాలను..పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. నాగావళి, వంశధార పరవళ్లు తొక్కుతున్నాయి. మరోవైపు కొండ వాగులు ఉరకలెత్తుతున్నాయి. జలపాతాలు కనువిందు చేస్తున్నాయి.

14లో

ఎరుపెక్కిన సముద్రం



కళింగపట్నం వద్ద వంశధార సంగమం

విచిత్రం

ఇక్కడ టికెట్... అక్కడ హాల్ట్

- ఆమదాలవలసలో ఆగకుండా ... చీపురుపల్లిలో హౌరా ఎక్స్‌ప్రెస్ హాల్ట్

6లో



విజయనగరం జిల్లా చీపురుపల్లి స్టేషన్‌లో ఆగిన సూపర్‌ఫాస్ట్

అక్రమం..

అవినీతిలో.. ఆనందం!

- ఏసీబీ వలలో హిరమండలం వీఆర్వో
- పాసుపుస్తకం కోసం లంచం డిమాండ్
- రూ.10 వేలు తీసుకుంటూ పట్టుబడిన వైనం

(హిరమండలం)

ఏసీబీ వలకు మరో రెవెన్యూ చేప చిక్కింది. పట్టాదారు పాసు పుస్తకం కోసం రూ.10వేలు లంచం తీసుకుంటూ హిరమండలం వీఆర్వో నందిగాం ఆనందరావు పట్నాయక్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించి - మిగతా 14లో



వీఆర్వో ఆనందరావు

క్రీడోత్సాహం



16లో

కేఆర్ స్టేడియంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

స్వాగతం

హమ్మయ్య.. వచ్చేశాం

ప్రభుత్వ చొరవతో ఎట్టకేలకు స్వదేశానికి చేరుకున్న గల్ఫ్ బాధితులు



16లో

విశాఖ ఎయిర్‌పోర్టులో గల్ఫ్ బాధితులకు బంధువుల స్వాగతం..

భయం వీడితేనే జయం!

● ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ● ఆకట్టుకున్న యువజనోత్సవం ● అలరించిన నృత్య ప్రదర్శనలు



మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు



(టెక్కలి)

విద్యార్థి దశలో అన్నింటా నెంబర్ వన్ స్థానంలో నిలవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని, విద్యార్థులు భయం వీడితే సాధించలేనిది ఏదీ ఉండదని పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మంగళవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెక్కలి డివిజన్ యువజనోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో పాటు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో దూసుకుపో వాలంటే అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కలలు సాకారం చేసుకోవడం యువతకే సాధ్యమని, నేను శక్తివంతుడను అని నమ్మితే అదే ముందుకు నడిపిస్తుందన్నారు. మీలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మన జిల్లా నుంచే కరణం మల్లేశ్వరి, రోణంకి గోపాల్కృష్ణ వంట వారు పుట్టుకొచ్చారని గుర్తుచేశారు. సమయం వృధా చేయకుండా చదువుతో పాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. ఓటమికి కృంగిపోవద్దని, విజయానికి నాంది అవుతుందన్నారు. అనంతరం యువజనోత్సవాల్లో పాల్గొన్న హిమశ్రీ, భార్గవి, మాధురి, జ్యోత్స్న, హేమాంజలి నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల నృత్యప్రదర్శనలు అలరించాయి. ఆద్యంతం విద్యార్థులు ఉత్సాహంతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సెట్‌శ్రీ సీఈ వో డీవీ ప్రసాదరావు, ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు కర్ణిక సుప్రియ, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.తిరుపతిరా వు, బగాది శేషగిరి, ఎల్ఎల్ నా యుడు, చాపర గణపతి, హనుమంతు రామకృష్ణ, రవి కుమార్ గాంధీ, మట్ట పురుషోత్తం, మామిడి రాము, దుక్క రమేష్‌రెడ్డి, దోని బుజ్జి, తవిటయ్య, బెహరా, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంపీ, తదితరులు



అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు



ఔరా... కళ!

సృజనాత్మకం

మహిళల సృజనాత్మకత అబ్బురపరచింది. తమలోని కళానైపుణ్యాన్ని, అత్యుత్తుమ ప్రతిభను బయటపెట్టి ఔరా అనిపించారు. దీనికి శ్రీకాకుళంలోని ఆవోపా కమ్యూనిటీ భవనం వేదికయింది. వినాయక నవరాత్రులు పురస్కరించుకొని మంగళవారం వాసవీ క్లబ్ వనిత అధ్వర్యంలో క్విల్లింగ్ వినాయకుని గ్రీటింగ్‌కార్డుల తయారీ పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో అతివలు సత్తాచాటారు. జీవం ఉట్టిపడేలా వివిధ రూపాల్లో వినాయకుని చిత్రాలు తీర్చిదిద్దారు. జోక్స్, స్క్రిప్ట్, పాటలు తదితర పోటీలతో ఉత్సాహంగా గడిపారు. వాసవీ క్లబ్ వనిత అధ్యక్ష కార్యదర్శులు బొడ్డెపు సుజాత, మండవల్లి శ్రీలక్ష్మి, కోశాధికారి మామిడిపాక గౌరీజయ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు సందడిగా జరిగాయి. - శ్రీకాకుళం సిటీ





మగువ



తాము గీసిన చిత్రాలతో పోటీలో పాల్గొన్న మహిళలు

గెలుపొందిన వారి విజయానందం

ఏకోపాధ్యాయులతో పాఠాలెలా?

ఉద్యోగుల వాయిస్



ఆర్‌వీ అనంతాచార్యులు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాల్సిందే. బదిలీల ఘట్టం ముగిసింది కానీ ఆ ప్రభావం జిల్లా కేంద్రానికి దూరంగా ఉ న్న మండలాలైన ఇచ్ఛాపురం, కవిటిపై తీవ్రంగా పడిం ది. ఇచ్ఛాపురం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 74 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.16 పాఠశాలలకు ఏకోపాధ్యాయులే మిగిలారు. దీనివలన 1 నుంచి 5 వతరగతి విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు.సీసీఈ విధానంలో పరీక్షల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, తదిత ర భారం పడి ఏకోపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవు తారు. ఇప్పటికే ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తుండటంతో గ్రామాల్లో ఆదర్శంగా నిలుస్తున్నాయి దీని వలన పాఠశాలల్లో నమోదు శాతం పెరుగుతోంది. ప్రభుత్వం విద్యారంగంలో పలు సంక్షేమ పథకాలు అమ లు చేస్తున్నప్పటికీ బోధనకు తగిన ఉపాధ్యాయులు లేకపోవటం విద్యార్థుల త ల్లిదండ్రులలో అసంతృ ప్తి కలిగిస్తోంది. దీం తో విద్యార్థులను ప్రైవే టు పాఠశాలలకు చే రువ చేస్తున్నారు. కవిటి మండలం కవిటి ఒ రియా ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతులకు ఒకే ఉపాధ్యాయుడున్నారు. ఇచ్ఛాపు రం మండలం జగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 1 నుంచి 7 వతరగతి వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఇలా జిల్లాలో అనేక మండలాల్లో పరిస్థితి ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో బోధనపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఉపాధ్యాయునిపై నమ్మకం ఉన్నప్పటికీ.. ఎక్కువ మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉంటే పాఠాలెలా అవుతాయని ప్రశ్నిస్తున్నారు. దీంతో సమాధానం చెప్పలేని స్థితి ఎదురవుతోంది. ముందుగా ఈ విధానం నుంచి బయటపడే పరిస్థితి గురించి ఆలోచించాలి. ఎక్కువ మంది ఉపాధ్యాయులున్న చోటు నుంచి తక్కువ మంది ఉన్న పాఠశాలలకు పంపాలి. పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులను, లేదంటే విద్యా వలంటీర్లను నియమించి విద్యాభివృద్ధికి తోడ్పడాల్సి ఉంది.

- ఇచ్ఛాపురం

తీరానికి చేరిన మృతదేహం

శ్రీకూర్మం(గార): మత్స్యలేశం సముద్రతీరానికి మంగళవారం ఉదయం ఓ పురుషుడి మృతదేహం చేరిందని గార ఎస్సై బలివాడ గణేష్ తెలిపారు. శ్రీకాకుళం లెప్రర్సీ కాలనీ కి చెందిన దాసరి అప్పలరాజు ఇటీవల పెద్దగన గళ్లపేట సముద్రతీరంలో వినాయకుని నిమజ్జనంలో సముద్రంలో ప్రమాద వశాత్తూ మునిగిపోగా అతని మృతదేహం మంగళవారం ఉదయం మత్స్యలేశం సముద్రతీరానికి చేరుకుందన్నారు. అతని కుటుంబసభ్యులు మృతదేహాన్ని పరిశీలించారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు పంపామన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం


చికిత్స పొందుతున్న సురేష్

టెక్కలి: మండలం తిర్లంగి గ్రామానికి చెందిన ఏలూరు సురేష్ మంగళవారం టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా గల ఓ మద్యం దుకాణంలో మద్యంలో ఎలుకలమందు కలిపి తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న సురేష్‌ను గుర్తించి హుటాహుటిన 108 వాహనం ద్వారా స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మహరాజ్ ఆయనకు ప్రథమ చికిత్సలు అందించారు. భార్యాభర్తల మధ్య గొడవలతోనే అతడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడంటున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

పాతకొజ్జిరియా(కవిటిరూరల్): పాత కొజ్జిరియా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ(45) మృతి చెందినట్లు కవిటి పోలీసులు తెలిపారు. మంగళవారం వేకువజామున సుమారుగా 3 నుంచి 5గం.లలోపు గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వి వరాల మేరకు గత మూడు రోజులగా ఈ ప్రాంతంలో మతిస్థితంలేని మ హిళ సంచరిస్తోందని తెలిపారు. పాతకొజ్జిరియా వీఆర్వో డీ.సోమయ్య ఫి ర్యాదు మేరకు హెచ్‌సీ కె.సింహాచలం కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

నాటుసారాతో ఇద్దరి అరెస్ట్


నిందితులతో ఎక్సైజ్ పోలీసులు

పలాస: వంద ప్యాకెట్ల నాటుసారాను తరలిస్తుండగా కాశీబుగ్గ ఎక్సైజ్ ఎస్ఐలు డి.ప్రభాకరరావు, కె.కృష్ణారావు దాడి చేసి మెళియాపుట్టి మండలం సవర చీపురుపల్లికి చెందిన సవర పవన్‌కుమార్, సవర చిలకమ్మలను మంగళవారం అరెస్ట్ చేశారు. అనంతరం పలాస కోర్టులో హాజరుపరిచారు. బెండి-పర్లాకిమిడి ఆలాంధ్ర రోడ్డులో పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా నిందితులు పల్సర్ వాహనంపై నాటుసారా తరలిస్తున్న విషయాన్ని గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనారణ్యంలోకి జింక


పోలీసుల సంరక్షణలో జింక

టెక్కలిటౌన్: మండలం అయోధ్యపురం పంచాయతీ చౌంపాపురం గ్రామ పరిసరాల్లోకి మంగళవారం జింక ప్రత్యక్షమయింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జింక దారితప్పి వచ్చివుంటుందని స్థానికులు భావించారు. గ్రామ సమీపంలోని పొలాల్లో జింక తిరుగుతుండగా గ్రామస్థులు గుర్తించి చాకచక్యంతో పట్టుకున్నారు. కొద్దిసేపు గ్రామంలోని వారు జింక అందాలను వీక్షించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ జి.రాజేష్ గ్రామానికి వెళ్లి జింకను స్టేషన్‌కు తరలించి సపర్యలు చేయించారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వారికి అప్పగించారు. కాగా టెక్కలిలో జింక ప్రత్యక్షం కావడం ఇదే ప్రథమం కావడంతో స్థానికులు ఆశ్చర్యంగా పరిశీలించారు. సమీపంలోని కొండల ప్రాంతం నుంచి గానీ, అటవీ ప్రదేశం నుంచి గానీ జింక దారితప్పి వచ్చివుంటుందని పలువురు భావిస్తున్నారు.

లోక్‌అదాలత్‌లో నిర్వాసిత సమస్యల పరిష్కారం

జాయింట్ కలెక్టర్ చక్రధర్ బాబు


కొత్తూరు: నిర్వాసితులతో మాట్లాడుతున్న జేసీ చక్రధర్‌బాబు

కొత్తూరు/హిరమండలం: వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల్లో నష్టపరిహారాలు పొందని వారు లోక్ అదాలత్ ద్వారా సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 9లోగా దరఖాస్తు చేసుకోవాలని జేసీ చక్రధర్ బాబు తెలిపారు. మంగళవారం మెట్టూరు పునరావాసకాలనీలో ఇరపాడు గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో నష్టపరిహారాలు పొందని వారు దరఖాస్తు చేసుకోవాలని, లేదంటే చెల్లింపులు జరగవన్నారు. నిర్వాసిత గ్రామాల్లో ఉన్న అర్హులందరికీ ఇళ్ల స్థలం, నష్టపరిహారం, యూత్ ప్యాకేజీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పునరావాస కాలనీలో గృహనిర్మాణాలకు నిర్వాసితులు ముందుకు రావాలని సూచించారు. కేటాయించిన స్థలాల్లో ఒక్కో లేఅవుట్‌లో ఇద్దరికి పట్టాలు జారీ చేశారని, దీంతో తగాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జేసీ నిర్వాసితులకు కేటాయించిన నెంబర్ల వారీగా స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ సావిత్రికి సూచించారు. ఇరపాడులో అర్హులైన వారికి యూత్ ప్యాకేజీలు అందించలేదని, అనర్హులకు, ఇతర గ్రామాల వారికి ప్యాకేజీలు ఇచ్చారని మాజీ ఎంపీటీసీ కె.సంజీవరావు ఫిర్యాదు చేశారు. తాము తీవ్రంగా నష్టపోయామని,అనర్హులకు ప్యాకేజీలు కట్టబెట్టడమే కాకుండా గ్రామసభల్లో చదివి వినిపించకుండా రహస్యంగా నష్టపరిహారం చెల్లించడంపై నిర్వాసితులు ఫిర్యాదు చేశారు. దీనిపై జేసీ గతంలో జరిగిన లావాదేవీలకు, సమస్యలకు సంబంధం లేదని, ప్రస్తుతం ఉ న్న సమస్యలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిర్వాసితులంతా సహకరించాలన్నారు.మెట్టురుగూడకు చెందిన సవర ఎంకడుతో పాటు మరో పది మందికి చెందిన 1.10 ఎకరాలు భూమి పునరావాస కాలనీకి ప్రభుత్వం తీసుకుందని,నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జేసీ చెప్పారు. ఆర్ఐ కృష్ణారావు, సర్వేయర్ శ్రీరామమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నిర్వాసితుల సమాచారం

నిర్వాసితులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచనున్నట్లు జేసీ చెప్పారు. మంగళవారం హిరమండలం తహసీల్దారు కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ 2005 నుంచి 2017 వరకు వంశధార నిర్వాసితులకు ఇచ్చిన అన్ని రకాల పరిహారాలకు సంబంధించి డిజిటల్ విధానంలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. నిర్వాసిత పంచాయతీలకు డీ నోటిఫికేషన్‌కు చర్యలు చేపడుతున్నట్లు జేసీ చెప్పారు. ఇకపై అన్ని శాఖల రికార్డులు, నిర్వాసితుల చిరునామాలు నూతన పునరావాస కాలనీల పేరు మీదనే గుర్తిస్తామన్నారు. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు మరమ్మతులకు రూ.4.50 కోట్లు మంజూరు చేశామన్నారు. పాలకొండ ఆర్డీవోగున్నయ్య,తహసీల్దారుకాళీప్రసాదరావు ఉన్నారు.

అక్రమంగా తరలుతున్న గుట్కా స్వాధీనం

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు


పట్టుబడిన గుట్కా బ్యాగులు, నిందితులతో ఎస్సై మంగరాజు

ఇచ్ఛాపురం: ఒడిశా నుంచి గుట్కా అక్రమంగా తరలిపోతూనే ఉంది. మంగళవారం రాత్రి బరంపురంలో గుట్కా ప్యాకెట్లు కొనుగోలు చేసి బస్సులో ఇచ్ఛాపురం చేరుకున్న విజయవాడకు చెందిన ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. పాత బస్టాండ్ సమీపంలో గల మర్రి చెట్టు వద్ద అనుమానస్పదంగా ఉన్న వారిని గుర్తించి,రూ.37,300 విలువైన 8గుట్కా బ్యాగులు స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని టౌన్ ఎస్సై మంగరాజు తెలిపారు. విజయవాడకు చెందిన వజ్జపు శ్రీనువాస్, సత్యవరపు రాంబాబు, దేవరపల్లి వెంకటరమణ బరంపురం నుంచి ఖైనీ, పాన్‌మసాలా ప్యాకెట్లు కొనుగోలు చేసి 8 బ్యాగులతో ఇచ్ఛాపురం బస్సులో వచ్చి పాత బస్టాండ్‌లో గల చెట్టు కింద కూర్చున్నారు. రాత్రి ఈస్‌కోస్ట్‌లో విజయవాడ వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అనుమానం వచ్చి పట్టుకోగా గుట్కా బయటపడిందన్నారు. ఆంధ్రాలో గుట్కాపై నిషేధం విధించడంతో ఒడిశా నుంచి అక్రమార్కులు కొనుగోలు చేసి తరలిస్తున్నారు. గుట్కా రవాణాలో పట్టుబడిన వారిపై సాధారణ బెయిల్ మంజూరయ్యే కేసులు నమోదు చేస్తుండటంతో వ్యాపారులు బరి తెగిస్తున్నారు. బెయిల్ కూడా సులువుగా వస్తుండటంతో రెచ్చిపోతున్నారు. ఆహార కల్తీ నియంత్రణ చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవటంతో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

ఉద్యోగవకాశాలు కల్పించండి

వజ్రపుకొత్తూరు: తీర ప్రాంతంలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దున్న వాసుదేవ్ కోరారు. మంగళవారం ఒంకులూరలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తీర ప్రాంత గ్రామాల్లో ఉపాధి పనులు నిర్వహించకపోవడంతో యువకులు నిరుద్యోగంతో సతమతమవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.శాంతమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దున్న వాసుదేవ్



స్టీల్ ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో చంద్రకుమారి

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

బీసీకాంప్లెక్స్(మందస): పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీవో పి.చంద్రకుమారి తెలిపారు. మందస బ్లాక్ కాంప్లెక్స్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి స్టీల్‌ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటుపాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్.శ్రీనివాసరావు, మందస పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డొంకూరు తిరుపతి, ప్రధానోపాధ్యాయులు ఎన్.తౌడు, బి.సుజాత, ఐ.శ్రీనివాసరావు, కె.పద్మ, ఎస్.సూర్యారావు, సీఆర్‌పీ దాసరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఆర్‌ఏల రిలే దీక్షలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షచేస్తున్న వీఆర్‌ఏలు

మందస: మందస తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యల పరిష్కారానికి వీఆర్‌ఏలు చేపట్టిన రిలేదీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమతో పనులు చేయించుకుంటున్నా తగినంత వేతనం ఇవ్వడంలేదని, గ్రామాల్లో కీలకమైన పనులు చేపట్టినా పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జి.మదన్‌మోహన్, శ్రీనివాసరావు, బి.గణపతి, ఎ.పున్నయ్య పాల్గొన్నారు.

పాముకాటుతో ఒకరికి అస్వస్థత

అక్కుపల్లి(వజ్రపుకొత్తూరు): అక్కుపల్లి గ్రామానికి చెందిన కాస తిరుపతిరావు మంగళవారం పాముకాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. ఉదయం తోటలో పని చేస్తుండగా పాముకాటు వేయడంతో హుటాహుటిన పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 24 గంటల పాటు పరిశీలనలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.

అధ్వానంగా కొండలోగాం రహదారి

హరిపురం: మందస మండలంలోని జాతీయరహదారి నుంచి కొండలోగాం మీదుగా ఎంఎంరోడ్డు అధ్వానంగా మారింది. ఈ రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటోంది. నిర్మించిన నాలుగేళ్లకే గోతులమయంకావడంతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. అధిక బరువుతో గ్రానైట్ లారీలు ఇదే రోడ్డులో వెళ్తుండడంతో కల్వర్టులు సైతం పాడవుతున్నాయని పలువురు వాపోతున్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, జడ్పీటీసీసభ్యురాలు సవరకుమారి, సర్పంచ్ సవర చంద్రమ్మ, లఖియా, బాలకృష్ణ, సవర జగ్గారావు తదితరులు కోరుతున్నారు.



రాళ్లుతేలిన కొండలోగాం రోడ్డు

ముంచెత్తిన వర్షం



నగరంపల్లి రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

● పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు ● నీటిమునిగిన పంటపొలాలు ● ఆందోళనచెందుతున్న రైతులు

మందస, వజ్రపుకొత్తూరుల్లో భారీ వర్షాలకు పంటపొలాలు,రోడ్లు జలమయమయ్యాయి.పలుచోట్ల చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. వరి పైరులో నీరు నిల్వ వల్ల కుళ్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

హరిపురం: మందస మండలంలో వాగులు, వంకలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావం సోమవారం రాత్రి, మంగళవారం వర్షం ముంచెత్తింది.దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రిజర్వాయర్లు, సాగునీటి వనరుల దిగువ ప్రాంతం పంటపొలాలు నీటమునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్దిరోజులుగా వర్షాభావ పరిస్థితులతో దిగాలు చెందిన రైతులకు భారీ వర్షాలు బెంబేలెత్తిస్తున్నాయి.వరినాట్లు వేసి పదిరోజులు కూడా పూర్తికాక పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని బుడార్సింగి గ్రామానికి చెందిన రైతు విజయ్ పాణిగ్రహి వాపోయాడు. ఈ అల్పపీడనం మరో రెండు రోజులపాటు ఉంటుందని విశాఖ వాతావరణశాఖ అధికారులు ప్రకటించడంతో రైతుల్లో మరింత ఆందోళన చెందుతున్నారు.

పొలాలు..గట్లు ఏకమై

మందస మండలంలో పలు గ్రామాల్లో భారీ వర్షాల వల్ల పొలాలు, గట్లు నీట మునిగి ఏకమైపోయాయి. ఇప్పటికే సంకుజోడి, సునాముది రిజర్వాయర్లు, మహేంద్రతనయా నది పరిధిలోవందల ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగినట్లు రైతులు చెబుతున్నారు. వరద తీవ్రత మరింత పెరిగితే భారీగా నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు.

జలచరాలవేట..!

మందస మండలంలోని కళింగదల్ డ్యాం పొంగిపొర్లుతోంది. స్పిల్‌వేపై భాగం నుంచి పొంగులా వస్తున్న నీటి ప్రవాహంలో యువకులు జలచరాలకోసం వేటాడుతున్నారు.

నీట మునిగిన రోడ్లు..రాకపోకలకు అంతరాయం

హరిపురం: పలాస నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతినడంతోపాటు నీటమునిగాయి. మందస మండలంలో మహేంద్రతనయా నది పొంగిపొర్లుతుండడంతో చీపి, బెల్లుపటియా వద్ద, సునాముది ప్రవాహం వల్ల జీఆర్‌పురం వద్ద నీటి ప్రవాహం ఉధృతిగా ఉంది. సంకుజోడి నీటి ప్రవాహంతో కుంటికోట రోడ్డుపై నీరు పొంగిపొర్లుతోంది. పలాస మండలంలో బ్రాహ్మణతర్లా, గరుడుఖండి, చినంచల రహదారుల్లో గెడ్డలు ఉధృతిగా ప్రవహిస్తున్నాయి. వజ్రపుకొత్తూరు మండలంలో బెండిగెడ్డ, నగరంపల్లి, గల్లీ వద్ద నీరు ప్రవాహం అధికంగా ఉండడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. బుడార్సింగి పంచాయతీ పరిధిలోని జెన్నాపురం, సవరతులసిగాం గ్రామాల రోడ్లు నీటితో కొట్టుకుపోయి కనీసం నడిచివెళ్లేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. కురడాలు, సవరకృష్ణాపురం రోడ్లు పూర్తిగా గోతులమయమై నీరు చేరింది. గుడ్డికోల గ్రామానికి కనీసం రహదారి సౌకర్యం లేకపోవడంతో పొలాల గట్ల మీదుగా వెళ్లాల్సివస్తోంది. బుడార్సింగి గ్రామానికి వెళ్లే తారురోడ్డు కల్వర్టు పాడైంది.



చీపిరోడ్డుపై చేరిన మహేంద్రతనయ వరద నీరు

ఉధృతంగా ఉండ్రాలగెడ్డ

వజ్రపుకొత్తూరు/పూండి: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు నగరంపల్లి, సీతాపురంబొడ్డపాడు, బెండి, వజ్రపుకొత్తూరు, కిడిసింగి, చినవంక పంచాయతీ పరిధిలో గల సుమారు 800 ఎకరాల పంటపొలాలు నీటమునిగాయి. మూడురోజులుగా పొలాల్లో నీరు ఉండడంతో వరినారు కుళ్లిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కూడా పొలాలు చెరువులను తలపించాయి.నగరంపల్లిచుట్టూఉన్న ఉండ్రాలగెడ్డ ఉధృతంగా పొంగిపొర్లడంతో వాగులు, చెరువులు జలమయమై పంటపొలాలు ముంచెత్తాయి.ఆ గ్రామంలో రోడ్డుపైకి సుమారు రెండు అడుగుల ఎత్తులో నీరు చేరడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. చినవంక, డోకులపాడు పంచాయతీ పరిధిలో గల దేశబట్టికి గండిపడడంతో ఆయకట్టు పరిధిలో పంటపొలాలు నీటమునిగాయి. దీంతో ఎంపీపీ వసంతరావు, ఎం పీడీవో తిరుమలరావు, తహసీల్దార్ రమణయ్య పరిశీలించారు.నగరంపల్లి పరిసరాల్లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఉపాధ్యక్షుడు దువ్వాడ వెంకటకుమార్‌చౌదరి, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షుడు బగాది రామయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు దువ్వాడ అప్పారావులు పంట పొలాలు పరిశీలించగా, పంట నష్టాన్ని వేయాలని అధికారులను కోరారు. సీతాపురం, పెద్దబొడ్డపాడు, బెండి, కొండవూరుల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. బెండిగెడ్డ పొంగి ఉధృతంగా ప్రవహించడంతో పొలాలు నీట మునిగాయి.

సంకుజోడికి ఆరుచోట్ల గండ్లు

హరిపురం: మందస మండలంలోని మహేంద్రతనయానది, సునాముది కాలువ, డబార్సింగి, కళింగదల్, దామోదరసాగర్,సంకుజోడి, గోపాలసాగర్, నక్కాసాయి కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సంకుజోడి కాలువకు ఆరుచోట్ల గండ్లు పడ్డాయి. వెయ్యి ఎకరాల్లో పంట నీటిమునిగింది. పలాసమండలంలో మరదరాజపురం, కంబ్రగడ, బ్రాహ్మణతర్లా, లొత్తూరు, వజ్రపుకొత్తూరు మండలంలోని మహదేవిపురం, బట్టుపాడు, నగరంపల్లి, గల్లి తదితర గ్రామాల్లో కాలువలు గండ్లు పడి పంట పొలాలు నీటమునిగాయి.



కోతకు గురై రూపుమారిన మూలపొలం కాలువ

'గిడుగు' సేవలు ప్రశంసనీయం

గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ యశోదలక్ష్మి

మందస: గిడుగు రామమూర్తి తెలుగుభాషకు చేసిన సేవలు ప్రశంసనీయమని మందస ఏపీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వై.యశోధలక్ష్మి అన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో మంగళవారం తెలుగుభాష దినోత్సవం పురస్కరించుకొని గిడుగురామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎంవీకే శేషాద్రి, అధ్యాపకులు డి.మన్మథరావు, ఐ.శశివర్మ, ఆర్.శ్రావణకుమారి, రామారావు, నాగమణి, బి.ప్రమీల పాల్గొన్నారు.

మాతృభాషపై పట్టుసాధించండి

గరుడభద్ర(వజ్రపుకొత్తూరు): ప్రతి ఒక్కరూ మాతృభాషపై పట్టుసాధిస్తే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చని గరుడభద్ర పాఠశాల హెచ్‌ఎం సీతమ్మ తెలిపారు. వ్యవహారికభాషా ఉద్యమ పితామహుడు గిడుగురామమూర్తి జయంతి పురస్కరించుకొని తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పద్యపఠనం పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.ఉమామహేశ్వరరావు, దిలీప్‌కుమార్‌సాహు, హేమాచలం, వినయభూషణ్, శ్రీలక్ష్మి, గోపాలరావు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న యశోధలక్ష్మి

వర్షానికి కారుతున్న కోర్టు

పలాస:స్థానిక మున్సిఫ్‌మెజిస్ట్రేట్ కోర్టు వర్షాలకు కారుతోంది. కోర్టులో చిమ్మడంతో ఆవరణలో నీరు చేరింది. న్యాయవాదులు ఉండే హాలు ప్రాంగణంలో నీరు రావడంతో వారంతా తీవ్ర ఇబ్బందిపడ్డారు. పురాతన భవనాలుకావడంతో కొత్తవి నిర్మించాలని న్యాయవాదులు యవ్వారి హేమకుమార్, కొమర దేవరాజు, రామకృష్ణ, ప్రభాకర్ కోరారు.



న్యాయవాదుల హాలు ప్రాంగణంలో చేరిన నీరు



నీటి మళ్లింపు పనులు పరిశీలిస్తున్న పూర్ణచంద్రరావు

వరద నీరు మళ్లింపు

పలాస:పాత జాతీయరహదారిపై నిలిచిపోయిన వరదనీటిని సమీప పంటపొలాల్లోకి మళ్లించడంతో వాహనచోదకులు ఊపిరి పీల్చుకున్నారు. రెండురోజులుగాకురుస్తున్న భారీ వర్షాల వల్ల పాతజాతీయరహదారిపై అడుగు మేరకు నీరు నిలిచిపోయింది. చైర్మన్ కోత పూర్ణచంద్రరావు స్పందించి మున్సిపల్ ఎక్స్‌కవేటర్‌తో రహదారికి ఇరువైపులా తాత్కాలిక కాలువలు తవ్వి నీటిని మళ్లించారు. పద్మనాభపురం నుంచి కాశీబుగ్గ పెట్రోలు బంక్ వరకు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పూర్ణచంద్రరావు స్పందించి నీటిని మళ్లింపునకు చర్యలు తీసుకున్నారు.

3న నవరత్నాల సభ

పలాస:జంటపట్టణాల్లో వచ్చేనెల మూడో తేదీన నిర్వహించే నవరత్నాల సభను విజయవంతం చేయాలని వైసీపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సీదిరి అప్పలరాజు కార్యకర్తలకు కోరారు. మంగళవారం ఆయన కాశీబుగ్గలో విలేఖరులతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, పార్టీ నాయకులు మెట్ట కుమారస్వామి, ఎం.భాస్కరరావు, పైల వెంకటరావు(చిట్టి), గున్న శ్రీను, బల్ల గిరిబాబు, మద్దిల హరినారాయణ, డబ్బీరు భవానిశంకర్, బాడ జగన్నాయకులు, డొక్కరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన



సీతాపురంలో రైతులతో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

సీతాపురం(పూండి): సీతాపురంలో నీటమునిగిన పంటపొలాలను పలాస వైసీపీ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు మంగళవారం పరిశీలించారు. నువ్వలరేవు బ్రిడ్జి పనులకోసం ఉప్పుటేరు మధ్యలో తాత్కాలికంగా వేసిన కంకర రోడ్డు వల్ల వరదనీరు సముద్రంలోకి వెళ్లకుండా పొలాల్లోకి చేరడంతో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సీతాపురంలో రైతులు అప్పలరాజుకు వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.ఢిల్లీరావు ఎంపీటీసీ, మాజీ సభ్యుడుతమ్మినాన అప్పారావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభంజనాన్ని ఆపలేకపోయారు

పార్టీ జిల్లా కార్యదర్శి దువ్వాడ వెంకటకుమార్‌చౌదరి

నగరంపల్లి(వజ్రపుకొత్తూరు):నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపు రాష్ట్ర ప్రజల తీర్పునకు నిదర్శనమని టీడీపీ జిల్లాకార్యదర్శి దువ్వాడ వెంకటకుమార్‌చౌదరి తెలిపారు.నగరంపల్లిలో మంగళవారం సర్పంచ్ దువ్వాడ విజయలక్ష్మితో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు రాత్రింబవళ్లు 15రోజులపాటు ఇంటింటా తిరిగినా టీడీపీ ప్రభంజాన్ని ఆపలేకపోయారన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇవే ఫలితాలను పునరావృత్తమవుతాయని తెలిపారు. ఈ గెలుపుతో చంద్రబాబుపై ప్రజలు నమ్మకాన్ని మరింత పెంచిందన్నారు. కార్యక్రమంలో టీడీపీనాయకులు బగాది రామయ్య, దువ్వాడ అప్పారావు పాల్గొన్నారు.

వ్యవహారిక భాషోద్యమానికి 'గిడుగు' ఆద్యుడు

- తెలుగుభాష రక్షణకు ముందుకుసాగండి
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పలాస:వ్యవహారిక భాషోద్యమానికి ఆద్యుడు గిడుగు రామమూర్తిఅని వక్తలు కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కాశీబుగ్గ హైస్కూల్‌లో గిడుగు రామ్మూర్తి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగుభాషకు సహజసౌందర్యాన్ని అద్దేందుకు వ్యవహారికభాష ఉద్యమాన్ని ప్రారంభించి ఉద్యమకారునిగా గిడుగు రామమూర్తి చరిత్రకు ఎక్కారన్నారు. 1919లో తెలుగు పత్రికను స్థాపించి సవరభాష లిపిని, వ్యాకరణాన్ని తయారు చేశారన్నారు.ప్రస్తుతం ఇంటర్‌నెట్, కార్పొరేట్ ముసుగులో తెలుగును మరిచిపోతున్నామని, రక్షించేందకు గిడుగు స్ఫూర్తితో ముందుకు సాగా లన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.అనంతరావు, డి.గురుమూర్తి, అప్పారావు, కవిత, నాగమణి, తారకేశ్వరపండా, తేజేశ్వరరావు పాల్గొన్నారు. కాగా కాశీబుగ్గ శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో గిడుగు రా మూ ర్తి జయంతి నిర్వహించారు. విద్యార్థులకు తెలుగుభాష కోసం ఆయన చేసిన సేవలు వివరించారు.

జూనియర్ కళాశాలలో...

పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రాజగోపాలరావు గిడుగు రామమూర్తి తెలుగుభాషకు చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.గోవిందరావు, సిహెచ్.శరత్‌బాబు, ఎస్.రామకృష్ణ, ఎ.శ్రీనివాసరావు, కొండల మధుబాబు, ఎ.ఝాన్సి, ఆర్.యుగంధర్‌చౌదిరి, బి.ప్రసాదరావు పాల్గొన్నారు.



గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కొసంగిపురంలో భూ సేకరణ

- తహసీల్దార్, పర్యాటక కార్యాలయాల నిర్మాణం
- ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో

రామకృష్ణాపురం(పలాస):కోసంగిపురం జంక్షన్ వద్ద ఐదెకరాల డీపట్టా భూమిని సేకరించామని, ఇక్కడ తహసీల్దార్‌తో పాటు పర్యాటక కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పలాస మండలంలోని జాతీయ రహదారి రామకృష్ణాపురం వద్ద ప్రభుత్వ భూములను టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఇక్కడున్న భూములు రేగులపాడు ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసితులకు కేటాయించేందుకు ఉపయోగపడతాయో లేదోనన్న విషయాన్ని ఆయన తహసీల్దార్ కళ్యాణచక్రవర్తిని అడిగి తెలుసుకున్నారు. కోసంగిపురం జంక్షన్ వద్ద మిగిలిన భూమిని ఖాళీగానే విడిచిపెడతామని, అందులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయిస్తామని తెలిపారు. మొగిలిపాడు వద్ద ఎకరా భూమిని సేకరించామని, అందులో బీసీ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు.మరో 20 ఎకరాలు కోసంగిపురం వద్ద సేకరించామని, ఇందులో పట్టణ గృహ నిర్మాణానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐలు గిరిరాజు, శ్రావణ్, సర్వేయరు చలపతిరావు ఉన్నారు.



రామకృష్ణాపురం వద్ద భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు

గ్రంథాలయ స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ

మందస: జిల్లాలోని అన్ని శాఖాగ్రంథాలయాల్లో నవంబర్ 14 నుంచి 20వతేదీ వరకూ స్వర్ణోత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సత్యనారాయణ తెలిపారు. మందస శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే స్వర్ణోత్సవాలకు ఎంఈవోలు పర్యవేక్షిస్తారని చెప్పారు. జిల్లాలో 44 గ్రంథాలయాలు ఉండగా, కొత్తూరులో అద్దె భవనంలో నడుస్తోందని, మిగిలిన అన్ని చోట్ల భవనాలు ఉన్నాయని చెప్పారు. వసూలుచేసిన ఇంటి పన్నులో సెస్ ద్వారా రూ. రెండుకోట్లకుపైగా జిల్లా గ్రంథాలయ సంస్థకు రావాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో తొలిసారిగా మందస సర్పంచ్ డి.త్రివేణి రూ.30, 291 గ్రంథాలయ సెస్ చెల్లించినట్లు చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రంథాలయాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని గ్రంథాలయ చైర్మన్ విఠల్‌రావు కలెక్టర్‌కు కోరారని తెలిపారు. కార్యక్రమంలో మందస పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డొంకూరు తిరుపతి, టెక్కలి, మందస గ్రంథాలయాధికారులు కె.వైకుంఠరావు, జె.విజయలక్ష్మి, పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బి.లక్ష్మారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తక హుండిని ఏర్పాటు చేశారు.



మందసలో గ్రంథాలయ ఆవరణలోని పుస్తక హుండిలో పుస్తకాలు వేస్తున్న అధికారులు

సమగ్రంగా పంటల నమోదు

పాలకొండ టౌన్: డివిజన్ పరిధిలో రైతులు వేసిన పంటల నమోదును సమగ్రంగా చేపట్టా లని జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీవో) శివరామ్‌నాయకర్ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాల యంలో మంగళవారం డీఎస్‌వో, ఏఎస్‌వోలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు ఏ మేరకు పంటలు దెబ్బతిన్నాయో క్షేత్రస్థాయిలో పర్య టించి నమోదు చేయాలని సూచించారు. డివిజన్‌లో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ సూపర్‌వైజర్‌లు, ఏఎస్‌వోలను నియమించాలని డీఎస్‌వో లిల్లీపుష్ప నాథానికి సూచించారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

రాధాకృష్ణాపురం(హరిపురం):మందస మండలంలోని రాధాకృష్ణాపురం ఏపీఆర్ బాలికల హైస్కూల్, కళాశాలలో ప్రిన్సిపాల్ వై.యశోధలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పీఈ టీ త్రివేణి పలు క్రీడాంశాల్లో, ధ్యాన్‌చంద్ జీవితగాధపై వ్యాసరచన పోటీలు జరిపారు.ఈ కార్యక్రమంలో సింహాద్రి, బి.శ్రీలత, డీవీవీ దుర్గ, ఎస్.సంధ్య, ప్రియాంక పాల్గొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--అర్జున్‌రెడ్డి

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-వివేకం

మందస

మహేంద్ర-నేనే రాజు నేనే మంత్రి

పర్లాకిమిడి నుంచే వాడుక భాషోద్యమం

చైతన్య సమితి అధ్యక్షుడు కృష్ణమూర్తి

ఒడిశా

పర్లాకిమిడి: గ్రాంధిక భాష అర్థం కాక చదువుపై గ్రామీణులు నిరాసక్తత చూపే రోజుల్లో గిడుగు రామమూర్తి 1910లో వాడుకభాషోద్యమాన్ని పర్లాకిమిడి నుంచే ప్రారంభించారని చైతన్య సమితి అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం రాణిపేటలో కేంబ్రిడ్జి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని చైతన్యసమితి సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగుభాషకు చేసిన సేవలు కొనియాడారు. స్వశక్తితో పైకివచ్చిన వ్యక్తిగా ఆయన నిలిచారన్నారు. కార్యక్రమంలో బీఎస్.రావు, హరి, అల్లాడ లక్ష్మణరావు పాల్గొన్నారు.

కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో...

స్థానిక రాజవీధిలో కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాంజలి అధ్యక్షుడు, గిడుగు రామమూర్తి బంధువు బీవీ రమణమూర్తి తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి చేసిన కృషిని వివరించారు. పర్లాకిమిడిలో చదువుకొని ఇక్కడి నుంచే ఉద్యమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో సభ్యులు జవ్వాది సూర్యారావు, నానాజీ, జనార్దనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

చైనా వస్తువులను నిషేధించండి

● ఆర్.ఉదయగిరిలో స్వదేశీ జాగరణ్‌మంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ



బ్యానర్లను దహనం చేస్తున్న స్వదేశీ జాగరణ్‌మంచ్ సభ్యులు, టిబెటియన్లు

పర్లాకిమిడి: ఆర్.ఉదయగిరి సమితిలో చైనా వస్తువుల నిషేధించాలని స్వదేశీ జాగరణ్‌మంచ్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు సైకిళ్లపై వందలమంది ర్యాలీ నిర్వహించి చైనా వస్తువులను వాడవద్దని అవగాహన కల్పించారు. దుకాణాల్లో చైనా వస్తువులను విక్రయిస్తున్న వారి బ్యానర్లను తీసి దహనంచేశారు. ఈ కార్య క్రమంలో స్వదేశీ జగరన్ మంచ్ అధ్యక్షుడు సుదర్శన్ పండా, టిబెటియన్ నాయకుడు సిమ్‌జాయ్‌సన్, సెరంగో బక్కి పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ

పర్లాకిమిడి: ముందస్తుగా అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ పిలుపునిచ్చారు.మంగళవారం ఆర్.ఉదయగిరిలో జరిగిన బీజేపీ నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలన్నారు.మోడి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రచారం చేసి ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని కోరారు. పంచాయతీ ఎన్నికల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సరోజ్‌సాబత్, ఉదయ్‌మంకడొ, చంద్రన్నకర్జి, మండల్ పాల్గొన్నారు.

పర్లాకిమిడిలో క్రీడోత్సవ ర్యాలీ



పర్లాకిమిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పర్లాకిమిడి: స్థానిక గజపతి క్రీడామైదానంలో మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకొని జిల్లా క్రీడాధికారి ప్రభాకర్‌త్రిపాఠి జెండా ఎగురవేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడా ర్యాలీ నిర్వహించారు. కాగా వర్షం వల్ల క్రీడోత్సవాలు రద్దయ్యాయి.

క్షయవ్యాధిపై అవగాహన

పర్లాకిమిడి: స్థానిక సీడీఎంవో కార్యాలయంలో మంగళవారం క్షయవ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కటక్‌కు చెందిన డాక్టర్ దేవదత్త మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి క్షయవ్యాధి లక్షణాలు ఉన్న రోగులను గమనిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్యవైద్యాధికారి పూర్ణచంద్రకొరొ, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు నేలమట్టం

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో పట్టణం 13వవార్డులో భారీ వర్షాలకు రెండు పూరిళ్లు కూలిపోయాయి. కూలీలు అప్పారావు, రాజారావుల ఈ పూరిళ్లు కూలిపోవడంతో లబోదిబోమంటున్నారు. నిరాశ్రయులయ్యామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



నేలకొరిగిన పూరిల్లు

వారానికి మూడు గుడ్లు అమలుచేయండి

● ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించండి ● డీఈవో ప్రభాకరరావు

శ్రీకాకుళం సిటీ: మధ్యాహ్నభోజన పథకం అమలులో ఉన్న పాఠశాలలకు శ్రీకాకుళం మారుతీ ఆగ్రోస్ ద్వారా గుడ్లు సరఫరాచేస్తున్నామని జిల్లావిద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారానికి మూడుగుడ్లు కచ్చితంగా అమలుచేయాలని హెచ్‌ఎంలు, ఎంఈ వోలు, ఉపవిద్యాశాఖాధికారులకు ఆదేశించారు. గుడ్లకు సంబంధించి పాఠశాల విద్యకమిషనర్ విడుదలచేసిన మార్గదర్శకాలు పాటించాలని కోరారు.

● హెచ్‌ఎంలు ఏజెన్సీల నుంచి వారానికి అవసరమయ్యే గుడ్లను మాత్రమే తీసుకోవాలి. అంతకు మించిన రోజులకు ఏజెన్సీవారు ఒత్తిడిచేసినా ఎట్టిపరిస్థితుల్లో తీసుకోవద్దు. ● గుడ్లు తీసుకొనే సమయంలో వాటిబరువును (కనీసం 48 నుంచి 52 గ్రాములు) సరిచూసుకోవాలి. గుడ్లను అల్మరాలు, మూసిఉంచిన పెట్టెల్లో భద్రపరచవద్దు. ● పాడైన, కాలపరిమితి ముగిసిన గుడ్లు వినియోగించవద్దు. వాటిని నీరునింపిన పాత్రలో వేస్తే నీటిలో పూర్తిగా మునిగితే మంచివిగా, తేలిపోతే పాడైనవిగా గుర్తించాలి.● పాడైన గుడ్ల స్థానంలో మంచిగుడ్లను సరఫరాదారునుంచి పొందాలి. అందుకు వారు నిరాకరిస్తే సంబంధిత ఎంఈవో, ఉపవిద్యాధికారులకు తెలియజేయాలి. ●ఏజెన్సీ ప్రతినిధులు తాజా గుడ్లు ఇచ్చిన తదుపరి పాడైన, కుళ్లిపోయిన గుడ్లను పాఠశాలకు దూరంగా పారబోయాలి.ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలకు అవసరమైన గుడ్లు నిల్వ ఉండేటట్టు చూసుకోవాలి.

నేడు వైద్య సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి : జిల్లాలో సీతంపేట ఏజెన్సీ, ఐదు కొత్త పీహెచ్‌సీలపరిధిలో వైద్యసిబ్బంది నియామకాలకు బుధవారం కలెక్టరేట్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి సనపల తిరుపతిరావు తెలిపారు. సీతంపేట ఏజెన్సీ పరిధిలో 39 ఏఎన్‌ఎంలు, 18 స్టాఫ్ నర్సులు, తొమ్మిది ఫార్మాసిస్టులు పోస్టులకు, ఐదు పీహెచ్‌సీల పరిధిలో ఐదుగురు వైద్యాధికారిణులు, ఐదు లాబ్‌టెక్నీషియన్లు, నాలుగు ఫార్మాసిస్టులు, తొమ్మిది మంది వైద్యాధికారులు,14 స్టాఫ్ నర్సులు పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి నియామక ఉత్తర్వులను అందజేయనున్నట్లు తెలిపారు.

వెబ్‌సైట్‌లో జూనియర్ అసిస్టెంట్ల సీనియారిటీ జాబితా

శ్రీకాకుళం సిటీ: జిల్లాప్రజాపరిషత్ యాజమాన్య పరిధిలోని పనిచేస్తున్న జూనియర్ సహాయకుల, టైపిస్టులు, రికార్డు, ల్యాబ్, లైబ్రరీ సహాయకుల టెంటేటివ్ సీనియారిటీ జాబితాను కమ్యూనికేట్ చేసేందుకు సంబంధిత అధికారుల మెయిల్‌తోపాటు జిల్లాప్రజాపరిషత్ శ్రీకాకుళం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీకాక్‌జెడ్‌పీ.ఏపీపీఆర్.జీవోవీ.ఇన్‌లో పొందుపరిచినట్లు సీఈవో నగేష్ మంగళవారం తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నా వెంటనే ఆధారాలతో ఆయా అధికారుల ద్వారా సెప్టెంబర్ రెండో తేదీలోగా జిల్లాపరిషత్ కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత ఉద్యోగులకు కోరారు.

ఏడు సీహెచ్‌సీల అభివృద్ధికి నిధులు

డీసీహెచ్‌ఎస్ సూర్యారావు

పొందూరు: జిల్లాలోని ఏడు సీహెచ్‌సీల భవనాల మరమ్మతులు, అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని వైద్యవిధ్యాన్ పరిషత్ జిల్లా సమన్వయాధికారి సూర్యారావు (డీసీహెచ్‌ఎస్) తెలిపారు. మంగళవారం ఆయన పొందూరులో విలేఖరులతో మాట్లాడుతూ పొందూరు, ఆమదాలవలస, కొత్తూరు, సీతంపేట, పాత పట్నం, బారువ, సోంపేట సీహెచ్‌సీలను ఈ నిధులతో అభివృద్ధి కోసం ఎంపికచేసి నట్లు చెప్పారు. ఒక్కో ఆసుపత్రిరూ 40నుంచి 70 లక్షలతో అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. ఇప్పటికే పొందూరు, సీతంపేట ఆసుపత్రుల మరమ్మతులు, అభివృద్ధికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, వీటికి టెండర్ల ప్రక్రియ పూర్తికావడంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

పశుగ్రాస క్షేత్రాలకు 508 ఎకరాల గుర్తింపు: డీడీ

పొందూరు: జిల్లాలో పాడిపశువుల వృద్ధిలో భాగంగా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు కోసం 508 ఎకరాలు భూములను గుర్తించామని జిల్లా పశువైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ నంబల్ల దామోదరరావు చెప్పారు.మంగళవారం పొందూరుపశువైద్యశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఊరూరు పశుగ్రా సాల పేరుతో ప్రారంభించిన పథకానికి రైతుల నుంచి భూములను ప్రభుత్వం నియమించిన కమిటీ గుర్తించిందని, వీటిలో 392 ఎకరాలకు రైతులతో ఒప్పందం కుదిరిందని చెప్పారు. అయితే వీటిలో 299 ఎకరాల్లో పశుగ్రాసాన్ని సాగుచేసేందుకు సాంకేతిక అనుమతులు వచ్చాయని తెలిపారు.దీనిలో భాగంగా ఎకరానికి మొదటి ఏడాది రూ.18,000 రెండో ఏడాది రూ.18,000 రైతుకు అందించనున్నట్టు చెప్పారు. పశువుల గాలికుంట వ్యాధి నిర్మూలనకు ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 25 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఇక్కడ టికెట్...అక్కడ హాల్ట్

● ఆమదాలవలసలో ఆగకుండా ...

చీపురుపల్లిలో హౌరా ఎక్స్‌ప్రెస్ హాల్ట్

● ఈఎంయూలో

ప్రయాణికుల తరలింపు

ఆమదాలవలస: ఆమదాలవలస రైల్వే స్టేషన్‌లో మంగళవారం హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే (07183) రైలు ఆగకుండా వెళ్లి పోయింది. ప్రతి మంగళవారం ఈ ఎక్స్‌ప్రెస్‌కు శ్రీకాకుళం రోడ్డు స్టేషన్‌లో హాల్ట్ ఉంటుంది. దీంతో యథావిధిగా ఈ రైలులో ప్రయాణించేందుకు 75 మంది టికెట్లు తీసుకోగా,వివిధ ప్రాంతాలు వెళ్లేందుకు 20 మంది రిజర్వేషన్ కూడా చేసుకున్నారు. మధ్యాహ్నం 12:55 నిమిషాలకు రావాల్సి ఉండగా మూడు గంటలకు చేరుకుంది. అధికారులు రైలు వస్తుందని ప్రకటన కూడా చేయడంతో ఎక్కేందుకు ప్రయాణికులు సిద్ధమయ్యారు. అధికారులు రైలుకు గ్రీన్ సిగ్నల్స్ ఇవ్వడంతో రైలు ఆగకుండా వెళ్లి పోవడంతో ప్రయాణికులు ఆందోళన చెంది నిలదీశారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించి హౌరా- సికింద్రాబాద్ రైలును చీపురుపల్లిలో 45 నిమిషాలు నిలుపుదలచేయించారు. ఈఎంయూ ద్వారా ప్రయాణికులను ఈ రైలు ఎక్కే విధంగా ఏర్పాటుచేశారు.ఈ విషయాన్ని రైల్వే అధికారులు ధ్రువీకరించడంలేదు.



ఆగకుండా వెళ్లిపోతున్న రైలు



జారీచేసిన ఆదేశాల వివరాలు

కరువు పరిహారంపై కదలిక

● రెండురోజుల్లో వివరాలు అందించాలి
● అధికారులను ఆదేశించిన జిల్లా ఖజానా ఉపసంచాలకురాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(కలెక్టరేట్)

కరువు పరిహారంపై జిల్లా ఖజానా కార్యా లయంలో కదలిక వచ్చింది. 2015-16 ఏడాది కి సంబంధించి ఆమదాలవలస, గార మండ లాల రైతులకు కరువు పరిహారం అందలేదని ఈ నెల 28న 'తప్పని తిప్పలు' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడింది. దీనిపై జిల్లా ఖజానా ఉపసంచాలకురాలు జి. నిర్మ లమ్మ స్పందించారు. రెండు రోజుల్లో కరువు పరిహారం వివరాలు అందించాలని సంబంధి త అధికారులను ఆదేశించారు. ఇదిలాఉండ గా, వ్యవసాయశాఖ అధికారులు రైతుల జాబితాను సకాలంలో అందించినా జిల్లా ఖజానా శాఖలో జరిగిన జాప్యం కారణంగా రైతుల ఖాతాల్లో నిధులు జమకాలేదు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన లావాదేవీ లు చేయడంతో ఖజానా శాఖకు కొంత అక్ర మార్జన వస్తుందనే విషయాన్ని కొందరు ప్రభుత్వ సిబ్బంది బహిరంగంగానే చెబుతు న్నారు. ఈ కరువు నష్టపరిహారం అందించ డం పనిభారమే తప్ప ఫలితం ఉండదని గ్రహించిన ఖజానాశాఖ అధికారులు తమ తప్పును వ్యవసాయ శాఖ అధికారులపైకి నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. హుద్‌హుద్, దోమపోటు, కరువు పరిహారానికి సంబంధించిన రైతుల వివరాలు, వారి బ్యాంకు ఖాతాల నెంబర్లను ఈ ఏడాది జన వరిలోనే వ్యవసాయ అధికారులు ఖజానా శాఖకు అందించారు. అయితే, జాబితాలు సక్రమంగా లేవని చెప్పి ఆమదాలవలస, గార మండలాలకు సంబంధించి సుమారు రూ.55 లక్షల కరువు పరిహారం రైతుల ఖాతాల్లోకి జమచేయలేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై ఏడాదైనా ఖజానా శాఖలో జరిగిన తప్పుకు రైతులు బలవుతున్నారు.



'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం

తప్పును కప్పిపుచ్చుకుంటున్నారు

చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఖజానా అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తోన్నారు. అప్పట్లో వ్యవసాయ శాఖకు సం బంధించిన లావేదేవీలను ఉప ఖజానాధికారి బి.భాగ్యలక్ష్మి చూసేవారు. ఆమె నెల రోజుల క్రితం బదిలీ అయ్యారు. అయితే, సోమవా రం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంతో చర్యలు ఉంటాయని గ్రహించిన అధికారులు ముం దుగానే హుద్‌హుద్, దోమల నివారణ, కరువు నష్టపరిహారం వివరాలు అందించా లని ఆమెకు దరఖాస్తు చేయడం ఆశ్చర్యం కల్గిస్తోంది. అప్పట్లో తప్పు చేసిన వారిని త ప్పించాలనే ఉద్దేశంతో ఈ విధంగా చేస్తున్నా రనే వాదన ఆ శాఖ సిబ్బందిలో వ్యక్తమవుతోంది.

పెద్దల మాట పనిచేయలేదు

జిల్లాలో కరువు మండలాలకు సంబంధిం చి నష్టపరిహారం పంపిణీపై మంత్రి అచ్చెన్నాయుడు గతంలో వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తప్పులేదని.. ఖజానా అధికారులు జాప్యం చేస్తున్నారని వారు చెప్పడంతో మంత్రితో పాటు కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి సీరియస్ అయ్యారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్ కూడా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకు రాగా తమ తప్పులేదని ఖజానా శాఖ అధికా రులు తప్పించుకున్నారు. కేవలం ఆమదాల వలస, గార మండలాలకు సంబంధించి ఇందుకిలా చేస్తున్నారో అర్థంకాని ప్రశ్న. ఇప్పటికైనా దీనికి కారణమైన వారిపై చర్యలు చేపట్టి రైతుల ఖాతాల్లో పరిహారం జమయ్యే లా చూడాల్సిన అవసరం ఎంతైనాఉంది.

తెలుగు భాషతోనే దేశానికి కీర్తి

● ప్రముఖ రచయిత కాళీపట్నం రామారావు ● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ● 'గిడుగు'కు ఘన నివాళి





కారా మాస్టర్‌కు సన్మానం, గిడుగు చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కలెక్టరేట్: తెలుగు భాషతోనే దేశానికి ఎంతో కీర్తి లభించిందని ప్రముఖ రచయిత, కథా నిలయం వ్యవస్థాపకుడు కాళీపట్నం రామారావు అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక బాలికల కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కారా మాస్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు స్వయం కృషితో ఎదగాలన్నారు. ఒకరిపై ఆధార పడకుండా ఎవరికాళ్లపై వారు నిలబడాలన్నారు. ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు మాట్లాడుతూ, తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ముందుగా గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గిడుగు పేరిట ఆయన కుటుంబ సభ్యులు అందజేసిన నగదు ప్రోత్సహాకాలను ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతిప్రెడరిక్, అధ్యాపకులు రెడ్డి శాస్త్రి, జీవీ మురళీమోహన్, శంకర నారాయణ కె.జ్యోతిలక్ష్మి, ఎ. మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

భాషోద్యమకారుడు గిడుగు

పాతశ్రీకాకుళం: వ్యవహారిక భాష ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు అన్నారు. మంగళవారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రాంధిక భాషలోని తెలుగును వ్యవహారికభాషలోకి మార్చిన ఘనత గిడుగుదేనని తెలిపారు. అదేవిధంగా సవరభాష నిఘంటువు, వ్యాకరణము తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.లచ్చన్న, ఆంధ్ర యూనివర్శిటీ విశ్రాంత ప్రొఫెసర్ కేపీ సుబ్బారావు, అధ్యాపకులు చౌదరి తారకేశ్వరరావు, జి.శ్రీరామ్మూర్తి, వి.ప్రసాదరావు, జనార్దననాయుడు, ఉషాపద్మిని పాల్గొన్నారు.



క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● యువత ఆసక్తి పెంచుకోవాలి ● ఎంపీ రామ్మోహన్‌నాయుడు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

నరసన్నపేట: క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, క్రీడల్లో రాణిస్తున్న వారికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందజేస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఆటలపై ఆసక్తి కలిగించేందుకు మండల స్థాయి, నియోజవర్గస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆటలతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ప్రపంచస్థాయికి దేశ ప్రతిష్టను తీసుకెళ్లిన హాకీ మాంత్రీకుడు ద్యాన్‌చంద్, కరణం మల్లేశ్వరి, సచిన్ టెండూల్కర్, ధోనీ, పీవీ సింధు, వంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి నియోజవర్గంలో క్రీడామైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువత కబడ్డీ, వాలీబాల్, వంటి క్రీడలపై పట్ల ఆసక్తి పెంచుకొని రాణించాలన్నారు. క్రీడారంగంలో రాణించేవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొద్దుచిట్టిబాబు, ఎంఎల్ఆర్ నాయుడు కళాశాల కరస్పాండెంట్ ముద్దాడ బాలభూపాలనాయుడు, ముద్దాడ లక్ష్మీరఘుపతినాయుడు, ప్రిన్సిపాల్ మెండ దాసునాయుడు, పి.మోహనరావు, నీలం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

జిల్లాలో అత్యవసర స్పందన కేంద్రం

(కలెక్టరేట్)

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు జిల్లాలో అత్యవసర స్పందన కేంద్రం (ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్) ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి తెలిపారు. మంగళవారం కర్మాగార శాఖ ఆధ్వర్యంలో జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ, పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ పక్కాగా చేపట్టాలని, లేదంటే యాజమాన్యాలపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పరిశ్రమల్లో అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల్లో ఏడాదికి రెండుసార్లు పరిశ్రమల లోపల, పరిసర ప్రాంతాల్లో మాక్ డ్రీల్‌ను నిర్వహించాలన్నారు. దీని వల్ల పరిశ్రమల్లో ముందస్తు ప్రమాదాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రమాదకర రసాయనాలు కలిగి ఉండే పరిశ్రమల్లో ప్రణాళికలు పక్కాగా ఉండాలన్నారు. అగ్నిమాపక, పోలీసు, వైద్య ఆరోగ్య, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి, స్థానిక సంస్థలు, తదితర శాఖలు భాగస్వాములుగా ఉండాలన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 పి.రజనీకాంతరావు, కర్మాగార డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జి.వి.వి. నారాయణ, డీఎస్పీ కె.భార్గవనాయుడు, ఎంవీఐ జె.రామ్‌కుమార్, డీఎంహెచ్‌వో ఎస్.తిరుపతిరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎల్. కృపావరం, కాలుష్య నింత్రణ మండలి ఈఈ టి. సుదర్శనం, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్ష

(శ్రీకాకుళం సిటీ)

నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షను నవంబరు 5న నిర్వహించనున్నట్టు డీఈవో ప్రభాకరరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు జరగనున్న ఈ పరీక్షకు ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయా విద్యాలయాలు, ఐసీఎస్‌సీ అండ్ సీబీఎస్ఈ న్యూఢిల్లీ ఎఫిలియేషన్ కలిగి ఉన్న విద్యాసంస్థల విద్యార్థులే ఈ పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. పరీక్ష రుసుం రూ.200 చలానా రూపంలో ఎస్‌బీఐ ద్వారా చెల్లించాలని ఆయన సూచించారు. www.bseap.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెప్టెంబరు 18 చివరి తేదీ అన్నారు. చలానా కట్టేందుకు చివరి తేదీ సెప్టెంబరు 20 అని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డీఈవో కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించేందుకు చివరితేదీ సెప్టెంబరు 22 అని డీఈవో వివరించారు.



అల్పపీడన ప్రభావం... సిక్కోలుపై తీవ్రంగా పడింది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలన్నీ నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇక వాగులు, వంకలు, గెడ్డలు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, నదులు కూడా ఉగ్ర రూపం దాల్చాయి. దీంతో అనేక చోట్ల గండ్లు పడ్డాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని నదీతీర ప్రాంతవాసులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో పూరిళ్లు నేలకొరిగాయి. పాఠశాలల్లోకి కూడా వర్షపునీరు చేరడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులపాలయ్యారు. రహదారులు కూడా కోతకు గురయ్యాయి. మొత్తంగా కుండపోతలా కురిసిన వానలకు సిక్కోలు జనజీవనం అస్తవ్యస్తమైంది.

అల్పపీడనం ముంచేసింది!


సంతకవిటి: నారాయణపురం ఆనకట్ట వద్ద ఉరకలెడుతున్న నాగావళి


పలాస: వరద నీటితో నిండిన కంబిరిగాం రోడ్డులో ప్రజలను దాటిస్తున్న స్థానికులు

మెళియాపుట్టి: సుర్జిని‌కి వెళ్లే రోడ్డు కొట్టుకుపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన నుంచి వెళ్తున్న ఎమ్మెల్యే కలమట

- సిక్కోలంతా నీరే...
- నిండుకుండల్లా చెరువులు
- ఉధృతంగా నదులు
- వర్షపునీటిలోనే పంటపొలాలు
- గ్రామాలను వీడని ముంపు
- బాహ్య ప్రపంచంతో తెగిన సంబంధాలు
- నేలకొరిగిన పూరిళ్లు
- కోతకు గురైన రహదారులు
- రాకపోకలకు ఇబ్బందులు
- ప్రజలు, రైతులకు తప్పని ఇక్కట్లు


ముద్దాడకు సమీపంలో ఊటగెడ్డ వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు


నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నేలకు ఒరిగిన చెట్టు


హరిపురం: నారాయణపురంలో కూలిన ఇల్లు


సోంపేటలో కూలిన గోడ


పాతపట్నం: గుమ్మగెడ్డ వంతెనపై కోతకు గురైన బీటీరోడ్


మాకివలస వద్ద ఇలా..


హరిపురం: పొంగి పొర్లుతున్న కళింగదల్ రిజర్వాయర్‌లో యువత జలకాలాటలు


సీతంపేట: మెట్టుగూడ జలపాతం వద్ద సందర్శకులు

వజ్రపుకొత్తూరు: నగరంపల్లిలో పొలాల్లో దిగి పంటను పరిశీలిస్తున్న రైతులు




చెరువు కాదు.. పొలమే..


వంగర:మడ్డువలస రిజర్వాయర్ మూడు గేట్ల ద్వారా నీరు విడుదల


పలాస: ఉధృతంగా ప్రవహిస్తున్న వరహాలగెడ్డ రిజర్వాయర్ నీరు


సంతకవిటి: హొంజరాం- రామారాయపురం గ్రామాల మధ్య తెగిపడ్డ రహదారి


హరిపురం: మహేంద్ర తనయ వరద ఉధృతితో చీపిరోడ్డు దుస్థితి


హరిపురం: నీటిప్రవాహంతో కుంటికోట రోడ్డు


సోంపేట:రుషికుద్దవద్ద నీటమునిగిన పంటపొలాలు

● ముంపులోనే పూడిలంక

పూడిలంక(పూండి): పూడిలంక జలదిగ్బంధమైంది. భారీ వర్షాలు, వరదల కారణంగా గ్రామాన్ని వర్షపునీరు చుట్టేసింది. దీనికి తోడు గ్రామానికి ఉన్న ఏకైక కాలిబాట గట్టు పూర్తిగా కొట్టుకుపోవడంతో ఆ ప్రాంతవాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రస్తుతం ఫైబర్ బోటే ద్వారానే వారు రాకపోకలు సాగిస్తున్నారు.


ముంపునకు గురైన పూడిలంక వంతెన




గార మండలం ఆడవరం, టెక్కలిలోని ఆదిఆంధ్రా వీధి పాఠశాలల్లో చేరిన వరదనీరు


● జలదిగ్బంధంలో మూడు గ్రామాలు

మెళియాపుట్టి : గత మూడురోజులుగా కురిసిన భారీ వర్షాలకు గోకర్ణపురం, శేఖరాపురం, సుర్జిని గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో మంగళవారం గోకర్ణపురం గ్రామానికి చెందిన ఎల్.చిన్నికృష్ణ అనారోగ్యానికి గురికావడంతో మంచం పట్టి బయటకు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కృష్ణసాగరం ఉప్పొంగడంతో ఒకేసారి గ్రామంలోని రహదారి, బ్రిడ్జి ముంపునకు గురయ్యాయి. దీంతో గ్రామం నుంచి గత మూడురోజులుగా బయటకు వచ్చే పరిస్థితి లేదు. నిత్యావసర సరుకులు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. శేఖరాపురంలో సైతం బగడసాగరం నీరు అధికంగా రావడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారు.

కడగండ్లు


పోలాకి: సుసరాం తంపర వద్ద గండి పడిన దృశ్యం


హరిపురం: కళింగదల్ రిజర్వాయర్ కాలువ వద్ద..


హరిపురం: సంకుజోడి కాలువలో మఖరజోల వద్ద ..


వజ్రపుకొత్తూరు: దేశబట్టి గండిని పరిశీలిస్తున్న ఎంపీపీ , తహశీల్దార్ , ఎంపీడీవో


ఎల్ఎన్‌పేట: కడపల గెడ్డపై ప్రవహిస్తున్న నీరు

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.

ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**
వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సొప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు**: 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
1) సి	8) బి	16) బి	25) సి	34) ఎ	43) సి
2) ఎ	9) సి	17) సి	26) బి	35) డి	44) బి
3) ఎ	10) బి	18) బి	27) ఎ	36) సి	45) డి
4) డి	11) ఎ	19) సి	28) డి	37) బి	46) ఎ
5) ఎ	12) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
6) సి	13) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
7) బి	14) డి	22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

వర్క్‌షాప్‌తో రైతులకు మేలు: ఎంపీపీ ఢిల్లీరావు

ఇచ్ఛాపురం రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం నియోజకవర్గస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఎంపీపీ దక్కత ఢిల్లీరావు మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగిస్తే అధిక దిగుబడులు రావడంతో పాటు చీడపీడలు దరిచేరవన్నారు. దమ్ములో పొటాష్ వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఏడీ బి.నరసింహామూర్తి, సోంపేట ఏవో పి.శ్రీదేవి, నాలుగు మండలాల వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



మాట్లాడుతున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కామేష్‌రెడ్డి

ఎంఎస్‌పల్లి(కంచిలి): ప్రస్తుత వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మఠంపరియాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.కామేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సలహా సమావేశం డాక్టర్ సురేష్‌కుమార్ జెన్నా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కామేష్‌రెడ్డి మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. పాము, కుక్కకాటు, మలేరియా, అతిసార వ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు దేవదాన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కిషోర్‌చంద్రపాడి, రమేష్, వైద్యాధికారి మల్లేశ్వరి పాల్గొన్నారు.

యోగా పోటీలకు స్వర్ణభారతి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఇచ్ఛాపురం : జాతీయ స్థాయి యోగా పోటీలకు స్థానిక స్వర్ణభారతి పాఠశాల విద్యార్థులు ఎంపికయినట్టు పాఠశాల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి తెలిపారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 3 వరకు నాసిక్‌లో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. అండర్ 10-15 విభాగంలో తిప్పన కార్తిక్ (9వ తరగతి), అండర్ 15-20 విభాగంలో బర్ల సుధీర్ ఎంపికయినట్టు ఆయన చెప్పారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

కవిటి : ఏ శాఖలో అయినా చేసిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. కవిటి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఎం.గోపీ, జి.సుభాష్, రీణాదేవి, బృందావతీదేవిని మంగళవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారిని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవో ధనుంజయమజ్జి, హెచ్ఎం ఎన్.బెనర్జీ, మాజీ సర్పంచ్ ఎ.మధు, ఎ.రాజు, పి.లోకనాథం, ఉపాధ్యాయులు కె.రంగారావు, ఎం.ఢిల్లేశ్వరరావు, ఎ.హిమకుమార్, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన కె.సత్యనారాయణ, సంయుక్తరాణి, పద్మబాయి, చక్రపాణి, ప్రధాన్, బీవీ రమణ, పీఈటీ జోగేష్‌ను ఇన్‌చార్జి హెచ్ఎం ఎన్.విశ్వనాథం, సిబ్బంది ఘనంగా సన్మానించారు.



కవిటిలో ఉపాధ్యాయులకు సన్మానం

'గిడుగు'తో తెలుగు భాషకు ఉన్నత స్థానం



కవిటి హైస్కూల్‌లో గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, ఎం.తోటూరు విద్యార్థులకు బహుమతులు, సోంపేట సంస్కారభారతి పాఠశాలలో...

కవిటి: గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వ్యవహారిక భాషలోకి తీసుకువచ్చి ఉన్నత స్థానం కల్పించిన ఘనత గిడుగు రామ్మూర్తి పంతులుకు దక్కుతుందని జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్ అన్నారు. మంగళవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ సభ్యుడు రమేష్ హాజరయ్యారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్ : ఎం.తోటూరులోని సత్యసాయి పాఠశాలలో తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. అలాగే ధ్యాన్ చంద్ జయంతిని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిరణ్ లిమ్మాయి, కరస్పాండెంట్ సాహుకారి లక్ష్మి, పీఈటీ సాను, ఉపాధ్యాయులు ఎస్.నాగమణి, ఎం.కేశవరావు, సీతామహాలక్ష్మి, కిషోర్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక సంస్కారభారతి విద్యాసంస్థలలో గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.దేవరాజు, కరస్పాండెంట్ నిమ్మన దాసు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ బి.కవిబాబు, బి.భవానీ ప్రసాద్‌పండా, అధ్యాపకులు వి.పాపారావు, ఈ.కుపేంద్ర, డి.లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

బారువ డిగ్రీ కళాశాలలో....

బారువ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కళాశాల అధ్యక్షుడు సుశాంత్‌జెన్నా, తెలుగు అధ్యాపకుడు దార్లపూడి శివరామకృష్ణ మాట్లాడుతూ, తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలను విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.శ్రీనివాసరావు, మోహనరావు, టి.నీలకంఠం, ఎస్.నాగేశ్వరరావు, ఢిల్లేశ్వరరావు, దేవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

మఖరాంపురం(కంచిలి): మఖరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్‌సింగ్ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయుధం రాజు, బి.మల్లేశ్వరరావు, భీమారావు, ధర్మారావు, దివాకర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయిని ఎంఎల్ కామేశ్వరమ్మను ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు కోట రామారావు సన్మానించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు భాస్కరరావు, రాంప్రసాద్‌తోపాటు ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు వెంకటచిన్న, నిర్మల్ కుమార్, ఉపాధ్యాయులు కేశవరావు, కేసీ పూరి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బారువ కళాశాల అధ్యక్షుడు సుశాంత్‌జెన్నా, మఖరాంపురంలో విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న దృశ్యం, ఇచ్ఛాపురంలో విశ్రాంత ఉపాధ్యాయినికి సన్మానం..

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఇచ్ఛాపురంలో 5కె రన్‌లో పాల్గొన్న చిన్నారులు

ఇచ్ఛాపురం: లైక్వాండో, కుంగ్‌ఫూ క్రీడాకారుల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ముందుగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ టూరిజం పార్కు నుంచి బస్టాండ్ వరకు 5కె రన్ నిర్వహించారు.

స్వర్ణభారతి పాఠశాలలో...

ఇచ్ఛాపురం పట్టణంలోని స్వర్ణభారతి పాఠశాలలో చైర్మన్ తులసీదాస్‌రెడ్డి అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సోంపేట: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం వుయ్‌పర్‌యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్, 3కె రన్ పోటీలు నిర్వహించారు. ఎస్ఐ కె.భాస్కర్ జెండాఊపి ఈ పోటీలు ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

● జింకిభద్రలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బెహరా వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు ఢిల్లీరావు, గోవిందరావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణభారతి పాఠశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



క్యారమ్స్ ఆడుతున్న జింకిభద్ర విద్యార్థినులు

నీటి సరఫరా సక్రమంగా ఉండాలి

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీలోని సంతపేట పంప్‌హౌస్‌ను మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు మంగళవారం పరిశీలించారు. నీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. మోటార్లు వేసినప్పటి నుంచి ఆపినంత వరకూ ఆపరేటర్ అక్కడే ఉండాలన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నీటి సరఫరా సక్రమంగా ఉండాలని సమస్య ఉంటే తెలియజేయాలని సూచించారు.



ముంచెత్తిన వరద

- మూడు రోజులుగా భారీ వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- నీట మునిగిన పంటపొలాలు
- రైతన్నల ఆందోళన
- కొర్లాం గ్రామంలోకి చెరువు నీరు



కొర్లాంలో ఇళ్ల చుట్టూ నీరు

సోంపేట:మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఏరులై పారుతున్నాయి. ఆదివారం 57.2 మీ.మీ, సోమవారం 67.4మీ.మీ వర్షపాతం నమోదైంది. దీంతో ఎక్కడచూసినా నీరే కనిపిస్తోంది. బీలకు ఆనుకొని ఉన్న రుషికుద్ద, ఇస్కలపాలెం, రామయ్యపట్నం, బారువపేట, బెంకిలి, జింకిభద్ర, కవిటి మండలంలోని మాణ్యిపురం, బల్లిపుట్టుగ, కపాసుకుద్ది, తదితర ప్రాంతాల్లోని సుమారు 1500 ఎకరాల్లో వరి చేలు నీటమునిగాయి. వరద నీరు నిలిచిపోవడంతో పంట కుళ్లిపోయి తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. మహేంద్రతనయ కొండలపై నుంచి వర్షపు నీరంతా కిందికి రావడంతో పలాసపురం, లక్కవరంలో పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. వరద నీరు కిందికి వెళ్లేందుకు బట్టీలు ఉన్నప్పటికీ అవి ఆక్రమణలకు గురికావడంతో నీరంతా పంటపొలాలపై పడిపోతోంది. వరద నీరు సముద్రంలోకి వెళ్లే విధంగా ఏటిబట్టి, బీల కాలువ, పునెల గెడ్డల నుంచి అభివృద్ధి చేస్తే ముంపు బాధతప్పుతుందని రైతులు చెబుతున్నారు.

నీటిలోనే ఇళ్లు...

కొర్లాం పరిధిలోని శివాలయం చెరువుకు గండిపడడంతో నీరంతా గ్రామాన్ని చుట్టుముట్టింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

బాహుదాకు వరద ముప్పు

ఇచ్ఛాపురంరూరల్: మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడుగా ఒడిశాలో పడుతున్న భారీ వర్షాలతో బాహుదా నదికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడిప్పుడే వరినాట్లు ఆనుకుంటున్నాయని, ఈ సమయం లో పంట పొలాలు ముంపునకు గురైతే తీవ్ర నష్టం తప్పదని ఆవేదన చెందుతున్నారు.



బీల వద్ద నీట మునిగిన పంటపొలాలు



బాహుదాలో నీటి ప్రవాహం





కొర్లాం వద్ద నీటమునిగిన పంటపొలాలు, బెంకిలి సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువ

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

సోంపేట: కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ కె.భాస్కర్ హెచ్చరించారు. మంగళవారం కృష్ణసాయి కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులంతా సోదరసోదరీ భావంతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసులుగా బాధ్యతలు స్వీకరించి సమాజ సేవచేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ బి.ప్రకాష్‌రావు, ప్రిన్సిపాల్‌లు శ్రీకాంత్, జి.జయశంకరం పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ఇచ్ఛాపురం : పంజా వీధి పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.రవిబాబు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి నందికి జాని, హెచ్‌ఎం ధనలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ జయలక్ష్మి, రాజగోపాల్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

బింగిపుట్టుగ(కవిటి రూరల్): పశువులకు ప్రతి ఆరునెలలకు ఒకసారి గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి వి.రమణ అన్నారు. మంగళవారం బింగిపుట్టుగలో పశువైద్య శిబిరం నిర్వహించారు. 210 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం వర్షాకాలంలో పాడిరైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు పురుషోత్తం, అశోక్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేత సన్యాసిపుట్టుగ

కె.కొత్తూరు(కవిటి రూరల్): కవిటికొత్తూరులో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల విజేతగా సన్యాసిపుట్టుగ జట్టు నిలిచింది. వినాయక చవితిని పురస్కరించుకొని సిద్ధివినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. 20 జట్టు పాల్గొనగా ఫైనల్‌లో సన్యాసిపుట్టుగ, కేశుపురం తలపడ్డాయి. న్యాయ నిర్ణేతలుగా ఆనంద్, దీనారావు వ్యవహరించారు. విజేతలకు గ్రామపెద్దలు శ్రీను, భాస్కరరావు, వెంకట్రావు, వెంకటరమణ, మల్లేష్ బహుమతులు అందజేశారు.

కూచిపూడిలో నలుగురు విద్యార్థినుల డిప్లమో

ఇచ్ఛాపురం: స్థానిక స్వేచ్ఛావతి నృత్య తరంగణి అకాడమీకి చెందిన నలుగురు విద్యార్థినులు కూచిపూడిలో డిప్లమో పొందారని అకాడమీ నిర్వాహకుడు గోవింద్ తెలిపారు. నాట్య గురువు మలేశ్వరపు శ్రీనివాసులు వద్ద శిక్షణ పొందిన మంగి దివ్య, శారద, ఎన్.భువనేశ్వరి, లావణ్య విజయనగరం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన కూచిపూడి డిప్లమోకోర్సు వార్షిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్టు ఆయన చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి. అకాడమీ ప్రతినిధులు దేవీప్రసాద్, దాలమ్మ, మోహన్‌రావు విద్యార్థినులను అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న అకాడమీ ప్రతినిధులు

ఘనంగా కుంకుమ పూజలు



ఇచ్ఛాపురం పట్టణంలో పలు చోట్ల కొలువైన గణనాథులు

గొండ్యాలపుట్టుగ(కవిటిరూరల్): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గొండ్యాలపుట్టుగలో గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు కృష్ణచంద్రపాడి మహిళలతో ఈ పూజలను చేయించారు.

ఇచ్ఛాపురం రూరల్ :ఈదుపురం గ్రామంలో బేతాళ యువజన సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. నీలగిరి రామకృష్ణ సిద్ధాంతి, ఉప సర్పంచ్ ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జగతి గ్రామంలో మంగళవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు. ప్రధాన అర్చకులు జీవీఎస్ రాజు ఆధ్వర్యంలో సామూహిక వినాయక వ్రతాలు, విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వినాయకుని నిమజ్జనం

ఇచ్ఛాపురం రూరల్ :మండలంలోని తులసిగాం, ధర్మపురంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ గణపతిని వీధుల్లో ఊరేగించారు. అనంతరం డొంకూరు సముద్ర తీరంలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

ఆకట్టుకుంటున్న విగ్రహాలు

ఇచ్ఛాపురం: పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దాసన్నపేటలో ఉయ్యాలలో వినాయకుడ్ని ఎత్తుకున్న పార్వతి, బెల్లుపడ కాలనీలో సంహాద్రి అప్పన్న, శివపార్వతుల ఆకారంలో నెలకొల్పిన గణనాథుడి విగ్రహాలను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.



గొండ్యాలపుట్టుగలో పూజలు చేస్తున్న మహిళలు



ఈదుపురంలో....



జగతి గ్రామంలో....

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కడ'గండ్లు'

- జిల్లాలో భారీ వర్షాలకు 70 చోట్ల గండ్లు
- వరద నీటిలోనే పంట పొలాలు
- కుళ్లిన నాట్లు... ఆందోళనలో రైతులు
- గండ్లు పూడ్చాలని కలెక్టర్ ఆదేశం



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి,శ్రీకాకుళం/ పాలకొండ టౌన్/కలెక్టరేట్)

అన్నదాతకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం ఆశాజనకంగా లేదు. జిల్లాలో లోటు వర్షపాతంతో ఖరీఫ్ పనులు ప్రారంభమయ్యాయి. అడపాదడపా కురిసిన వర్షాలతో రైతులు వరినాట్లు వేశారు. నాట్లు వేసిన కొద్దిరోజుల్లోనే వర్షాలు కుదిపేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ని తొమ్మిది మండలాల్లో సుమారు 70చోట్ల చెరువులు, గెడ్డలకు గండ్లు పడ్డాయి. పొలాలన్నీ జలమయమయ్యాయి. పాలకొండ డివిజన్‌లో ఐదురోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు, గెడ్డలు పొంగిపొర్లి.. పంట పొలాలు చెరువులను తలపించాయి. వరద ఉధృతికి కొన్ని ప్రాంతాల్లో నారు కొట్టుకుపోగా... మరికొన్నిచోట్ల కుళ్లిపోయింది. పొలాల్లో ఇసుకమేటలు రైతులకు తీవ్రనష్టాన్ని కలిగించాయి. మంగళవారం వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టినా.. ఏజెన్సీలో కొండ ప్రాంతాల నుంచి ప్రవహిస్తున్న గెడ్డల్లో వరదనీరు నిలకడగా ఉంది. దీంతో పొలాలు పూర్తిస్థాయిలో వరదనీటి నుంచి తేరుకోని పరిస్థితి నెలకొంది. పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని, కొత్తూరు, బూర్జ, పలాస, టెక్కలి, సోంపేట, శ్రీకాకుళం, గార తదితర మండలాల్లో వరదనీటి ప్రభావం తీవ్రంగా కనిపించింది. ఖరీఫ్ ప్రారంభంలో సాగునీటి కోసం అష్టకష్టాలు పడి నాట్లు వేశామని, ప్రస్తుత వర్షాలతో పంటను కోల్పోయిన పరిస్థితి దాపురించిందని రైతులు దిగులు పడుతున్నారు. ఖరీఫ్ పనులు పూర్తయిన తరువాత పొలాల్లో మట్టి దొరకడం కష్టమని, ఈ తరుణంలో గట్లకు భారీ గండ్లు పడటంతో సాగునీటిని నిల్వ చేసే అవకాశం లేదని వాపోతున్నారు. సాగునీటిని నిల్వ చేసేందుకు వీలుగా గండు పూడ్చాల్సిన ఆవశ్యకత ఉందంటున్నారు. ఇదిలా ఉండగా, ముంపు ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు పర్యటించారు. పాలకొండ డివిజన్‌కు సంబంధించి.. తహసీల్దార్ జి.మంగు ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వీపీ రాజుపేట, తుమరాడ, పాలకొండ, గోపాలపురం, అన్నవరం, తంపటాపల్లి, గొట్టమంగళాపురం, చిన్నమంగళాపురం, యరకారాయపురం, బుక్కూరు, వాటపాగు తదితర గ్రామాల్లో పంట పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. వరదనీరు తగ్గితే గానీ ఏమేరకు పంట నష్టం వాటిల్లిందో అంచనాకు రాలేమని చెబుతున్నారు.

రంగంలోకి అధికారులు

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు తొమ్మిది మండలాల్లో 70చోట్ల గండ్లు పడినట్టు నీటి పారుదల శాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా చెరువులు, గెడ్డలు ఉన్నట్లు నిర్ధారించింది. ఇవి తెగిపోయి... సమీపంలోనున్న పంటపొలాలు, ఇళ్లను నీరు చుట్టుముడుతుండడంతో అధికారులు రంగంలోకి దిగారు. తక్షణం వీటికి తాత్కాలిక మరమ్మతులు ప్రారంభించారు. మంగళవారం రాత్రి కలెక్టర్ ధనంజయరెడ్డి.. నీటిపారుదల, ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలకు పడిన గండ్లు, నష్టపోయిన పంటలపై ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా 70చోట్ల చెరువులు, గెడ్డలకు గండ్లు పడినట్టు నీటిపారుదలశాఖ ఈఈ రవీంద్ర కలెక్టర్‌కు వివరించారు. నష్టం రూ.3కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. దీంతో కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణం మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ గండ్లతో అనేక చోట్ల పొలాలు మునిగిపోయాయి. రహదారులపై నీరు ఏరులా ప్రవహిస్తోండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని.. తక్షణం నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. తోటపల్లి, మడ్డువలస రిజర్వాయిర్‌లో అవసరం మేరకు నీటిని నిల్వ చేసి మిగిలిన నీటిని దిగువకు విడిచిపెట్టాలని ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులకు 50శాతం రాయితీపై రైతులకు విత్తనాలు అందజేయాలని స్పష్టం చేశారు. నీటిపారుదలశాఖ అధికారులు బుధవారం నుంచి గండ్ల పూడ్చివేతపై దృష్టి సారించనున్నారు. నీరు భారీగా ఉన్నచోట్ల ఒకటి రెండురోజులు ఆగి.. పని మొదలుపెడతారు. నీరు తక్కువగా ఉన్నచోట్ల ఇసుక బస్తాలతో గండ్లు పూడ్చనున్నట్లు రవీంద్ర వివరించారు. కార్యక్రమంలో జేసీ-2 రజనీకాంతరావు, జెడ్పీసీఈఓ బి.నగేష్, డీఆర్‌డీఏ పీడీ జీసీ కిషోర్‌కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు దయానిధి, గున్నయ్య, తోటపల్లి ప్రాజెక్టు పర్యవేక్షణ ఇంజనీర్ డోల తిరుపతిరావు పాల్గొన్నారు.



కలెక్టర్ ధనంజయరెడ్డి

వంశధార ఉధృతి

హిరమండలం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వంశధార నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం సాయంత్రానికి గొట్టాబ్యారేజి వద్దకు 36317 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వచ్చింది. గొట్టాబ్యారేజి 22 గేట్లు 50 సెంటీమీటర్లు పైకెత్తి 36,000 క్యూసెక్కుల నీటిని కిందకు విడిచి పెట్టారు. కుడి ప్రధాన కాలువ గేట్లు మూసివేయగా ఎడమ కాలువ ద్వారా 216 క్యూసెక్కుల నీటిని విడిచి పెడుతున్నామని డీఈ ప్రభాకరరావు చెప్పారు.

శాంతించిన నాగావళి

నాగావళి ఉధృతి మంగళవారం చాలావరకు తగ్గింది. సోమవారం 40వేల క్యుసెక్కుల వరకు వరదనీరు రాగా... మంగళవారం బాగా తగ్గి 9800క్యుసెక్కులకు పరిమితమైంది. తోటపల్లి నుంచి మాత్రం 7961 క్యుసెక్కుల వరకు వదులుతున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం 1.84టీఎంసీల వరకు ఉంది.

మండలాల్లో నమోదైన వర్షపాతం(మి.మీటర్లలో)

హిరమండలం	12.0
పలాస	84.8
వంగర	10.4
పాతపట్నం	30.0
టెక్కలి	58.4
ఎల్.ఎన్.పేట	22.2
మందస	75.2
పాలకొండ	12.4
సోంపేట	67.4
సారవకోట	23.6
కొత్తూరు	45.2
వీరఘట్టం	22.8
కవిటి	56.2
భామిని	43.2
రేగిడి	29.8
వజ్రపుకొత్తూరు	74.6
నందిగాం	52.4
సీతంపేట	7.8
కంచిలి	73.2
మెళియాపుట్టి	38.6
పోలాకి	60.8
జలుమూరు	56.4
బూర్జ	7.6
రాజాం	18.6
సంతకవిటి	21.4
నరసన్నపేట	114.8
జి.సిగడాం	22.4
కోటబొమ్మాళి	46.2
శ్రీకాకుళం	54.2
పొందూరు	18.4
ఇచ్ఛాపురం	43.2
సంతబొమ్మాళి	30.8
లావేరు	18.2
ఆమదాలవలస	59.8
గార	43.2
సరుబుజ్జిలి	37.4
రణస్థలం	28.4
ఎచ్చెర్ల	34.4

ఎరుపెక్కిన సముద్రం

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

సముద్రం ఎర్రబడింది. బంగాళాఖాతంలో అల్పపీడనం, రుతుపవన ద్రోణి ప్రభావం వల్ల గత రెండు రోజులనుంచి ఆంధ్రా, ఒడిశాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గొట్టా బ్యారేజీలో 22 గేట్లను ఎత్తివేసి 36వేల క్యూసెక్కుల నీటిని వంశధార నదిలోకి విడిచిపెట్టారు. తోటపల్లి ప్రాజెక్టు నుంచి రెండు గేట్లను ఎత్తివేసి 8వేల క్యూసెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచిపెట్టారు. వంశధార నదీ.. జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రవహించి కళింగపట్టణం సముద్రంతో సంగమమవుతోంది. వరద నీరు కావడంతో కళింగపట్టణం, బందరువానిపేట సముద్ర తీరప్రాంతం ఎర్రగా మారింది. అలాగే కళ్లేపల్లి సముద్ర తీరం వద్ద నాగావళి నది సంగమమవ్వడంతో ఇక్కడ కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కళింగపట్టణం సముద్రంలో వంశధార నీరు చేరుతుండడంతో లైట్ హౌస్ ముందున్న రోడ్డు వరకు నీరుచేరిపోయింది. మంగళవారం సాయంత్రం కెరటాలు మరింత ఉధృతమయ్యాయి. సముద్రం కూడా కొన్ని మీటర్లు ముందుకు వచ్చేసింది. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా గత రెండు రోజులనుంచి అధికారులు హెచ్చరికలు జారీచేస్తునేఉన్నారు. అన్ని మండలాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశించారు. అలాగే గార, శ్రీకాకుళం మండలాల మధ్యన వంశధార కాలువలు ఉప్పొంగి ప్రవహించడంతో కళింగపట్టణం రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. శ్రీపురం, సిమ్మపేట, అంబటివానిపేట, ఒప్పంగి, శ్యామపాలెం, నిజామాబాద్, శ్రీకూర్మం అడ్డురోడ్, తూలుగు గ్రామాల్లో పంటపొలాల్లో అడుగు ఎత్తున నీరుచేరింది.

అవినీతిలో.. 'ఆనంద'ం!

(మొదటి పేజీ తరువాయి)

ఏసీబీ డీఎస్పీ కరణం రాజేంద్ర అందించిన వివరాలిలా ఉన్నాయి. హిరమండలం పెరికివీధికి చెందిన లాడె. కృష్ణ.. ఈ ఏడాది జూలైలో ఇదే గ్రామానికి చెందిన మోణింగి రామశంకరరావు వద్ద 53 సెంట్లు భూమి కొనుగోలు చేశాడు. ఈ మేరకు కృష్ణ 'మీ-సేవ' ద్వారా పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ పట్టుకుని తహసీల్దార్ వద్దకు వెళ్లగా.. వీఆర్వో ఆనందరావుకు ఈ పనిని అప్పగించారు. దీంతో కృష్ణ.. పాసుపుస్తకం కోసం వీఆర్వోను కలువగా, ఆయన కొద్దిరోజులు తిప్పి.. తర్వాత రూ.10వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణ అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు లంచం ఇచ్చేందుకు అంగీకరించాడు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం వీఆర్వో ఆనందరావు ప్రైవేటు కార్యాలయంలో కృష్ణ నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగదు, రికార్డులు స్వాధీనం చేసుకుని.. వీఆర్వోపై కేసు నమోదు చేశారు. వీఆర్వోను కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ చెప్పారు. దాడుల్లో ఏసీబీ సీఐలు శ్రీనివాసరావు, డి.రమేష్ ఉన్నారు.


హిరమండలంలో కలకలం

రెవెన్యూ అధికారి వీఆర్వో ఆనందరావు పట్నాయక్ ఏసీబీ అధికారులకు పట్టుబడటంతో హిరమండలంలో కలకలం రేగింది. మండలంలో గతంలో ఎన్నడూ ఏసీబీకి అధికారులు చిక్కలేదు. మొట్టమొదటి సారిగా వీఆర్వో పట్టుబడటంతో అన్ని శాఖల అధికారుల్లో చర్చనీయాంశమైంది. ఆనందరావు 1992 నుంచి హిరమండలంలోనే వీఆర్వోగా పనిచేస్తున్నాడు. ఇటీవల పదోన్నతిపై ఇచ్ఛాపురం బదిలీ అయినా, దానిని వదులుకొని హిరమండలంలోనే వీఆర్వోగా కొనసాగుతున్నారు.




ఏసీబీ అధికారులను ఆశ్రయించిన లాడె కృష్ణ

తాతయ్య కోసం.. ఓ యాప్



క్లిక్ అండ్ ఫైండ్

ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!


నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.




చెప్పగలరా?

జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

పదాలు గుర్తించండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా?: జాతీయం

జంతర్‌మంతర్: 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్: 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

హమ్మయ్య.. వచ్చేశాం..!

- ఉపాధి కోసం వెళితే తిండికీ అల్లాడాల్సి వచ్చింది..
- గుక్కెడు నీటి కోసం పడరాని పాట్లు
- గల్ఫ్ బాధితుల ఆక్రందన
- నాలుగు నెలలుగా చేతిలో చిల్లిగవ్వ లేకుండా గడిపిన వైనం
- ప్రభుత్వం చొరవతో స్వదేశానికి బాధితులు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి):
చక్కని ఉద్యోగం.. నెలకు రూ.ఇరవై వేల నుంచి రూ.యాభై వేల జీతం. గల్ఫ్ దైశమైన ఓమన్‌లో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాసెస్ కంపెనీలో ఉద్యోగం అంటే అందుకే నిరుద్యోగులు ఎగిరిగంతేసి ఉపాధి కోసం విమానం ఎక్కేస్తున్నారు. సుమారు పదేళ్ల నుంచి ఎటువంటి ఇబ్బదులు లేకుండా 'పెట్రాన్' అనే సంస్థలో పని చేసుకుంటున్నారు. వారి సాయంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు రెండు వందల మంది వరకు అక్కడకు ఉపాధి కోసం వెళ్లారు. వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తుండడంతో వచ్చిన జీతం ఇంటికి పంపుతూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్న తరుణంలో వారికి పిడుగులాంటి వార్త వినిపించింది. సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందని, జీతాలు చెల్లించలేమని నాలుగు నెలల క్రితం చేతులెత్తేసింది. ఆ సంస్థలో సుమారు తొమ్మిది వందల మంది ఉపాధి పొందుతున్నారు. వారందరికీ జీతాలు ఇవ్వకపోగా.. తిండి కూడా సక్రమంగా పెట్టకపోవడంతో వారికి అసలు కష్టాలు మొదలయ్యాయి. సొంత ఊళ్లకు వెళదామనుకున్నా.. ఆ సంస్థ పైసా కూడా రవాణా ఖర్చుల కింద ఇవ్వలేమని చెప్పేయడంతో వారంతా ఆదుకునే హస్తం కోసం ఇన్నాళ్లుగా ఎదురు చూస్తూ వస్తున్నారు. ఆయా బాధితుల్లో అత్యధికుల కుటుంబ నేపథ్యం కూడా పేదరికం కావడంతో ఇంటి నుంచి డబ్బు పంపేవారు లేక నెలల తరబడి అర్ధాకలితో కాలం వెళ్లదీశారు. ఈ మధ్య కాలంలో కలర్ రైస్ పెట్టేవారని, అది తినడానికి కూడా వీలులేని విధంగా వుండేదని బాధితులు వాపోయారు. సంపాదన విషయం పక్కన పెడితే.. కడుపు నిండా తిండి కూడా తినకుండా ఎన్నాళ్లని దేశం కాని దేశంలో వుండగలమని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. మరోచోట ఉపాధి వెతుక్కుందామన్నా.. అతి పెద్ద కంపెనీ పరిస్థితే ఇలా వుంటే.. మిగతా కంపెనీల దుస్థితి ఇంకా దయనీయంగా వుందని వారు పేర్కొన్నారు. గత్యంతరం లేక.. వారు పెట్టే తిండి తింటూ.. నిర్బంధంలో కొన్నాళ్లుగా వున్నామని చెప్పుకొచ్చారు.

ఈ నేపథ్యంలో చాలా మంది యాజమాన్యాన్ని నిలదీస్తుండడంతో బయటకు వెళ్లే వీలు లేకుండా అందరినీ ఒకేచోట గదుల్లో వుంచి తాళాలు వేసేశారని పేర్కొన్నారు. ఈ విషయం ఎంబసీ దృష్టికి వెళ్లడంతో నెలన్నర క్రితం తమ బతుకుల్లో ఆశలు కొస్తా చిగురించాయని బాధితులు పేర్కొన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా నెలల తరబడి ఎలా గడిపామో తమకే తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి గతంలో వారం పది రోజులకు ఒకసారైనా ఫోన్ చేసేవారమని, సంక్షోభం అనంతరం నెలకోసారి చేద్దామన్నా.. డబ్బు లేక మిన్నకుండిపోవాల్సి వచ్చిందని తెలిపారు. భోజనం విషయం ఎంబసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వాళ్లు ఏర్పాట్లు చేశారని చెప్పారు. విమాన ఖర్చులతో ఉత్తరాంధ్రకు చెందిన మొత్తం 22 మందిని ప్రభుత్వం సొంత ఊళ్లకు పంపింది. విమానంలో మంగళవారం 18 మంది విశాఖ చేరుకోగా.. మరో నలుగురు ముంబై నుంచి ట్రైన్‌లో వస్తున్నట్టు సహచరులు తెలిపారు.



విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న గల్ఫ్ బాధితులు

కలలో కూడా ఊహించలేదు..



ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనాల్సి వస్తుందని కలలో కూడా ఊహించలేదు. ఉన్నపలంగా కంపెనీ మూసేశారు. చిరంజీవి ఫ్యాన్స్ వచ్చి రూ.వెయ్యి ఇచ్చారు. అంతకన్నా సాయం చేయలేమని చెప్పారు. మా కష్టాన్ని దోచుకున్న సంస్థపై కేసు నమోదు చేశాం. ప్రభుత్వం చొరవతో స్వదేశానికి చేరుకున్నాం.

-వేణు, ఇచ్ఛాపురం

తిండికి అల్లాడాం..



పెట్టిన అన్నం ఎర్ర రంగులో వుండేది. అది ఎలా తినాలో అర్థమయ్యేది కాదు. కానీ ఆకలికి వుండలేక తినాల్సి వచ్చింది. నీరు కూడా ఇచ్చేవారు కాదు. మరో క్యాంప్ యూనిట్‌కు వెళ్లి గొంతు తడుపుకునేవాళ్లం. వచ్చే ముందు మమ్మల్ని బయటకు వెళ్లకుండా నిర్బంధించే యత్నం చేశారు.

-పురేసురెడ్డి, ఇచ్ఛాపురం

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్లు

(శ్రీకాకుళం సిటీ)
ప్రకాశం జిల్లా ఒంగోలులో సెప్టెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న మూడో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే బాల, బాలికల జట్లను జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బడగల హరిధరరావు, ఎంవీ రమణ మంగళవారం ప్రకటించారు. ఈ జట్లు పోటీల్లో అద్భుతంగా రాణించి, జిల్లాకు పేరు తేవాలని కోరారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.

రేపు ఆమదాలవలస రైల్వే స్టేషన్‌కు రావాలి

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 31న (గురువారం) ఉదయం 7 గంటలకు ఆమదాలవలస రైల్వేస్టేషన్‌కు హాజరుకావాలని, వారి వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, 4 ఫొటోలు తీసుకు రావాలని సూచించారు.

● ***బాలుర జట్టు..***

ఎల్.సాయికుమార్, ఐ.లలిత్‌కుమార్, వి.గురుమూర్తి, ఐ.గోవింద్, ఐ.గౌరీశంకర్ (ఇప్పిలి), టి.శ్రీనివాసరావు, బి.భాస్కరరావు (తొగరాం), జె.చంద్రశేఖర్, ఎం.సిద్ధార్థ, ఆర్.షణ్ముఖ (మందస), బి.నరేష్ (నీలంపేట), ఆర్.చాణిక్య (కరవంజ), ఎస్.అనిల్ (అంపోలు), ఎస్.యుగంధర్ (కేశవరావుపేట), బి.కార్తీక్ (లావేరు), ఎం.హేమంత్ కుమార్ (అల్లాడ), టి.అప్పలనాయుడు (జర్జంగి), ఎం.సాయిరజిత్ (శ్రీకాకుళం)

● ***బాలికల జట్టు..***

జి.పావని, కె.తులసి, కె.సాయిలక్ష్మి, టి.అలైఖ్య, బి.వాగ్దేవి(తొగరాం), యు.హైమవతి, ఎల్.లిఖిత, కె.చరిత, దీప్తి, ఆర్.గీత, ఎన్.లావణ్య (మందస), టి.శిరీష, ఎన్.సౌజన్య, టి.సంధ్య, బి.దీక్షిత, ఐ.హేమలత (కరవంజ), ఎల్.కుమారి, దేవి (ఇప్పిలి)

● ***కోచ్, మేనేజర్లు..***

ఎ.రాజగోపాల్, డి.మోహనబాబు, రవి కుమార్ మహంతి, ఎం.ఆనంద్‌కిరణ్ వ్యవహరిస్తారు.

స్ఫూర్తిదాయకంగా క్రీడా దినోత్సవ ర్యాలీ

(శ్రీకాకుళం సిటీ)
జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీకాకుళంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక ర్యాలీ నిర్వహించారు. తొలుత జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో స్టేడియంలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ ఏడురోడ్ల కూడలి మీదుగా కోడి రామ్మూర్తి స్టేడియం వరకు సాగింది. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవరావునాయుడు, సెట్‌శ్రీ సీఈవో ఆర్ఎస్ ప్రసాదరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.



క్రీడాజ్యోతితో జేసీ, డీఎస్పీ, డీఎస్‌డీవో తదితరులు

ఉరకలేసిన క్రీడోత్సాహం



కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

(శ్రీకాకుళం సిటీ)
జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో క్రీడోత్సాహం వెల్లివిరిసింది. ఓ పక్క వర్షం కురుస్తున్నా పట్టించుకోకుండా క్రీడాకారులు తమ ప్రతిభా పాటవాలు చూపిన తీరు ఆకట్టుకుంది. స్టేడియంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ క్రీడాంశాలలో పోటీలు జరిగాయి. తొలుత జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన దాదాపు 500 మంది క్రీడాకారులు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, హాకీ, బాక్సింగ్, తైక్వాండో తదితర పోటీల్లో హోరాహోరీగా జట్లు పోటీపడ్డాయి. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తి, ప్రతిభ ప్రదర్శించారు. ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, జిల్లాకు కీర్తి, ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆటల పోటీలతో పోటీతత్వం పెరగడంతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక వికాసం కలుగుతుందన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున క్రీడాకారులు, క్రీడాభిమానులు భాగస్వాములయ్యారు.



విజేతలకు బహుమతులందజేస్తున్న ఎంపీ రామ్మోహన్

రక్తదాతలు ముందుకు రండి

ఆమదాలవలస రూరల్: రక్తదాతలు ముందుకు రావాలని జనసేన జిల్లా సేవాదళ్ సమన్వయకర్త పి.రామ్మోహన్ అన్నారు. మంగళవారం ఒక ప్రైవేటు స్వగృహంలో ఆయన అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత

తెలుగు భాష గొప్పదనాన్ని చాటిచెప్పండి

ఆమదాలవలస: తెలుగు భాషే ప్రపంచంలోని అన్ని భాషలకంటే మధురమైనదని ఆచార్య భద్రం వేణుగోపాల అవధాని అన్నారు. పట్టణంలోని సాగర్ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పదనం ప్రపంచ నలుమూలలకు విస్తరించాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. విద్యార్థి దశలోనే తెలుగుపై పట్టు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముందుగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, అప్పారావు, రవిచంద్ర, సీతారాం, ప్రసాదరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మాతృభాషలో ప్రావీణ్యం సాధించడం ద్వారానే ఏ రంగంలోనైనా ఎవరికైనా అభివృద్ధి సాధ్యమని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.భూలక్ష్మి, తెలుగు ఉపాధ్యాయుడు సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో మాతృభాషా ప్రాముఖ్యతను, విశిష్టతను పలువురు ఉపాధ్యాయులు వివరించారు. ఈసందర్భంగా తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని తాడివలస ఉన్నత పాఠశాలలోను మాతృ భాషా దినోత్సవాన్ని హెచ్‌ఎం ఎల్.హేమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పి.రవికుమార్, పి.రమణమూర్తి, శ్రీనివాసరావు, అప్పలరాజు, ధర్మారావు, పద్మజ, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.


మాట్లాడుతున్న వేణుగోపాల ఆచారి, గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తోటపల్లి కాలువ గండి పరిశీలన

బూర్జ: మర్రిపాడు- తుడ్డలి గ్రామాల మధ్య తోటపల్లి కాలువకు పడిన గండిని మండల ప్రత్యేకాధికారి వెంకటరత్నం, ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్‌లు మంగళవారం పరిశీలించారు. కాలువ మరమ్మతు పనులు చేపట్టకపోవడం, కాలువ శిథిలం కావడంతో వరద నీటి ఉధృతికి గండిపడిందని రైతులు వారి దృష్టికి తీసుకువచ్చారు. గండిని తాత్కాలికంగా పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులకు సూచించారు. దీంతో నీటిపారుదలశాఖ అధికారులు గండి పడిన ప్రదేశాన్ని సందర్శించి తాత్కాలికంగా పూడ్చివేత చర్యలు చేపట్టారు. వరద ఉధ్రితి తగ్గిన వెంటనే గండిని పూర్తి స్థాయిలో పూడ్చివేస్తామన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

ప్రభుత్వాసుపత్రుల్లో సేవలు విస్తృతం

పొందూరు: రోగులకు సంపూర్ణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో సేవలను విస్తృతం చేస్తున్నామని వైద్యవిధాన్ పరిషత్ ఆసుపత్రుల సమన్వయాధికారి సూర్యారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన మంగళవారం సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిలో గైనిక్ విభాగంలో సేవలు అందించి బదిలీపై వెళ్లిన డాక్టర్ శ్యామల స్థానంలో గైనిక్‌స్పెషలిస్టుని నియమించామన్నారు. ఆసుపత్రిలో పెరుగుతున్న ఓపీకి అనుగుణంగా ఎక్సరే, స్కానింగ్, ఆపరేషన్ థియేటర్, వంటి సౌకర్యాల కల్పనతో పాటు, ఎనస్థీషియన్‌ను నియమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈయనతో పాటు మెడికల్ అధికారి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి


బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ బాబ్జీరావును సన్మానిస్తున్న సిబ్బంది

బూర్జ: ఉద్యోగులకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ బాబ్జీరావు అన్నారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.కిరణ్‌కుమార్‌కు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ బాబ్జీరావు బాధ్యతలు అప్పగించారు. బూర్జ మండలంలో పనిచేసిన కాలంలో సిబ్బంది, ప్రజలు తనకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు వెంకటరమణ, సత్యవతి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: ఆదర్శమైన, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు గౌరవం, గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని తోలాపి హైస్కూల్ హెచ్‌ఎం కె.భూలక్ష్మి అన్నారు. అంకితభావంతో ఎనిమిదేళ్ళ పాటు విద్యార్థులకు సేవలందించి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన సన్మాన కార్యక్రమం మాట్లాడారు. పాఠశాలలో వరుసగా నాలుగేళ్ళపాటు శతశాతం ఫలితాల సాధనలో విశేష కృషి చేసిన పాత్రుని రమణమూర్తి, ఆర్‌జే చిట్టిబాబు, ఎం.సుశీల, ఆర్.హరీష్‌నాయుడులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నపాలేం (సరుబుజ్జిలి): ఉపాధ్యాయలు వృత్తి పట్ల చిత్తశుద్ధి, అంకిత భావంతో పనిచేయాలని మండల విద్యాశాఖాధికారి డి.బాలరాజు అన్నారు. మండలంలో గల చిన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం టి.వైకుంఠరావు ఆధ్వర్యంలో జరిగిన ఎస్‌ఎంసీ సమావేశంలో ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో కష్టపడి పని చేస్తే సమాజంలో తప్పనిసరిగా మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఇటీవల ఈపాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన సైలాడ రాజేష్ బాబుకు పెద్దపాలెం సర్పంచ్ ప్రతినిధి గజ్జెన చంటి బాబు, జిల్లా అవార్డు గ్రహీత, ఉపాధ్యాయులు టి.వైకుంఠరావు వేర్వేరుగా దుశ్శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ హెచ్‌ఎస్ రొట్టవలస స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎన్.కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలపేట(ఆమదాలవలస రూరల్): ఉపాధ్యాయ వృత్తి వెల కట్టలేనిదని సర్పంచ్ ముచ్చ రామారావు అన్నారు. చింతలపేట పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి గోపిచంద్‌కు మంగళవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ దిశ దశ నిర్దేశకులని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మెన్ కె.సూరపు నాయుడు, కె.జీవిత పాల్గొన్నారు.


పొందూరు, ఆమదాలవలస.. చింతలపేటల్లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం, సరుబుజ్జిలి.. మాట్లాడుతున్న ఎంఈవో

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వీఆర్‌ఏలు

సరుబుజ్జిలి: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో 37 మంది వీఆర్‌ఏలు మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు మండల వీఆర్‌ఏ సంఘ నాయకులు, అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.మోహనరావు, యజ్జల బోడెయ్య, సీహెచ్ రమేష్ మాట్లాడుతూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోండి

ఆమదాలవలస రూరల్: గర్భిణులు పౌష్టికాహారం తోపాటు తగినంత విశ్రాంతి తీసుకోవాలని వైద్యురాలు పావని సూచించారు. సైలాడ పంచాయతీ దివంజీపేట గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక సీమంతాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ రక్తహీతనను ఎదుర్కొనేందుకు తగిన ఐరన్ పోషకాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, ఏఎన్‌ఎం వై.పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్త జె.జ్యోతి పాల్గొన్నారు.


సీమంతాలు నార్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు


ప్లేట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

ఆమదాలవలస: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఎటువంటి రుసుం లేకుండా సకల వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మంగళవారం మధ్యాహ్నం భోజన వసతికి అవరమైన ప్లేట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే వసతులు వినియోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ బొడ్డేపల్లి రాము, కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, బోయిన సునీత, ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి రామకృష్ణ, ఉపాధ్యాయులు జి.సుదర్శనరావు, వి.గోపీకృష్ణ, వై.శ్యామ్, లత, పుష్ప, సత్యనారాయణ, మల్లేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గైనిక్ స్పెషలిస్టుగా డాక్టర్ శిరీష

పొందూరు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్ స్పెషలిస్టుగా డాక్టర్ శిరీష మంగళవారం నుంచి విధుల్లో చేరారు. ఇప్పటి వరకు గైనిక్‌స్పెషలిస్టుగా విధులు నిర్వహించిన డాక్టర్ శ్యామల విశాఖ కేజీహెచ్‌కు బదిలీ అయ్యారు. ఆమె బదిలీ తరువాత కొద్ది రోజుల వరకు ఎవరినీ నియమించక పోవడంతో తక్షణమే గైనిక్ వైద్యురాలిని నియమించాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ఆదేశాలతో డాక్టర్ శిరీషను నియమించారు.

లక్ష్మీనగర్ వీధిలో అన్నదానం

ఆమదాలవలస: పురపాలక సంఘం పరిధి లక్ష్మీనగర్ వినాయక ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యులు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ దుంపల శ్యామల రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బోర ధర్మారావు, టింకు, శరత్, నందు, శేఖర్, బాలు, వాసు, రమణ, చిన్ని, చరణ్, రామక్రిష్ణ, అనిల్, సాయి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనకు మరమ్మతులు చేపట్టేదెప్పుడో?

గురుగుబిల్లి (లావేరు): హుద్‌హుద్ తుఫాన్ సమయంలో గురుగుబిల్లి చిట్టగెడ్డవద్ద కొట్టుకుపోయిన వంతెనకు నేటికీ మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో అటువైపుగా వెళ్లే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. నిత్యం ఈ వంతెన గుండా రాకపోలు సాగించే బట్టుపాలెం, గురుగుబిల్లి, కొత్తకోట, లావేరుకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన మరమ్మతు పనులకు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతవాసులు కోరుతున్నారు.

వర్సిటీలో క్రీడా దినోత్సవం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో మంగళవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించడం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఉన్నతంగా స్థిరపడొచ్చని తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు, చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, పీడీ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

4వేల మందికి అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న ఎన్ఈఆర్

రణస్థలం : స్థానిక రామతీర్థం జంక్షన్‌లో మంగళవారం వినాయక కమిటీ సభ్యులు భారీ అన్నదానం నిర్వహించారు. యువనేత నడుకుదిటి ఈశ్వరరావు, సర్పంచ్ దన్నాన అప్పలనాయుడు ప్రారంభించిన కార్యక్రమంలో సుమారు 4వేల మంది పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం శుభ పరిణామమని అన్నారు. యువత సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాయిత రమణ, లెంక తిరుపతిరావు, టి.శంకరావు, బాలి అన్నంనాయుడు, ఒడ్డి రమణ, సాంబా, కృష్ణ, కామరాజు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం



నారువా స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నారువ (రణస్థలం) : నారువా స్కూల్‌లో మంగళవారం ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషపై విద్యార్థులకు వ్యాచరచన పోటీలు పెట్టారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు త్రినాథరావు మాట్లాడుతూ.. తెలుగు భాష అమ్మవంటిదన్నారు. తెలుగు పండితుడు పిషిని వసంతరావు మాస్టారు మాట్లాడుతూ తెలుగుపై ప్రతి విద్యార్థికి పట్టు ఉండాలని తెలిపారు. అన్ని భాషల కన్నా మాతృభాష గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాము, అప్పలరాజు, విజయలక్ష్మి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో...

కుప్పిలి(ఎచ్చెర్ల): కుప్పిలి గ్రామంలో అంతర్జాతీయ క్రీడా, వ్యవహారిక భాషాదినోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఉప్పొంగుతున్న ముద్దాడ ఊటగెడ్డ

● రాకపోకలకు అంతరాయం
● ఇబ్బందుల్లో గ్రామస్థులు



ఊటగెడ్డ వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ముద్దాడ(ఎచ్చెర్ల): అల్పపీడనం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముద్దాడ ఊటగెడ్డ ఉప్పొంగుతోంది. కొత్తపేట, సెగిడిపేట, చిన కొయ్యవానిపేట, ముద్దాడ గ్రామాల మీదుగా వర్షపు నీరు ధర్మవరం పెద్ద చెరువుకు నీరు చేరుతుంది. దీంతో ముద్దాడకు చేరేసరికి వర్షపు నీరు ఉప్పొంగి పంట పొలాలు నీటమునుగుతున్నాయి. వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇక్కట్లపాలవుతున్నారు. ఏటా ఇదే సమస్య ఎదురవుతున్నా... శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ఈ ప్రాంతవాసుల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు బెండు రామారావు, ఆయా గ్రామస్థులు తదితరులు కోరుతున్నారు.

ఘనంగా గిడుగు జయంతి



అంబేద్కర్ వర్సిటీలో ..

ఎచ్చెర్ల: వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూని వర్సిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో తొలుత గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ కె.ఉదయకిరణ్, డాక్టర్ యు.శాంతి, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ బలరాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో-

ధర్మవరం శాఖా గ్రంథాలయం ఆవరణలో గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి మలిపెద్ది చంద్రశేఖర్, సహాయకుడు పీవీ రమణ, శ్యామ్, జగదీష్, సురేష్, చంద్రరావు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం గ్రంథాలయంలో

లక్ష్యాలను అధిగమించండి: డీఆర్‌డీఏ పీడీ



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ కిశోర్‌కుమార్

ఎచ్చెర్ల: క్లస్టర్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ జీసీ కిశోర్‌కుమార్ ఆదేశించారు. స్థానిక టీటీడీసీలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయంశక్తి సంఘాలకు లింకేజీ లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. గతంలో రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని మొండి బకాయిల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయంతంగా పూర్తి చేయాలన్నారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుపై రైతులను చైతన్యపర్చాలని సూచించా రు. వెలుగు, వెటర్నరీ, ఉపాధి హామీ పథకం కన్వర్జెన్సీలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో 25 వేల రూపాయల వరకు వ్యక్తిగత రుణాలు ఇచ్చేందుకు వీలుందని, నిరుపేదలకు ఈ పథకం చేరేలా చూడాలన్నారు. తిరిగి ఈ మొత్తం రికవరి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎచ్చెర్ల, నరసన్నపేట, రాజాం, పాలకొండ ఏరియా కోఆర్డినేటర్లు ఎంఎస్‌డీ భూషణం, రాజ్‌కుమార్, శ్రీరాములు, ధనుజంయ, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

అధ్వానంగా రహ'దారులు'



అరిణాం అక్కివలస రోడ్డు ఇలా..





బొంతలకోడూరు, ముద్దాడ రోడ్లు దుస్థితి ఇదీ..

ఎచ్చెర్ల: అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ఏ గ్రామంలో చూసినా.. అధ్వాన రహదారులే దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతవాసులు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో నిర్మించిన రోడ్లు పాడవ్వడంతో చిన్న చినుకు పడినా అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ఎచ్చెర్ల మండలంలో బొంతలకోడూరు, ముద్దాడ, కేశవరావుపేట, కొత్తపేట, అరిణాం అక్కివలస తదితర గ్రామాల రోడ్లు పూర్తిగా పాడయ్యాయి. దీంతో ఈ గ్రామాల్లోకి రాకపోకలు సాగించేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రోడ్డు ఇలా ఉంటే, అనుబంధ గ్రామాల రోడ్ల పరిస్థితి మరీ దారుణం. రోడ్లపై ఏర్పడిన గోతుల్లో నీరు నిల్వ ఉండడంతో పాదచారులు, వాహన చోదకులు చాలా అవస్థలకు గురవుతున్నారు. రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరుచేయాలని ఇక్కడి ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పాఠశాల సమీపంలో ఏనుగుల సంచారం

సారవకోట: మండలంలోని సవరబొంతు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు సమీపంలో ఏనుగులు సంచరిస్తున్నాయి. ఇప్ప టి వరకు ఎటువంటి నష్టం జరగకపోయినా ఏనుగుల సంచారంతో సవరబొంతు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

సారవకోట/జలుమూరు: సారవకోట మండలంలోని చోడసముద్రం, కుమ్మరిగుంట గ్రామాల్లో ఏవో ఎల్.మురళీధర్ ఆధ్వర్యంలో, అలాగే జలుమూరు మండలంలో జోనంకి, లింగాలవలస గ్రామాల్లో ఏవో విజయభాస్కరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

'దేవాది' ఉపాధ్యాయులపై ఫిర్యాదు

నరసన్నపేట: దేవాది పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులుపై సర్పంచ్ ప్రతినిధి మంతెన రాము నేతృత్వంలో గ్రామస్థులు ఎంఈవో ఉప్పాడ శాంతారావుకు ఫిర్యాదు చేశారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఇద్దరు ఉపాధ్యాయులు సక్రమంగా బోధించకపోవడంతో పాటు సమయం పాలన పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. అలాగే విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్పిస్తున్నా.. పట్టించుకోవడంలేదని వెంటనే ఉపాధ్యాయులను బదిలీ చేయాలని కోరుతూ గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గుజ్జలి లింగరాజు, మెండ సింహాచలం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

నరసన్నపేట: ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డిప్యూటీ డీఈవో డీవీ సుబ్బారావు అన్నారు. స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. కొందరు ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడాన్ని గమనించారు. సకాలంలో పాఠశాలకు రాకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ చిట్టిబాబు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాల్లో ఆక్షేపణలు తెలియజేయండి

ప్రియాగ్రహారం(పోలాకి): ఓటర్ల జాబితాల్లో ఉన్న ఆక్షేపణలను ప్రజాప్రతినిధులు తెలియజేయాలని రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు వసంతరావు, సూర్యనారాయణ తెలిపారు. ప్రియాగ్రహారంలో ఓటర్ల జాబితా చేర్పులు మార్పులపై సర్పంచ్ లావేటి కృష్ణారావు అధ్యక్షతన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ పరిధిలోని ఓటర్ల జాబితా రూపకల్పనలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో అవసరమన్నారు. సర్పంచ్ లావేటి కృష్ణ మాట్లాడుతూ తుది జాబితాను తమకు అందజేస్తే ఆక్షేపణలు తెలియచేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేఎల్ఎన్ బుక్త, మాజీ సర్పంచ్ మడ్డు అప్పయ్య, గ్రామపెద్దలు నారాయరణరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

400 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

తలసముద్రం(పోలాకి): తలసముద్రం పశువైద్య కేంద్ర పరిధిలో నాలుగు గ్రామాల్లో 400 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశామని వైద్యాధికారి యతిరాజుల హేమలత చెప్పారు. రాళ్లపాడు, కొల్లివలస గ్రామాల్లో పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తలసముద్రం పశువైద్యకేంద్రం శిథిలావస్థకు చేరుకుందని, సమీపంలో ఖాళీగా ఉన్న పాఠశాల అదనపు భవనంలోకి తరలించాలని ఆమె స్థానిక పెద్దలను ఈసందర్భంగా కోరారు.

ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావం అవసరం


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

కిల్లాం (నరసన్నపేట): ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ ఎంపీపీ శిమ్మ ఉషారాణి అన్నారు. కిల్లాం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రువ్వ బోడి రామన్న, సన్మాన గ్రహీత ధర్మాన శంకరనారాయణ, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ పాల్గొన్నారు.

బీపీఎల్ రైతులకు మొక్కల పంపిణీ

పోలాకి: ఉద్యానవన శాఖ ద్వారా మండలంలో వెలుగు సంస్థ ద్వారా పలురకాల మొక్కలను బీపీఎల్ రైతులకు పెంపకం నిమిత్తం పంపిణీ చేశామని వెలుగు ఏపీఎం బి.శ్రీనివాసబాబా తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ఇందులో కొబ్బరి 129, సపోటా 140, మామిడి 780, జామ 35, బత్తాయి 34, ఇంకా 1300 మొక్కలు రావాల్సి ఉందన్నారు. గ్రామసభ తీర్మానం ద్వారా రైతులను తొలుత గుర్తించి మొక్కలను పంపిణీ చేశామని చెప్పారు. కడియం నర్సరీ నుంచి 30మంది రైతులకు మొక్కలు సరఫరా చేశామని చెప్పారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పొట్నూరు సంతోష్‌కుమారి, సీసీ శాంతి, స్వరాజ్యలక్ష్మి, పార్వతి తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా గణేశుని నిమజ్జనాలు

జలుమూరు: మండలంలో మంగళవారం గణేశుని నిమజ్జనాలు ఘనంగా జరిపించారు. మండలం గంగాధరపేట, అబ్బాయిపేట, పంగవానిపేట, చిన్నదూగాం, రాణ తదితర గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.

విస్తారంగా వర్షాలు..

● పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు

● లోతట్టు ప్రాంతాలు జలమయం


కొమనాపల్లివద్ద వంశధారనది నీటిప్రవాహాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు

నరసన్నపేట: రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పట్టణంలో గొట్లిపల్లి వెళ్లే మార్గంలో కాలువ గట్టుపై కొందరు ఆక్రమణదారులు నిర్మాణాలు చేపట్టడంతో మారుతీనగర్, విజయలక్ష్మీనగర్‌లు వరదనీటిలో చిక్కుకున్నాయి. గొట్టిపల్లి బ్రిడ్జి వద్ద మోకాళ్లు వరకు వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో బాలసీమ, బసివలస తదితర గ్రామాల నుంచి పట్టణం వచ్చేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చిక్కావలస, జమ్ము, మామిడివలస, రెల్లివలస, పారశెల్లి తదితర గ్రామాల్లో తంపర భుములు జలమయం అయ్యాయి. మండలంలో 2,398 ఎకరాల్లో వరి పంటలో నీటిలో మునిగాయి. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో చెట్లు నేలకొరిగాయి. అలాగే వరదనీరు చేరడంతో సిబ్బంది కార్యాలయానికి వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు.

జలుమూరు: మండలంలో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు పడడంతో కాలువలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. వారం రోజులు క్రితం నీరులేక వెలవెలబోయిన చెరువులు విస్తారంగా పడిన వర్షాలతో కళకళ లాడుతున్నాయి. తాళ్లవలస, కూర్మనాథపురం, యలమంచిలి లోతట్టు వరి పొలాలు నీటమునిగాయి. ఉన్న వర్షంనీరు వృథా కాకుండా చెరువుల్లోను వాగుల్లోను నిల్వ ఉంచుకోడానికి రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు.

కూలిన గోడలు..

సారవకోట: వర్షాలకు మండలంలోని ఐదిళ్ల గోడలు పాక్షికంగా కూలాయని తహసీల్దారు జామి ఈశ్వరమ్మ తెలిపారు. బైదలాపురంలో ఒకటి, ధర్మలక్ష్మీపురంలో ఒకటి, చిన్నకిట్టాలపాడులో రెండు, చోడసముద్రంలో ఒకటి ఇళ్ళ గోడలు పాక్షికంగా కూలాయని తమకు వీఆర్వోల ద్వారా నివేదికలు వచ్చాయని చెప్పారు.

అధికారుల పరిశీలన..

జలుమూరు: కొమనాపల్లివద్ద వంశధారనది ప్రవాహాన్ని మండల ప్రత్యేకాధికారి, డీఈవో ఎ.ప్రభాకరరావు మంగళవారం పరిశీలించారు. అలాగే నదీతీరప్రాంత గ్రామాలను అప్రమత్తంచేసి వీఆర్వోలను ఆయాగ్రామాల్లో రాత్రి సమయంలో బస చేయాలని తహసీల్దారు కె.ప్రవల్లికప్రియను ఆదేశించారు. ప్రస్తుతం వంశధారనదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశమున్నందున నదీతార గ్రామాల ప్రజలను అప్రమత్తంచేసి పరిస్థితులను సమీక్షించాలని డీఈవో తెలిపారు.

సారవకోట: మండలంలోని గోపాలపురం చిన్నవీధిలో నిల్వ ఉన్న వర్షపు నీటిని డీపీవో కోటేశ్వరరావు పరిశీలించారు. ఇంజను సహాయంతో నీటిని బయటకు తోడించారు. ఈయనతో ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

మాతృ భాషను రక్షించుకుందాం


శాంతారావును సన్మానిస్తున్న డీఈవో ప్రభాకరరావు

జలుమూరు: మాతృ భాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు స్పష్టం చేశారు. మాతృ భాష దినోత్సవం సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తెలుగు అధ్యాపకుడు వేమకోటి శాంతారావును మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాషను రక్షించుకుంటే మన సంస్కృతిని రక్షించుకున్నట్లేనని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఎంఈవో బి.మాధవరావు, డెప్యూటీ తహసీల్దారు నారాయణరావు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, సామాజికవేత్త పంచిరెడ్డి రామచంద్రరావు, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

పోలాకి: తెలుగు భాషాభివృద్ధికి మనమంతా పాటుపడదామని జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల కమిటీ అధ్యక్షుడు మెట్ట జనార్దనరావు అన్నారు. మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాషలో దస్తూరి బాగా రాసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నర్సాపురం విజ్ఞాన భారతి పాఠశాల అధిపతి హనుమంతు వెంకటరమణమూర్తి పాల్గొన్నారు. గంగివలస కేజీబీవీలో, ప్రియాగ్రహారం, దీర్ఘాశి, కోడూరు, అంపలాం, ఈదులవలస, మబగాం, పోలా కి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.



ప్రసంగిస్తున్న జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల కమిటీ అధ్యక్షుడు, విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచస్థాయిలో చాటేందుకు ప్రతి విద్యార్థి కంకణం కట్టుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు అధ్యాపకుడు ఎం.రవికుమార్ అన్నారు. మాతృ భాషాదినోత్సవం సందర్భంగా జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. వ్యాచరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు మత్స నిరంజన్, గొండు రంగారావు, ప్రిన్సిపాల్ చింతు కృష్ణారావు, ఏవో అప్పారావు, రుగడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పద్మావతి డిగ్రీ కళాశాల, శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో మాతృభాషా దినోత్సవాలను నిర్వహించారు. సత్యవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే భగవద్గీత పఠనం, తెలుగు భాష గొప్పతనంపై లఘు నాటిక ప్రదర్శించారు.

సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు


మాట్లాడుతున్న డీపీవో కోటేశ్వరరావు

సారవకోట: మండల స్థాయి అధికారుల సమావేశానికి హాజరుకాని అధికారులను గుర్తించి కలెక్టర్‌కు నివేదించాలని డీపీవో బి.కోటేశ్వరరావు ఎంపీడీవో ఎం.ఈశ్వరరావుకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది అధికారులు మాత్రమే హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తున్నందున మండలంలో జరిగే విషయాలు ఎప్పటికప్పుటు జిల్లా అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, ఏవో ఎల్.మురళీధర్, ఎంఈవో మడ్డు వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏపీవో శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీషాపును తొలగించండి

చల్లవానిపేట (జలుమూరు): మండలంలోని చల్లవానిపేటలో ఇందిరానగర్ కోలనీకి దగ్గరగా ఏర్పాటు చేసిన బ్రాందీషాపును వెంటనే తొలగించాలని ఎంపీటీసీ సభ్యురాలు పాగోటి రోహిణి, వైసీపీ నాయకులు పాగోటి రాజప్పలనాయుడు, పొన్నాన విజయకుమార్, వార్డు మెంబరు పిచ్చుక శంకరరావు డిమాండు చేశారు. రెండు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు షిరిడీసాయి ఆలయానికి దగ్గరలో బ్రాందీషాపు ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని వారు వాపోయారు. బ్రాందీషాపును తొలగించి వేరేచోటుకు తరలించకపోతే సంబంధిత కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ఆదర్శ పంచాయతీగా ఎంపికచేసిన చల్లవానిపేటలో అంతా చెత్తే దర్శనమిస్తుందని వారు వాపోయారు. రోడ్డు పక్కనే చెత్త పోగవుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పూజలు

నరసన్నపేట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కొత్తవీధి వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 28న బుక్‌చేసిన వారికి, ఈనెల 27న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు బుధవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి	ఆనందో బ్రహ్మ
రాజేశ్వరి	వివేకం
శ్రీవెంకటేశ్వర	జయ జానకి నాయక

ఘనంగా లక్ష బిళ్వార్చన

వీరఘట్టం: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక కూరాకుల వీధిలో లక్ష బిళ్వార్చన ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వీఎల్‌ఎన్ శర్మయాజి ఆధ్వర్యంలో సుమారు 100 మంది దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణా సేవా సంఘం నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జామి అనూరాధ, లక్ష్మీనారాయణ, సేవాసంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఇసుక మేటలు.. కోతకు గురైన రోడ్లు

నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లో చెరువులకు గండ్లు పడడంతో పాటు రోడ్లు కోతకు గురయ్యాయి. పలు చోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది..

వీరఘట్టం: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. బొడ్డగెడ్డ ఉధృతి ఎక్కువవడంతో సంధి మానుగూడ, ఇలిసిపురం గ్రామాల మధ్య పొలాల్లోకి వరద నీరు ప్రవేశించింది. దీనివల్ల సుమారు 20 ఎకరాల మేర ఇసుక మేటలు వేసి పంటలకు నష్టం వాటిల్లింది. పువ్వల బలరాం, కొండగొర్రి సంగమేశ్, పువ్వల జోగులు, ఆరిక అబ్బాయి, సంగమేశం, సింహాచలం తదితరులకు చెందిన పంట భూముల్లో ఇసుక మేటలు వేయడంతో వారు ఆందోళనకు గురయ్యారు.





వీరఘట్టం మండలంలో పొలాల్లో వేసిన ఇసుక మేటలు, ఇలిసిపురం వద్ద కోతకు గురైన రహదారి

చెక్‌డ్యామ్‌కు గండి

తలవరంలో భారీ వర్షాలకు కూరగాయల చెరువు వద్ద చెక్‌డ్యామ్ గోడ కూలి గండిపడింది. దీనివల్ల చెరువులోని నీరు వృథాగా పోయింది. అలాగే హుస్సేనుపురం పంచాయతీ పరిధి ఇలిసిపురం, నీలంపేట గ్రామాల మధ్య రహదారి కోతకు గురైంది. ఈ వర్షాలు మరో రెండు రోజులు కొనసాగితే రహ దారి మరింత ఛిద్రమై రెండు గ్రామాల మధ్య రాక పోకలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని గిరి జనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంచ గ్రామంలో ఇల్లం నాయుడు చెరువుకు భారీ గండి పడింది. గండి ప్రభావంతో పంట పొలాల్లోకి వరద నీరు చేరి ఆయకట్టు రైతులకు ఇబ్బందులకు గురిచేసింది. వరదనీరు అవలంగి వైపు వెళ్లడంతో రోడ్డు కోతకు గురైంది.

నేలకొరిగిన చెట్టు

సీతంపేట రూరల్: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు జొనగ ప్రధాన రహదారిపై భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో పది గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పాలకొండ నుంచి జొనగ వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సును రద్దు చేశారు. భారీ చింత చెట్టు కావడంతో తొలగించే ప్రయత్నం చేసినా చెట్టును తీయలేకపోయారు. దీంతో చీపరగూడ, జొనగ, ఈసరగూడ, పెద్దగూడ గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు.

కోతకు గురైన రహదారి

పాలకొండ టౌన్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలకొండ-పార్వతీపురం ప్రధాన రహదారి కోతకు గురైంది. ఏజెన్సీలో కురిసిన భారీ వర్షాలకు రావాడగెడ్డ, ఓనిగెడ్డ, జంపరకోట గెడ్డలు వీపీరాజుపేట కూడలి నుంచి తంపటాపల్లి సమీపంలో ప్రధాన రహదారి మీదుగా ప్రవహించాయి. ఈ ఉధృతికి రహదారికి ఇరువైపులా ఉన్న బెర్మ్‌లు కోతకు గురయ్యాయి. తంపటాపల్లి, రాజుపేట కూడలి మధ్య మూడు చోట్ల వరద నీటితో ఈ రహదారులు దెబ్బతిన్నాయి.



పాలకొండ-పార్వతీపురం మార్గంలో కోతకు గురైన రోడ్డు బెర్మ్



సీతంపేట రూరల్: జొనగ ప్రధాన రహదారిపై నేలకొరిగిన చెట్టు



తలవరంలో కూలిన చెక్‌డ్యామ్ గోడ



ఇల్లంనాయుడు చెరువుకు పడిన గండి

విద్యార్థులకు షూలు పంపిణీ

గోపాలపురం (పాలకొండ రూరల్): గోపాలపురం, ఇందిరానగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సమకూర్చిన షూలను ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీఎంఆర్ సంస్థ సభ్యులు వాసుదేవరావు, జనార్దనరావు, హెచ్‌ఎంలు నాగేశ్వరరావు, మురళీకృష్ణ పాల్గొన్నారు.



షూలు అందిస్తున్న ఎంఈవో

విద్యార్థులకు స్టీలు ప్లేట్లు...

పట్టణంలోని పెదకాపువీధి ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ హెచ్‌ఎం గార దుర్గారావు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. మంగళవారం 150 మందికి విద్యార్థులకు వీటిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జామి రవి, ఉపాధ్యాయులు విజయ కుమారి, భ్రమరాంబ, గౌరీశ్వరి, విజయ లక్ష్మి, వంజరాపు వెంకటరమణ, ఎస్వీరమణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా పంటల నమోదు

పాలకొండ టౌన్: డివిజన్ పరిధిలో రైతులు వేసిన పంటల నమోదును సమగ్రంగా చేపట్టాలని జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీవో) శివరామ్‌నాయకర్ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం డీఎస్‌వో, ఏఎస్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు ఏ మేరకు పంటలు దెబ్బతిన్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేయాలని సూచించారు. డివిజన్‌లో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ సూపర్‌వైజర్‌లు, ఏఎస్‌వోలను నియమించాలని డీఎస్‌వో లిల్లీపుష్ప నాథానికి సూచించారు. ప్రధానమంత్రి ఫసలీ బీమా యోజన పథకం కింద చేపట్టాల్సిన సర్వే పక్కాగా చేపట్టాలని కోరారు. ఆయనతో పాటు ఏడీఏ కృష్ణారావు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీవో

తగ్గిన వరద ఉధృతి

వీరఘట్టం: మూడు రోజులుగా మండలంలో పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు, కొండవాగుల్లో మంగళవారం వరద నీరు పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ప్రజలతోపాటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కుంబిడి ఇచ్ఛాపురంలో ఇసుక మేటలు వేసిన పొలాలను మండల ప్రత్యేకాధికారి వైవీ శ్యామ్‌కుమార్, తహసీల్దార్ ఎంవీరమణ పరిశీలించి అక్కడ గిరిజనులతో నష్టాలపై ఆరా తీశారు.

బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు

చిన మంగళాపురం (పాలకొండ రూరల్): చినమంగళాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన తొమ్మిది మంది ఉపాధ్యాయులను మంగళవారం హెచ్‌ఎం సీ.హెచ్ ప్రతాపరుద్రరావు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిమిడి కాశింనాయుడు, బంకి లక్ష్మణమూర్తి, విద్యాకమిటీ ఛైర్మన్ ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవాలు

కొత్త పనుకువలస (సీతంపేట): చవతి సంబరాల్లో భాగంగా మంగళవారం వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించా రు. కొత్త పనుకువలస, సీతంపేట, గొయిది, దేవనాపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. మండపాల వద్ద అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో ఇంటి జగన్నాథరావు, నిమ్మక జంగం, దుర్గారావు, పెంటయ్య, ప్రసాద్, రామారావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపనుకువలసలో అన్నదానం

బాధిత రైతులను ఆదుకోండి

పాలకొండ టౌన్: భారీ వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలోనే ఖరీఫ్ పంటను నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ఇప్పటి వరకు పంట నిమిత్తం ఖర్చు చేసిన మొత్తాన్ని అందించాలన్నారు. ఆయనతోపాటు రైతులు ఉన్నారు.



పాడైన పంటను పరిశీలిస్తున్న రైతు నాయకులు

వ్యావహారిక భాషా వ్యాప్తికి 'గిడుగు' సేవలు

● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పాలకొండ రూరల్: వ్యావహారిక భాషా పరిరక్షణకు, వ్యాప్తికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు శ్లాఘనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం గిడుగు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పెదకాపువీధి జడ్పీ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాతృభాషా పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పాఠశాల స్థాయి నుంచే తెలుగుకు ప్రాధాన్యం కల్పించిననాడు 'గిడుగు' ఆశయం నెరవేరు తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జె.రవి, ఉపాధ్యాయులు ఎంవీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బౌరోతు శంకరరావు, చిన్నాల అచ్యుతరావు, కె.జనార్దనరావు, గొర్లె గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారావు అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాప కులు డి.సత్యప్రసాద్, నీలంనాయుడు, బి.ప్రసాదరావు, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు. తంపటాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం బూసినాయుడు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కవితలు, గేయాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దననాయుడు, కేఆర్ జయరావు, ఎ.చిన్నారావు, బి.సురేంద్ర నారాయణ, గొర్లె మురళీకృష్ణ పాల్గొన్నారు.



పాలకొండలో మాట్లాడుతున్న వక్తలు

వీరఘట్టం: మాతృభాషను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వారాడ జనార్దన నాయుడు అన్నారు. మంగళవారం కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ భాషల్లో పేరుపొందిన భారతీయ భాషల్లో మూడవదైన తెలుగుభాషను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.రామయ్య ఎన్.అశోక్‌కుమార్, పి.మల్లేశ్వరరావు, బి.రమణమూర్తి పాల్గొన్నారు.



వీరఘట్టంలో జ్యోతి వెలిగిస్తున్న ప్రిన్సిపాల్

సినిమాలు

పాలకొండ

శ్రీరామ- నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం

బీఎంఆర్- జయ జానకి నాయక

'మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి'

ఎల్.ఎన్.పేట: వచ్చే నెల ఒకటిన విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటప్పలనాయుడు, సుధాకర్ కోరారు. మంగళవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రభుత్వ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

అలరించిన అష్టావధానం



ఆసక్తిదాయకంగా సాగిన అష్టావధానం

పాతపట్నం: గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక బీహెచ్‌పీ కళ్యాణ మండపంలో మహేంద్ర విద్యా సంస్థల సారథ్యంలో నిర్వహించిన అష్టావధానం తెలుగు సాహితీ ప్రియుల దాహార్తి తీర్చింది. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంధ్రోపన్యాసకుడు మరడాన శ్రీనివాసరావు అవధాని ఆద్యంతం అలరింపజేస్తూ అందరినీ ఆహ్లాదపరిచారు. ప్రముఖ కవి, విశ్రాంత తెలుగుపండితుడు పైడి హరినాథరావు సమన్వయకర్తగా వ్యవహరించగా సమస్యను సనపల నారాయణమూర్తి, దత్తపదిని పండి ఢిల్లేశ్వరరావు, నిషిద్ధాక్షరిని పి.చంద్రభూషణం, అప్రస్తుత ప్రసంగం భాస్కరభట్ల శ్రీరామమూర్తి, పురాణపఠనం బి.అయ్యబాబు, ఆశువు బందన శ్రీనివాసరావు, వర్ణన మహేంద్రాడ సింహాదలాచార్యులు, శబ్దగణనంను డి.జనార్దనరావు అందించారు. అనంతరం అవధాని శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

'వ్యాయామం విద్యలో భాగం కావాలి'



సింహబలుడును సన్మానిస్తున్న దృశ్యం

పాతపట్నం: వ్యాయామం విద్యలో భాగం కావాలని ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థ అధినేత జి.రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో మాట్లాడారు. ఏ విద్యార్థికైనా ఎక్కువ కాలం గుర్తిండేది వ్యాయామ ఉపాధ్యాయుడేనన్నారు. ఈ సందర్భగా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు దంత సింహబలుడును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు నల్లి సుజాత, మండల విద్యాశాఖాధికారి బి.సింహాచలం, జి.లుట్టబాబు, దంత అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.15,500 పలికిన గణనాథుని లడ్డు

మల్లికార్జునపురం(ఎల్.ఎన్.పేట): వినాయక నవరాత్రుల్లో భాగంగా మల్లికార్జునపురంలో వినాయకుడి లడ్డూ రూ.15,500 పలికింది. సుమారు రెండు కిలోల బరువున్న ఈ లడ్డూను సోమవారం రాత్రి వేలం వేయగా గ్రామానికి చెందిన జెన్ని సోమేశ్వరరావు పాడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశ్వరరావు, బి.మల్లేశ్వరరావు, మధు, జగదీశ్వరరావు, తేజేశ్వరరావు, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



లడ్డూతో సోమేశ్వరరావు

జీసీసీ డిపో పరిశీలన

మెట్టూరు(కొత్తూరు): స్థానిక జీసీసీ డిపోను మేనేజర్ పుష్పనాథం మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులకు డిపోలో ఉన్న స్టాక్‌ను పరిశీలించి సరిపోయిందీ లేనిదీ ఆరా తీశారు. లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సకాలంలో అందించాలని సేల్స్‌మ్యాన్ రాంబాబుకు సూచించారు.



రికార్డులు పరిశీలిస్తున్న జీసీసీ మేనేజర్

భయం గుప్పెట్లో నదీతీర గ్రామాలు



ఎల్.ఎన్.పేట: దబ్బపాడులో నీట మునిగిన పొలాలు



పాతపట్నం: గండిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కలమట



హిరమండలం: పొలాలను పరిశీలిస్తున్న ఏవో

ఎల్.ఎన్.పేట: వంశధార నదికి భారీగా వరద నీరు చేరుతుండడంతో నదీ తీర గ్రామాలైన ఎల్.ఎన్.పేట, బసవరాజుపేట, మిరియాపల్లి, వాడవలస, దబ్బపాడుతోపాటు లోతట్టు గ్రామాలైన తురకపేట, ధనుకువాడ, చిట్టిమండలం, కోవిలాం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నదికి కరకట్టలు లేకపోవడంతో గట్లకు ఎప్పుడు గండ్లు పడతాయోనని భయపడుతున్నారు. నదీ ప్రవాహం మరింత పెరిగితే పంట తుడుచుపెట్టుకుపోతుందని రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కాలువలు పొంగిపొర్లుతుండడంతో చాలా గ్రామాల్లో పొలాలు నీట మునిగాయి. మరో 24 గంటలు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఏడాదికి ఒకసారి పండించే వరి పంట దెబ్బతింటే ఆర్థికంగా చితికిపోతామని రైతులు అంటున్నారు.

తగ్గిన నీటి ఉధృతి

పాతపట్నం: మండలంలో వరద ఉధృతి కాస్త తగ్గింది. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో వరి నాట్లు నీటిలోనే మునిగి ఉన్నాయి. సీది గ్రామానికి చేరువలోని గుమ్మగెడ్డ వంతెనపై నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో రాకపోకలు యథావిధిగా సాగాయి. అయితే రోడ్డు కోతకు గురైంది. తామర, తీమర, పాశిగంగుపేట గ్రామాల్లో పొలాలు నీటిలోనే ఉన్నాయి. మాకివలసకి ఆనుకొని ఉన్న ఊరచెరువు కల్వర్ట్ కోతకు గురవడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. చాకిపల్లి పెద్దచెరువులోని చేప పిల్లలు కొట్టుకుపోయినట్లు పెంపకందారులు తెలిపారు. జగ్గిల బొంతుకి చెందిన గొండేలకాయ చెరువు నీరు పొంగి ప్రవహించటంతో దానికి సమీపంలోని కల్వర్టు పక్క భాగానికి గండి పడడంతో నీరు పొలాల్లోకి చేరింది. చాకిపల్లి, ఏఎస్‌కవిటి మీదుగా పరాకిమిడి వెళ్లే బీటీ రోడ్డు కొండ నీటి తాకిడికి ఛిద్రమైంది. దీంతో వాహనచోదకులు ఇక్కట్లు పడుతున్నారు. ఇదిలా ఉండగా వరద తాకిడి గ్రామాల్లో ఎమ్మెల్యే కలమట పర్యటించారు. లాబరకు చేరువలోని పొగడవిల్లిగెడ్డ, కోనేరుచెరువు గండ్లను పరిశీలించారు. సర్పంచ్ చీకటి పద్మరాజు, గ్రామస్థులతో మాట్లాడారు. తక్షణం గండ్లను పూడ్చే పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. లాబర గ్రామం నుంచి శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డు పనులు చేపట్టాలని ఎంపీడీవో బి.చిన్నమ్మడును ఆదేశించారు. కొండనీరు దిగిపోకుండా రక్షణ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గుమ్మగెడ్డను పరిశీలించి ఛిద్రమైన ఆర్‌అండ్‌బీ రోడ్డును వెంటనే బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట టీడీపీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పైల లక్ష్మయ్య, శివాల చిన్నయ్య, సర్పంచ్‌లు దువ్వారి ఉదయ్‌భాస్కర్, సీమ రామకృష్ణ, డోల వెంకటరావు, ఇప్పిలి రాజా, రేగేటి రమణ, తదితరులు ఉన్నారు.



కొత్తూరు: నీలకంఠాపురం వద్ద రహదారికి పడిన గండి

1160 ఎకరాల వరిపంట ముంపు

హిరమండలం: మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు 1160 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు వ్యవసాయాధికారి గాయత్రి చెప్పారు. నీట మునిగిన పంటను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల్లో నీరు తగ్గాక ఎకరాకు 10 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వేయాలని సూచించారు.

చెరువు వద్ద ప్రధాన రహదారికి గండి

నీలకంఠాపురం(కొత్తూరు): నీలకంఠాపురం వద్ద చెరువు వద్ద ప్రధాన రహదారికి గండిపడటంతో దాశరథిపురం, కాశీపురం గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులో నీరు ఎక్కువగా ప్రవహించడంతో చెరువు కోరుకుపోయి రహదారికి గండిపడింది. స్థానికులు ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా రాకపోకలకు ఏర్పాట్లు చేశారు. అధికారులు స్పందించి గండిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

'వరద బాధితులను ఆదుకుంటాం'



గోకర్ణపురంలో వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే కలమట

మెళియాపుట్టి: వరద బాధితులను ఆదుకుంటామని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి హామీఇచ్చారు. గోకర్ణపురం, శేఖరాపురం, సుర్జిని, కుడ్డబ గ్రామాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. సుర్జినిలో ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్ల లోపం వల్లే రోడ్డు కొట్టుకుపోయిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. గోకర్ణపురం, శేఖరాపురం గ్రామాలకు శాశ్వతంగా వంతెనలు ఏర్పాటు చేస్తామన్నారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే గ్రామానికి రాకపోకలు సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ గండ్లు పడ్డాయో తెలుసుకుని అక్కడ ఏంచేయాలో తెలుసుకోవాలన్నారు. ఆయన వెంట అనపాన రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు జయరాం, మాల్తి జయరాం, శ్రీనివాసరావు, గోక మోహనరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బసవ భాస్కరరెడ్డి, బి.దినకరరావు, తహసీల్దార్ జె.చలమయ్య, ఆర్‌అండ్‌బీ జేఈ జగదీశ్వరరావు, కదంబాల పైడిరాజు, లుకలాపు భాస్కరరావు, గంట ఢిల్లీరావు తదితరులు ఉన్నారు.

'బాధిత రైతులను ఆదుకోవాలి'

మెళియాపుట్టి: భారీ వర్షాలకు రైతులు నష్టపోయారని, వీరిని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణరావు అధికారులను కోరారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బగడసాగరం నీరు పోటెత్తడంతో 150 ఎకరాలు ముంపునకు గురయ్యిందని తెలిపారు. దీనిపై తహసీల్దార్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పరిశీలనకు సైతం రాకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే రైతులు వరినాట్లు వేసిన దశలోనే నీరు నిల్వలు ఉండడం వలన పూర్తిగా పాడయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట ముస్లిం మైనార్టీ సంఘం నాయకుడు మదర్ సాయిబు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

కొత్తూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ త్రివిక్రమవర్మ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేసి క్రైమ్ రేటుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి సమస్యలను అడిగితెలుసుకున్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

మెళియాపుట్టి: స్థానిక రాజావీధికి చెందిన ఎం.విశ్వేశ్వరరావు మృతిచెందడంతో తల్లి మాడుగుళ్ల సావిత్రికి చంద్రన్న బీమా తక్షణ సాయంగా నగదును టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అందజేశారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

రేగిడి: కోడిశ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు మంగళవారం సన్మానించారు. కె.ఆనందరావు, ఎన్.కేశవరావు, వై. అచ్యుతరావు, కె.అనురాధలకు సర్పంచ్ నెల్లి రాజసులోచన, ఎంపీటీసీ సభ్యుడు నెల్లి పెంటన్నాయుడు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, హెచ్ఎం రవిరాజ్ దుశ్శాలువాలు కప్పి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు ఎన్.లోకనాథం, అచ్చిన్నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అతిథులు

ఉరకలెత్తుతున్న సాయన్న చానెల్

- వంద ఎకరాల ముంపు
- హొంజరాం-రామారాయపురం గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం


రామారాయపురం వద్ద ముంపులో చిక్కుకున్న పంట పొలాలు

రామారాయపురం(సంతకవిటి): రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. సాయన్న చానెల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కాలువల్లో నీరు చేరింది. వాసుదేవపట్నం వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా కనిపించింది. జావాం పగడాలమ్మ గుడి సమీపంలో కాలువ స్థాయికి మించి ప్రవహిస్తోంది. భారీ వర్షాలకు సాలిపేట, రామారాయపురం, హొంజరాం గ్రామాల మధ్య సుమారు వంద ఎకరాల్లో వరి, చెరకు పంటలతో పాటు దొండ పంట ముంపునకు గురైంది. ప్రతి ఏటా వరదల సమయంలో గాని, సాయన్న చానెల్లో స్థాయికి మించి నీరు ప్రవహించినా పొలాలు చెరువులను తలపిస్తున్నాయని, ఇంతవరకు శాశ్వత పరిష్కారం మాత్రం అధికారులు, పాలకులు చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రామారాయపురం, హొంజరాం రహదారిలో సాయన్న చానెల్ దిగువున ఉన్న ప్రధాన రహదారి కొట్టుకుపోవడంతో ఏడుడుగుల మేర రంధ్రం ఏర్పడి హొంజరాం, చిత్తారిపురం, పోడలి, గుజ్జన్నపేట, రామారాయపురం గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖండ్యాం (రేగిడి): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు తోటపల్లి, మడ్డువలస రిజర్వాయర్ల నుంచి భారీగా వరద నీటి ప్రవాహం వల్ల నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం కోరారు. మంగళవారం ఖండ్యాం, వెంకటాపురం, పుర్లి, బొడ్డవలస, తునివాడ, వెంకంపేట, తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి వరద ఉధృతి వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని తహసీల్దార్ బి.సూరమ్మకు సూచించారు. రెవెన్యూ సిబ్బంది, వీఆర్ఏలు స్థానికంగా ఉండేలా చూడాలన్నారు. లోతట్టు గ్రామాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పంట నష్టం వాటిల్లిన గ్రామాలను గుర్తించి నివేదికలు తయారుచేయాలని సూచించారు. పర్యటనలో ఆర్ఐ ప్రసాదరావు, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ ఉన్నారు.


వాసుదేవ పట్నం వద్ద ప్రవహిస్తున్న సాయన్న చానెల్

వనిత ఫ్యామిలీ కార్డుపై ప్రచారం


వనిత కార్డు పంపిణీ చేస్తున్న ఆర్టీసీ అధికారులు

సంకిలి (రేగిడి): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వనిత ఫ్యామిలీ కార్డు జారీకి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం సంకిలి, చిన్నయ్యపేట, మజ్జిరాముడుపేట, ఉంగరాడమెట్ట తదితర గ్రామాల్లో వనిత ఫ్యామిలీకార్డు పక్షోత్సవాల్లో భాగంగా పాలకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ధీరజ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. డ్రైవర్ల ఇన్స్పెక్టర్ ఎస్ఎన్‌రాజు, ఏఎస్‌నాయుడు, ఎస్ఎస్ మూర్తి ఇంటింటికి వెళ్లి వనిత కార్డు పొందేలా చర్యలు తీసుకున్నారు. పది శాతం రాయితీతో ఒకరి నుంచి ఆరుగురు లోపు ఉన్న కుటుంబ సభ్యులకు వనిత కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. బస్సులలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలకు మృతిచెందితే ఆ కుటుంబాలకు ఆసరాగా రూ.2 లక్షలు బీమా అందజేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామీణ వైద్యులకు శిక్షణపై హర్షం


మాట్లాడుతున్న బీఎస్ నాయుడు

రాజాంరూరల్: తెలుగునాడు కమ్యూనిటీ పారామెడికల్ యూనియన్ వినతి మేరకు గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బీఎస్ నాయుడు అన్నారు. మంగళవారం సురక్ష హెల్త్‌కేర్ ఆసుపత్రి ఆవరణలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.సూర్యనారాయణ, కార్యదర్శి యు.చక్రవర్తి, కోశాధికారి ఎం.రమణబాబు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

కంచరం (రాజాంరూరల్): గణేష్ ఉత్సవాల సందర్భంగా మంగళవారం గణనాథునికి ఐదోరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కంచరం అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త టంకాల పాపినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భవానీ భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. రాణావీధి, వస్త్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు నిర్వహించారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించండి

తంపటాపల్లి (పాలకొండ టౌన్): అంగన్‌వాడీకి వచ్చే చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సీడీపీవో నాగరాణి అన్నారు. మంగళవారం తంపటాపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అనుబంధ పోషకాహారం, వైవిధ్యంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ఎల్.శాంతకుమారి తదితరులున్నారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండండి

పాలకొండ టౌన్: విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సీఐ సూరినాయుడు కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ర్యాగింగ్ వంటి దుశ్చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.చంద్రమౌళి, ప్రిన్సిపాల్ పప్పల కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ సత్య ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీవోలు ప్రసాదరావు, ప్రభాకరరావుపాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన దిశగా పయనించండి

పాలకొండ రూరల్: మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పాటుపడాలని నైరెడ్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యసాయి సేవాసమితిలో ఫ్యాషన్ డిజైనింగ్, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఆర్.కిశోర్, డిజైనర్ ఉమామహేశ్వరరావు, ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం



సంతకవిటి, రేగిడిల్లో దీక్షలు చేస్తున్న వీఆర్ఏలు

సంతకవిటి: అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేవరకూ పోరాటం చేస్తూనే ఉంటామని జిల్లా వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షుడు ఎం.సీలయ్య స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిర్వహిస్తున్న రిలే దీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో అనేక ఒత్తిళ్లకు గురై విధులు నిర్వహిస్తున్నా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. జీతాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాల కోరుతూ సెప్టెంబర్‌లో చలో అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందరు వీఆర్ఏలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు శివాజీ, నారాయణరావు, దాలప్పడు తదితరులు ఉన్నారు.

4వ రోజుకు చేరిన దీక్ష

వంగర: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన వీఆర్ఏల దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘ నాయకులు రాజు, గణపతి మాట్లాడుతూ.. తెలంగాణలో వీఆర్ఏలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కరించుకుంటే సెప్టెంబర్ 4న అమరావతిలో భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నేత్రదానానికి ముందుకురండి

రాజాంఅర్బన్: నేత్రదానం చేసేందుకు మహిళలు ముందుకు రావాలని సామాజిక ఆసుపత్రి విజన్ సెంటర్ ఆప్తాలమిక్ అధికారి ఎస్.వసంతరావు కోరారు. మంగళవారం కాలెపు వీధి అంగన్‌వాడీ కేంద్రంలో అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు యు.ఉమ, టి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించండి

వంగర: విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో వై.దుర్గారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరు, గుడ్డు పంపిణీపై ఆరా తశారు. చిన్న సైజు గుడ్డు పంపిణీ చేయడంపై వంట నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులకు మంచి భోజనం అందించకుంటే బిల్లులు నిలుపుదల చేస్తామన్నారు.


గుడ్డును పరిశీలిస్తున్న ఎంఈవో

పక్కాగా 'మధ్యాహ్న' భోజన పథకం పర్యవేక్షణ

రేగిడి: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతను హెచ్ఎంలు పక్కాగా పర్యవేక్షించాలని ఎంఈవో ఎంవీ ప్రసాదరావు సూచించారు. మంగళవారం మండల రిసోర్సు కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వండి పెట్టాలని సూచించారు. సెప్టెంబర్ ఒకటి నుంచి పాఠశాలల్లో పొగ రహిత వంటలు వండే విధంగా చూడాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్వీరమణ, వైకుంఠరావు, దన్నాన రామారావు, పాలూరి రామకృష్ణ, చింతా శ్రీధర్, శ్యామసుందరరావు, యాగాటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

గరికిపాడులో వీధి లైట్ల ఏర్పాటు

గరికిపాడు(సంతకవిటి): గరికిపాడు పంచాయతీ కేంద్రంలో ఎట్టకేలకు వీధి లైట్లు ఏర్పాటు చేశారు. లైట్లు లేకపోవడంతో గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను ఈనెల 18న 'ఆంధ్రజ్యోతి'లో 'అంధకారంలో గరికిపాడు' శీర్షికతో వచ్చిన కథనానికి సర్పంచ్ యడ్ల జానకమ్మ, కార్యదర్శి సత్యనారాయణ స్పందించారు. వీధిలైట్లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ స్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

తెలుగు భాష పరిరక్షణకు కృషి

సిరిపురం(సంతకవిటి): తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిరిపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మన్మథరావు అన్నారు. వ్యవహారిక భాషోద్యమకర్త గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్యులకు అర్థమయ్యేరీతిలో భాషను వ్యావహారికంలోకి తీసుకువచ్చిన మహనీయుడు గిడుగు అని అన్నారు. తెలుగుభాషలో ఉన్న నిండుదనం మరే ఇతర భాషలోను లేదని, మాతృభాష తెలుగు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమన్నారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగు పండితుడు గోపాలరావు, గౌరునాయుడు, సన్నిబాబు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గుళ్లసీతారాంపురం ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం విజయకుమారి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొత్స జానకీరావు, డోల కృష్ణారావు పాల్గొన్నారు.




రాజాం, వంగరల్లో 'గిడుగు' పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



రాజాంఅర్బన్: తెలుగుతల్లి వేషధారణలో శ్రీ చైతన్య విద్యార్థినులు

రాజాంరూరల్/అర్బన్: తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాలను స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. రాష్ట్రీయ ఉత్తమ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు తెంటు రామజోగినాయుడు దంపతులను కరస్పాండెంట్ గట్టి పాపారావు సన్మానించారు. ఈ సందర్భంగా రామజోగినాయుడు మాట్లాడుతూ.. క్రీడల వల్ల పిల్లల్లో శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. తెలుగుభాషా పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో గట్టి పద్మావతి, హెచ్‌ఎం గంటా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. జీసీఎస్‌ఆర్ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కేవీపీ నాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాషాభివృద్ధికి గిడుగు ఎనలేని సేవ చేశారన్నారు. అలాగే ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించి క్రీడల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు. విశ్వభారతి పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి హెచ్‌ఎం కిమిడి సంగనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ.. రామ్మూర్తి పంతులు సామాన్యులు తెలుగు భాష గొప్పదనం తెలిసే విధంగా పాటుపడ్డారన్నారు. విద్యార్థులు వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు వేసిన తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి, గురజాడ, నన్నయ్య, శ్రీశ్రీ తదితర తెలుగు కవుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రెడ్డి శివరామ్‌నాయుడు మాట్లాడుతూ.. చైతన్య పాఠశాలలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను తెలుసుకుని అభినందించారు. తెలుగు విభాగాధిపతి డి.పోలినాయుడును సన్మానించారు. ఈకార్యక్రమంలో రీజనల్ అధికారి వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వంగర: వ్యావహారిక భాష ద్వారా గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు అజరామరమని ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు అన్నారు. మంగళవారం వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోటీల బహుమతులు అందజేశారు.




జీఎస్‌పురంలో బహుమతి ప్రదానం, మాట్లాడుతున్న హెచ్‌ఎం

తగు మోతాదులో ఎరువులు వాడండి

శ్రీహరినాయుడుపేట(సంతకవిటి): ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుకు యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువుల వాడకంలో జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి రంగారావు అన్నారు. మంగళవారం శ్రీహరినాయుడుపేటలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రెండు మీటర్లకు పొలాల్లో కాలిబాటలు వేసుకుంటే వెలుతురు, గాలి బాగా పంటకు తగిలి అధిక దిగుబడికి అవకాశం ఉంటుందన్నారు. సూక్ష్మపోషక ఎరువులు, యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు సాగర్,, శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 29 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఆనందోబ్రహ్మ

సీతారామా (ఎ.సి)- వీఐపీ-2

సీతారామా (మినీ)- వివేకం

సివిల్ సప్లై గొడౌన్ల నిర్మాణానికి చర్యలు

● **జేసీ చక్రధర్‌బాబు**

రాజాంరూరల్: రాజాం నియోజకవర్గంలో రెండు సివిల్ సప్లై గొడౌన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు జేసీ చక్రధర్‌బాబు అన్నారు. మంగళవారం రాజాం అగ్నిమాపక కేంద్రం ఎదురుగా ఉన్న రెవెన్యూ కార్యాలయ స్థలంలో సివిల్ సప్లై గొడౌన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ సరుకులు నిల్వ చేసేందుకు వేలాది రూపాయలు అద్దెలు చెల్లించాల్సి వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని రాజాం, రేగిడి మండలాల్లో సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గొడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.60 లక్షలు మంజూరు చేసిందని చెప్పారు. త్వరలో జిల్లా సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణలో గొడౌన్ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు కొన్ని సమస్యలు ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ప్రస్తుతం అనివార్య కారణాల వల్ల నిలుపుదల చేశామని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు సివిల్‌సప్లై డీఎం ఐ.రాజేశ్వరి, తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ ఎస్.రాంబాబు, ఆర్‌ఐ శ్రీకాంత్, సర్వేయర్ శంకరరావు, వీఆర్వోలు సాయి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ చక్రధర్ బాబు

'పొగిరి' కేంద్రం జిల్లాకే ఆదర్శం

● **జడ్పీ సీఈవో నగేష్**

పొగిరి(రాజాంరూరల్): పొగిరిలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) బి.నగేష్ పేర్కొన్నారు. మంగళవారం ఈ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ జడ్డు విష్ణు ఆధ్వర్యంలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. చెత్త సంపద కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో అన్ని పంచాయతీల్లోను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు ఉపాధి హామీ, మండల పరిషత్ పంచాయతీ నిధులు ఖర్చుచేశామన్నారు. సేంద్రియ ఎరువు తయారీకి వర్మీ కంపోస్టు పిట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రధాన రహదారి నుంచి చెత్త సంపద కేంద్రానికి వెళ్లేందుకు సీసీ రహదారి నిర్మాణానికి రూ.30 లక్షలు నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలోనే సంతకవిటి, రాజాం, జి.సిగడాం, రేగిడి, వీరఘట్టాం, పాలకొండ మండలాల పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు విధిగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జడ్డు ఉషారాణి, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నగేష్

న్యాయంగానే సీపీఎస్ ఉద్యోగుల పోరాటం

సిరిపురం(సంతకవిటి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన పోరాటం న్యాయమేనని సిరిపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మన్మథరావు అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ ఒకటిన నిర్వహించ తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.నారాయణప్పడు పాల్గొని సీపీఎస్ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఎస్ మండల అధ్యక్షుడు దూబ కిషోర్, నాయకులు చిన్నికృష్ణ, త్రినాథరావు, కేజీఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పేద విద్యార్థులకు వితరణ

వావిలవలస (రేగిడి) వావిలవలసలో గ్రామస్థుడు, సామాజిక కార్యకర్త పాలూరి సిద్ధార్థ ఎనిమిది మంది విద్యార్థులకు బట్టలు, స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాలు, నగదును మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన వాటిలో కొంతమేర పేద విద్యార్థులను దత్తత తీసుకొని విద్యాభ్యాసాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.



బ్యాగులు అందజేస్తున్న సిద్ధార్థ

పోలీసులపై దౌర్జన్యం చేసిన వారికి అరెస్ట్ వారెంట్

రాజాంరూరల్: నగరపంచాయతీ పరిధి కొండంపేట కూడలిలో 2007లో కానిస్టేబుల్, ఉమెన్ కానిస్టేబుళ్లపై దౌర్జన్యం చేసిన కుప్పిలి గౌరి, శీరాపు చిన్నమ్మలు, కలివరపు అన్నపూర్ణమ్మలకు సీనియర్ సివిల్ జడ్జి బి.శోభాకుమారి అరెస్ట్ వారెంట్లు జారీ చేశారని సీఐ ఎస్.శంకరరావు తెలిపారు. అప్పట్లో ఏఎస్సైగా పనిచేసిన ఈశ్వరరావు కేసు నమోదు చేశారన్నారు. ఈ మేరకు వీరికి అరెస్ట్ వారెంట్లు జారీ చేశారని ప్రస్తుతం ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్టు సీఐ చెప్పారు. వారి ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

నేడు కృషి విజ్ఞాన్ కేంద్రంలో 'సంకల్ప సే సిద్ధి'

కలెక్టరేట్:ఆమదాలవలస కృషివిజ్ఞాన్ కేంద్రంలో బుధవారం 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చిన్నంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి సూచనలు మేరకు ప్రధాని మంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. 2022 నాటికి రైతులు ఆదాయం రెట్టింపుకావాలన్న సంకల్పంతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పాల్గొంటారని తెలిపారు. వ్యవసాయ పరిశోధకులు, నిపుణులు, అధికారులు సూచనలు, సలహాలు అందిస్తారన్నారు.



సిటిజన్ చార్టర్ అమలులో కార్పొరేషన్ తాత్సారం
అపరాధ రుసుంపై ప్రజల్లో కొరవడిన అవగాహన

పౌరసేవలో జాప్యం..!

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం కార్పొరేషన్ నుంచి నిర్ణీత సమయంలో పౌరసేవలు అందించడంలో యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోంది. దీంతో పౌరసేవలకు విఘాతం కలుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ప్రజలకు సకాలంలో సేవలందించేందుకు, జవాబుదారీతనంగా ఉండేందుకు, పాలనలో పారదర్శకత కోసం ప్రభుత్వం పౌరసేవాపత్రం (సిటిజన్ చార్టర్) అమల్లోకి తీసుకొచ్చింది. సిటిజన్ చార్టర్ నిబంధనల ప్రకారం నిర్ధేశిత గడువులోగా దరఖాస్తుదారుడు కోరిన పని పూర్తిచేయాలి. అలా చేయలేకపోతే సంబంధిత వ్యక్తికి ఎందుకు చేయలేకపోతున్నామనే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి ఉంది. లేకుంటే దరఖాస్తు తిరస్కరించాల్సి ఉంది. వీటిలో ఏ ఒక్కటి జరగకున్నా.. దరఖాస్తుదారుడికి నిబంధనల మేరకు అపరాధ రుసుం చెల్లించాలనే నిబంధన సిటిజన్ చార్టర్ రూపకల్పనలో ఉంది. అయితే.. దీనిపై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల పనులు సకాలంలో చేయించుకోలేక పోతున్నారు.

కార్పొరేషన్ నుంచి అందాల్సిన సేవలివీ..

శ్రీకాకుళం కార్పొరేషన్ నుంచి పౌరసేవా పత్రం ప్రాప్తికి భవన నిర్మాణ అనుమతులు, వ్యక్తిగత కొళాయిలు, ఆక్రమణల తొలగింపు, వీధి దీపాల మరమ్మతులు, బోర్లు, పైప్‌లైన్ల మరమ్మతులు, దోమల నివారణ, పారిశుద్ధ్య పనులు తదితర సమస్యల పరిష్కారానికి నిర్ణీత సమయం చార్టర్‌లో సూచించారు. ఇందుకోసం రోజూ పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నా.. వాటిని పరిష్కరించడంలో యంత్రాంగం తాత్సారం చేస్తోంది. పౌర సేవా పత్రం అమలు చేయాలనే స్పృహ వారికి లేకుంది. ఎవరైనా ఫిర్యాదులు చేసేందుకు వస్తే బిజీగా ఉన్నామంటూ.. కార్పొరేషన్ సిబ్బంది దాట వేస్తున్నారు. అయితే.. నిర్ధేశిత సమయంలోగా సమస్యను వారు పరిష్కరించకపోతే.. వారికి అపరాధ రుసుం విధించవచ్చుననే విషయంపై దాదాపు నగరంలోని 1.30 లక్షల జనాభాలో తెలిసింది కొందరికి మాత్రమే. నగర పాలక సంస్థలో సిటిజన్ చార్టర్‌కు సంబంధించి 300 ఫిర్యాదులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇవి నిర్ధేశిత గడువు దాటినా.. ఇప్పటివరకూ అధికారులు ఏ ఒక్కరికీ రూపాయి కూడా అపరాధ రుసుం చెల్లించే పరిస్థితి లేదు.

సమర్థంగా అమలు చేస్తున్నాం..

కార్పొరేషన్‌లో సిటిజన్ చార్టర్ సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. అవకాశం మేరకు ఫిర్యాదులు పరిష్కరిస్తున్నాం. ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరముంది. ప్రజలకు జవాబుదారులుగా ఉంటున్నాం.

-నూకేశ్వరరావు
కార్పొరేషన్ సహాయ కమిషనర్



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

కాన్‌కాస్ట్ పరిశ్రమను తెరిపించండి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

శ్రీకాకుళం సిటీ: అక్రమ లేఆఫ్‌తో మూసివేసిన కాన్‌కాస్ట్ పరిశ్రమ వెంటనే తెరిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, డి.గోవిందరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఎన్జీవోహోంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అండతో కాన్‌కాస్ట్ యాజమాన్యం కార్మికచట్టాలను తుంగలోనికి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. లేఆఫ్ వల్ల 650 కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది మార్చినుంచి వేతన బకాయిలు, మరోవైపు లేఆఫ్‌తో కార్మికకుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల జిల్లాలో చక్కెర, జూట్ కర్మాగారాలు మూతపడ్డాయని...ఇప్పుడు కాన్‌కాస్ట్ పరిశ్రమ మూతపడడంతో వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. తక్షణమే మూసివేసిన పరిశ్రమలు తెరిపించాలని డిమాండ్ చేశారు. కాన్‌కాస్ట్ కార్మికుల అక్రమ లేఆఫ్‌కు వ్యతిరేకంగా ఐక్యఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. పోరాటినికి పలు కార్మికసంఘాలు ఆర్థిక సహాయం ప్రకటించాయి. అరబిందో, శ్యామ్‌పిస్టన్స్, నాగార్జున అగ్రికెం, బాటిలింగ్, టోల్‌ప్లాజా, రిమ్స్, ట్రాన్స్‌వరల్డ్ గార్నెట్, వరం పవర్‌ప్రాజెక్ట్ పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆగస్ట్ 31న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్, సెప్టెంబర్ 5 నుంచి కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపడతామని సమావేశం తీర్మానించింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.తేజేశ్వరరావు, కేవీపీఎస్ నాయకులు గణేష్, బగాది శ్రీను తదితరులు హాజరయ్యారు.

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించండి

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డిమాండ్

శ్రీకాకుళం సిటీ: నూతన పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా శాఖ మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చెపట్టింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మజ్జి మురళీబాబు, పేడాడ ప్రభాకరరావు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, జీవనభద్రతకు భరోసా ఇచ్చే పాత పెన్షన్ విధానం 2004లో రద్దుచేసిన తరువాత... రాష్ట్రంలో నియమితులైన లక్షా 70 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అన్యాయానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో వారికి ఆర్థికసాయం, సామాజిక జీవనభద్రత ఉన్న పెన్షన్ విధానాన్ని రద్దుచేయడం సరికాదన్నారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లాయంత్రాంగానికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో రాష్ట్రబాధ్యులు సీహెచ్ రామారావు, ఎస్వీ రమణమూర్తి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కరకవలస ఉమశ్రీ, రాష్ట్ర గిరిజన విభాగం కన్వీనర్ పాలక పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్న ఎస్టీయూ ప్రతినిధులు

మైనార్టీలకు 15 శాతం ఇళ్లు కేటాయించండి

శ్రీకాకుళం సిటీ: జీవో నంబర్ 2ను అనుసరించి.. 1992 పార్లమెంటు చట్టం ప్రకారం మైనార్టీలకు అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీంలో 15 శాతం ఇళ్లు కేటాయించాలని ఆల్‌ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి ఎజ్రా డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఏఐసీసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జిల్లాశాఖ అధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహం, జె.సుబ్బారావు, ఏసుపాదం, జి.సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎజ్రా

గొంటి వీధిలో..

అన్నీ సమస్యలే

చినుకుపడితే రహదారి అస్తవ్యస్తం

రాకపోకలకు తీవ్ర ఇబ్బంది

పరిష్కరించకుంటే నిరాహార దీక్ష : మహ్మద్ రఫీ

గొంటివీధి (పాతశ్రీకాకుళం)

నగరపాలక సంస్థ పరిధిలోని గొంటి వీధిలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి.ముఖ్యంగా రహదారి పరిస్థితి దారుణంగా ఉంది. చిన్నపాటి వర్షానికి గోతుల్లో వరద నీరు చేరి చెరువును తలపిస్తోంది. దీంతో అటు వైపుగా రాకపోకలు సాగించడానికి వీలులేకుండా పోతోంది. వాహన చోదకులు ప్రమాదానికి గురవుతున్నారు. వర్షం పడితే మోకాళ్లలోతులో నీరు నిలిచిపోతోందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుళాయిలో వరద నీటిలో ఉండిపోతుండడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే గాజుల వీధి పీఎల్‌ఎన్ రాజు కంటి ఆసుపత్రి నుంచి గొంటివీధి సెంటర్ వరకూ రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానికులు పలుమార్లు నగరపాలక సంస్థ అధికారులకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకపోయింది. మంగళవారం మాజీ కౌన్సిలర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వీధి యువకులు జగదీష్, కృష్ణ, రమణ, చిట్టిబాబు తదితరులు 'ఆంధ్రజ్యోతి'తో సమస్యలు ఏకరవు పెట్టారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించకుంటే నిరాహార దీక్షకు దిగుతానని మహమ్మద్ రఫీ హెచ్చరించారు.


సమస్యను విన్నవిస్తున్న వీధి యువకులు




రోడ్డు మధ్యలో వరద నీరు

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్	కమిషనర్	9849905787
నూకేశ్వరరావు	సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు	ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వేంకటేశ్వరరావు	ఇంజనీర్	9000902338
దేవకుమార్	సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్	ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు	మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి	పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

పాత శ్రీకాకుళం : గుజరాతీపేటలో ఉన్న జై త్రినాథ గ్రంథాలయంలో గ్రంథాలయ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి డి.గోవిందరావు ఆధ్వర్యంలో తెలుగుభాషా వికాసంపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. 30 మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. వ్యాసరచన, క్విజ్‌పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ముందుగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీపట్నాయక్, చిరంజీవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయ గణపతికి..

విశేష పుష్పాలంకరణ


పుష్పాలంకరణలో స్వామివారు

పాతశ్రీకాకుళం: గణపతి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం నగరంలోని విజయ గణపతి ఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం, చందనాభిషేకం నిర్వహించారు. అర్చకులు తెన్నేటి విక్రమశర్మ, పెంటా శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో 1001 లీటర్ల పాలతో అభిషేకం, చందనాభిషేకం, పుష్పాలంకరణ, అష్టోత్తర శతనామార్చనలు, గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఇప్పిలి హరనాథరావు(వీనస్ హరి), కృష్ణారావు, సత్యనారాయణ, సాయికిరణ్ తదితరులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


కొత్త బ్రిడ్జి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెరవే ప్రతినిధులు

తెలుగు వెలుగు..గిడుగు

నివాళులర్పించిన భాషాభిమానులు

పాతశ్రీకాకుళం : తెలుగు భాషకు ఎనలేని కృషి చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని..ఆయన మన జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని ఏపీటీఎఫ్ రాష్ట్ర సభ్యులు కె.భానుమూర్తి అన్నారు. మంగళవారం నగరంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏపీటీఎఫ్, జనసాహితీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'తెలుగు భాష-విద్య' చర్చాగోష్టి నిర్వహించారు. భానుమూర్తి మాట్లాడుతూ సవర భాష లిపిని రూపొందించడం ఆయన కృషిని తెలుపుతుందన్నారు. జనసాహితీ సంస్థ ప్రతినిధి పీవీస్ నాగరాజు మాట్లాడుతూ తెలుగుభాషను వ్యవహారికభాషగా మార్చేందుకు గిడుగు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ముందుగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో చావలి శ్రీనివాస్, ఎస్.శంకరరావు, నవీన్, కె.గోవిందరావు, సాయిప్రసాద్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో కొత్తబ్రిడ్జి వద్ద ఉన్న గిడుగు విగ్రహానికి మంగళవారం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెరవే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.నాగేశ్వరరావు, ఆర్‌వీ రమణమూర్తిలు మాట్లాడుతూ గిడుగు తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో దాసరెడ్డి చిరంజీవి, పి.జనార్దనరావు, ఎం.వాసుదేవరావు, గోపాలకృష్ణ, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో...


నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

శ్రీకాకుళం సిటీ: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గిడుగు జయంతి నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ గిడుగు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నిత్యవ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, విలువను తెలియజెప్పిన మహనీయుడుగా అభివర్ణించారు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడని, బహుభాషా శాస్త్రవేత్త అని, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త, హేతువాది అని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎన్‌వీ రమణమూర్తి, సిబ్బంది పి.మురళీకృష్ణ, పి.ఈశ్వరరావు, వి.యోగానంద్, వై.అమరనాథ్, పి.రామ్మోహన్, పి.భానుమతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చినుకుతో చిత్తడి..!

● అస్తవ్యస్తంగా కేఆర్ స్టేడియం
● క్రీడాకారులకు తీవ్ర అసౌకర్యం


బురదలోనే వాలీబాల్ ఆడుతున్న దృశ్యం



గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియం చిత్తడిగా మారింది. ఒకపక్క ఆధునీకరణ పనులు నిలిచిపోగా మరోపక్క భారీవర్షాలకు మైదానం పూర్తిగా పాడైంది. జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకొని కేఆర్‌స్టేడియంలో వివిధ క్రీడాపోటీలను నిర్వహించినపుడు క్రీడాకారులు ఎదుర్కొన్న కష్టాలు వర్ణణాతీతం. ఎక్కడ పడిపోతామోనన్న భయంతో ఆటపైన ఏకాగ్రత కోల్పోయిన పరిస్థితులు నెలకొన్నాయి. బాస్కెట్‌బాల్ కోర్టుప్రాంతం చెరువుమాదిరిగా తయారైంది. ఇతర మైదానాలు దమ్ము పొలాలను తలపింపచేసాయి.

(శ్రీకాకుళం సిటీ)


కాలి వద్ద ఇలా బురద రేగుతున్న దృశ్యం


నీట మునిగిన బాస్కెట్‌బాల్ కోర్టు

మైదానంలో చేరిన నీటితో విద్యార్థుల జలకాలాటలు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న సూరిబాబు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని అరసవల్లి రోడ్డులో శర్వాణీ విద్యాలయలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని మాతృభాష దినోత్సవం నిర్వహించారు. విద్యాలయం అధినేత అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఆద్యుడు గిడుగు అని కొనియాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రేఖ పాల్గొన్నారు.

● ఆదిత్యా డిగ్రీ కళాశాలలో...

అరసవల్లి జంక్షన్‌కు సమీపంలో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పద్య, కవితల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు ఉపన్యాసకుడు ఎస్.కృష్ణారావు హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ బీవీస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎస్.దీపక్‌రెడ్డి, కోఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్రాంత తెలుగు ఉపన్యాసకుడు కృష్ణారావు


పురస్కారాలు అందుకుంటున్న శ్రీకాంత్, శిష్య బృందం

రఘుపాత్రుని శ్రీకాంత్‌కు పురస్కారం

● ఆయన శిష్య బృందానికి యువనాట్య అవార్డులు


కౌండిన్య, బాలచందర్‌ల నాట్య ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్ : అంతర్జాతీయ నృత్యోత్సవంలో నగరానికి చెందిన రఘుపాత్రుని శ్రీకాంత్‌తో పాటు శిష్య బృందానికి పురస్కారాలు దక్కాయి. హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఈనెల 26 నుంచి 29 వరకూ నిర్వహించిన కార్యక్రమంలో కూచిపూడి నట్యరంగంలో విశేష కృషి చేస్తున్న శ్రీకాంత్‌కు కల్పశ్రీ నాట్యనటరాజ పురస్కారాన్ని సంస్థ డైరక్టర్ సురేంద్రబాబు, లక్ష్మీమణిలు అందించారు. శ్రీకాంత్ శిష్యులు కౌండన్య, బాలచందర్‌లకు కల్పశ్రీ యువనాట్య పురస్కారాలు అందించారు. సోమవారం రాత్రి కౌండిన్య, బాలచందర్‌ల నృత్య ప్రదర్శన ప్రముఖుల ప్రశంసలు అందుకుందని శ్రీకాంత్ 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో తెలిపారు.

తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్‌రూమ్

గార : వంశధార నదీ తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు సింహాచలం సూచించారు. భారీ వర్షాలతో వంశధారలో వరద నీరు పెరగడంతో తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. కాగా తీర గ్రామాలైన బూరవెల్లి, అంబళ్లవలస, పూసర్లపాడు, శాలిహుండం, గార, ఆరంగిపేట, శిలగాం, తాన్‌సాహేబ్‌పేట, కళింగపట్నం గ్రామాల్లో ఆందోళన నెలకొంది.


సమీక్షిస్తున్న అధికారులు


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తులు

సివిల్ కేసులకు ప్రాధాన్యమివ్వండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

శ్రీకాకుళం లీగల్: జాతీయ లోక్‌అదాలత్‌లో సివిల్ కేసుల పరిష్కారానికే ప్రాధాన్యమివ్వాలని న్యాయమూర్తులను, న్యాయవాదులను జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబ సూచించారు. బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయం, నగదు ఆదా అవుతుందన్నారు. రాజీపడదగ్గ కేసులను న్యాయమూర్తుల సమక్షంలోనే పరిష్కరిస్తున్నామని ఆమె చెప్పారు. గతనెలలో నిర్వహించిన జాతీయలోక్‌అదాలత్‌లో 840 కేసులను పరిష్కరించగా... వాటిలో 658 పెండింగ్ కేసులు, 182 ప్రిలిటిగేషన్ కేసులు ఉన్నాయన్నారు. 1805 పెట్టి కేసులను పరిష్కరించినట్టు చెప్పారు. వచ్చేనెలలో నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో 1456 కేసులను రాజీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వీటిలో 1363 పెండింగ్ కేసులు కాగా... 93 ప్రీలిటిగేషన్ కేసులన్నారు. ఇందులోని కక్షిదారులకు నోటీసులు జారీచేస్తామన్నారు. ప్రభుత్వ భూసేకరణకేసులను కూడా రాజీ చేసుకొనేందుకు కక్షిదారులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం లోక్ అదాలత్‌కు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా 1వ అదనపు న్యాయమూర్తి జి.గౌతమ్‌ప్రసాద్, జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి సుధామణి, 4వ అదననపు న్యాయమూర్తి గోపాలకృష్ణారావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి పీవీ ప్రసాదరావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు నాయుడు, పూర్వ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు, గంగు కృష్ణారావు, గేదెల వాసుదేవరావు, మామిడి క్రాంతి, రమణదయాళ్, బీవీపీ సుబ్రహ్మణ్యం, మౌళి, కె.శ్రీరామమూర్తి, పి.శాంతిస్వరూప్, నీలంనాయుడు, వై.మురళీమోహనరావు, ఏపీపీ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

గిడుగుకు ఘన నివాళులు

ఆడవరం(గార) : వ్యవహారిక భాష ఆద్యుడు గిడుగు రామ్మూర్తి పంతులని...ఆయన ఆశయానికి అనుగుణంగా తెలుగు భాషాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్థులు కావాలని హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆడవరం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం బి.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయురాలు బి.శారద తెలుగు భాషా దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ విద్యార్థులు పాల్గొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553


కాలువకు గండిపడిన దృశ్యం

సాగునీటి కాలువకు గండి

నీట మునిగిన పొలాలు

లంకపేట(గార) : భారీ వర్షాలకు లంకపేట సమీపంలో శ్రీకూర్మం సాగునీటి కాలువకు గండి పడింది. దీంతో దీపావళి, లంకపేట, తొండిపేట, గొంటి, సుంకరపాలెం పరిధిలోని పంట భూములు నీట మునిగాయి. నారాయణపురం సాగునీటి కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో... దానికి అనుబంధంగా ఉన్న శ్రీకూర్మం సాగునీటి కాలువలోకి ఒక్కసారిగా భారీగా వరద నీరు చేరింది. దీంతో లంకపేట సమీపంలో కాలువకు గండిపడింది. ఫలితంగా 1000 ఎకరాల వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు పూర్తయ్యి నెలరోజులు కూడా గడువలేదని...వరద ముంపు ఇలానే ఉంటే వరినారు కుళ్లిపోయే ప్రమాదముందని భయపడుతున్నారు. సంబంధిత అధికారులు త్వరిగతిన స్పందించి గండి పూడ్చివేయించాలని రైతులు కోరుతున్నారు.

నిధుల కేటాయింపులో వివక్ష తగదు

వైసీపీ ఎంపీటీసీ సభ్యుల ఆవేదన

శ్రీకాకుళం రూరల్ : నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష చూపుతున్నారని...ఇది ఎంతవరకు సమంజసమని వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఇప్పిలి నాగేశ్వరరావు, చల్ల రాజారావు, గేదెల చెంగలరావు ప్రశ్నించారు. సభ్యులుగా ఎన్నికై మూడేళ్లవుతున్నా కనీసం ఒక్క రూపాయి నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఎంపీపీ గొండు


నిలదీస్తున్న ఎంపీటీసీ సభ్యులు

జగన్నాథరావు అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావుశం నిర్వహించారు. వైసీపీ ఎంపీటీసీలు ఎంపీపీ వైఖరిని తప్పుపట్టారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాజీనామా చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎంపీపీ జగన్నాథరావు అటువంటిదేమీ లేదని.. మండల పరిషత్ నిధులుంటే సమాన ప్రాతిపదికన కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా పసల్ బీమా యోజనపై రైతుల్లో అవగాహన కొరవడిందని... క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని లంకాం ఎంపీటీసీ కోరారు. విద్యాశాఖ సమీక్షలో బావాజీపేటలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ యజ్జల గురుమూర్తి అన్నారు. నవనంబాడు పాఠశాలకు వంటశాల లేదని..వెంటనే నిర్మించాలని ఎంపీటీసీ సభ్యులు కోరారు. ఐసీడీఎస్ సమీక్షలో భాగంగా సీడీపీఓ చింతాడ హైమావతి మాట్లాడుతూ ఇప్పిలి, గొల్లపేట, పెద్ద గనగళ్లపేట, కల్లేపల్లి, పుక్కళ్లపేటలకు


మాట్లాడుతున్న ఎంపీపీ జగన్నాథరావు

అంగన్‌వాడీ భవనాలు మంజూరైనట్టు చెప్పారు. ప్రతి పంచాయతీకి ఒక స్వర్గధామం మంజూరైందని.. పంచాయతీ తీర్మాణం అందించాలని ఉపాధి హామీ ఏపీవో పార్వతి కోరారు. వంశధార కాలువలో పూడికతో వాకలవలస, లంకాం, లింగాలవలస, పాత్రునివలస తదితర గ్రామాలకు సాగునీరు అందడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని లంకాం ఎంపీటీసీ సభ్యులు కోరారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు గొండు అసిరప్పుడు, ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ, ఈవోపీఆర్‌డీ నిశ్చల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

శ్రీకాకుళం సిటీ: నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బుచ్చిపేట ఆదిత్యా విద్యానిలయంలో నేత్రదానం, కళ్ల ఆరోగ్యం, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, గ్లోబల్‌వార్మింగ్, వాననీటి సంరక్షణ, స్వచ్ఛభారత్, జూనియర్ రెడ్‌క్రాస్ నమోదుపై అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు అవగాహన కల్పించారు.కరస్పాండెంట్ సీహెచ్ రాము, ప్రిన్సిపాల్ బి.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, రెడ్‌క్రాస్ సిబ్బంది సీహెచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

ఉన్నత మహిళలను స్ఫూర్తిగా తీసుకోండి

కె.మత్స్యలేశం(గార) : మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని...వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు గాయత్రీ బీఈడీ కాలేజీ ప్రొఫెసర్ బి.శోభ సూచించారు. శ్రీబుద్ధా స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. చదువులో ఏకాగ్రత అవసరమన్నారు. ఇష్టమైన రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి సదస్సులు ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎర్రన్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

తెలుగు మాట్లాడేలా ప్రోత్సహించండి

శ్రీకాకుళం రూరల్ : ఇంట్లో తెలుగు మాట్లాడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఏయూ విశ్రాంత అధ్యాపకులు కె.తమ్మారెడ్డి పిలుపునిచ్చారు. గాయత్రీ కాలేజీలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, సంస్థ అధినేత జీవీ స్వామినాయుడు, ఎ. గోపాలరావు, తెలుగు విభాగాధిపతులు బి.గౌరీశంకర్, ఐక్యూ సమన్వయకర్త శ్రీనివాసబాబు, మధుసూధనరావు, అప్పలనాయుడు, ఫణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేటలో..

కలెక్టరేట్: శ్రీకాకుళం రూరల్ మండలం ఖాజీపేట ప్రాథమిక పాఠశాలలో గిడుకు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్ గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను గుర్తింపుకు తీసుకువచ్చిన రామ్మూర్తి పంతులకే దక్కుతుందన్నారు. తెలుగు భాషపై ఎంతో పట్టుసాధించి దేశంలో ఉన్నత స్థానం పొందారని గుర్తుచేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుమతి, ఎంపీటీసీ సభ్యులు బి.బాబూరావు, హెచ్‌ఎం జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డీపీఆర్వో

మత్స్యకార కుటుంబానికి నేతల పరామర్శ

పిట్టవానిపేట(సంతబొమ్మాళి): ఇరాక్‌లో మృతిచెందిన పిట్టవానిపేట గ్రామానికి చెందిన తూల కాశీరావు కుటుంబ సభ్యులను మండల ఉపాధ్యక్షుడు సూరాడ భీమారావు, మాజీ ఎంపీపీ చిదపాన ధర్మార్జునరెడ్డి, సర్పంచ్ శ్రీరంగం రాజు మంగళవారం పరామర్శించారు. తన భర్త మృతదేహాన్ని గ్రామానికి తెప్పించాలని కాశీరావు భార్య వారికి విజ్ఞప్తి చేసింది. దీనిపై వారు స్పందిస్తూ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఇప్పటికే విదేశాంగ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారని చెప్పారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



పాపారావును సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సంతబొమ్మాళి: మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన పలువుర్ని మంగళవారం సన్మానించారు. డీజీపురం ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన పాపారావును యూటీఎఫ్ మండల శాఖ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.కామేశ్వరరావు, పిలక ధనుంజయ్‌కుమార్, సామ సంజీవరావు, బాడాన రాజు పాల్గొన్నారు. అలాగే యామలపేటలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ సీతానగరం వెళ్లిన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావును సన్మానించారు. సంతబొమ్మాళిలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఆర్.రాజేంద్రప్రసాద్, ఎం.గోవిందరాజులు, కె.వి.రమణమూర్తి, హైస్కూల్ హెచ్‌ఎం పైడపునాయుడును విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సత్కరించారు.

అన్నదాతను ఆదుకోండి



పొలాలను పరిశీలిస్తున్న వైసీపీ నాయకులు

నందిగాం: నందిగాం సీతసాగరం దిగువ నీట మునిగిన పంట పొలాలకు పరిహారం అందించి ఆదుకోవాలని టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పేడాడ తిలక్ కోరారు. మంగళవారం నీటి ముంపునకు గురైన పొలాలను జడ్పీటీసీ సభ్యులు కురమాన బాలకృష్ణారావు, యర్ర చక్రవర్తితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీతసాగరం చప్టా మరమ్మతుల పేరుతో ఎత్తు పెంచారని, రంధ్రాన్ని తగ్గించడంతో పొలాలు నీట మునిగాయన్నారు. సుమారు 120 ఎకరాలు నీట మునగడంతో రైతులు పంటలు కోల్పోయారన్నారు. అధికారుల పంట నష్టం గుర్తించి, ప్రభుత్వానికి నివేదించి రైతులకు పరిహారం అందేలా చొరవ చూపాలని కోరారు. అనంతరం రైతులతో కలిసి ఇన్‌చార్జి తహసీల్దార్ వి.లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. సమస్యను టెక్కలి ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎన్.శ్రీరామ్మూర్తి, బి.మధు, సర్పంచ్ సీహెచ్.జోగారావు, జె.జయరాం, ఎస్.బైరాగి, సురేష్, రైతులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

కొత్తపేట(కోటబొమ్మాళి): అన్ని దానాల్లో అన్నదానమే గొప్పదని తహసీల్దార్ వాన శివబ్రహ్మానంద్ అన్నారు. కొత్తపేటలో వినాయక పంచరాత్రుల సందర్భంగా మంగళవారం మూడువేల మందికి అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ ఇటువంటి దైవ కార్యక్రమాల సందర్భంగా అశ్లీల ప్రదర్శనలు మానుకొని పదిమందికి కడుపునింపే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీరు నారాయణరావు, మక్క లక్ష్మణరావు, డోకి మోహనరావు పాల్గొన్నారు.

'సస్యరక్షణతోనే అధిక దిగుబడులు'

ఆనందపురం(నందిగాం): పంటల సాగులో సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ అన్నారు. మంగళవారం ఆయన ఆనందపురం, మాదిగాపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ శాఖ అందించే సూచనలను పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించుకోగలుగుతారని చెప్పారు. ఎరువులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, విధిగా బిల్లులు పొందాలని సూచించారు.

'తెలుగు భాషపై చిన్నచూపు తగదు'



టెక్కలి ఆదర్శ పాఠశాలలో గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



సంతబొమ్మాళి: డీజీపురం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయుడు

పాతనౌపడ(టెక్కలి): తెలుగు భాషకు ప్రాధాన్యం ఇవ్వడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని, ఒక్కోసారి సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని సర్వోదయ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణా కళాశాల కరస్పాండెంట్ పేడాడ పరమేశ్వరావు అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిడుగు రామ్మూర్తి పంతులు గ్రాంధికాలపై చేసిన పోరాటం చరిత్రాత్మకమైనదన్నారు. అనంతరం డైట్ విద్యార్థులు పాతనౌపడలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రాథమిక దశలో ఆంగ్ల భోదన వద్దు... తెలుగు భాష ముద్దు, మాతృభాషను ప్రేమించు, పరభాషను గౌరవించు, గిడుగు తెలుగు భాషకు గొడుగు వంటి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డొప్ప వెంకట్రావు, రామారావు, మనోజ్‌కుమార్, దీర్ఘాసి వెంకట్రావు, కూన అప్పారావు, అజాద్, జ్యోతిలక్ష్మి, రవికుమార్, గోపి, పావని, మిశ్ర, కళ్యాణి, శ్రావణి, హైమావతి, ప్రవళ్లిక, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆదర్శ పాఠశాలలో గిడుగు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ ఎన్.సింహాచలం పూలమాల వేశారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూర్యప్రభావతి, జీవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే టెక్కలి అమ్మఒడి పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు భాష ఎంతో కమ్మనిదని డైరెక్టర్ బరాటం శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగుభాష ప్రాధాన్యంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంతకుముందు గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రావివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని ప్రధానోపాధ్యాయుడు డి.మల్లేశ్వరరావు వివరించారు. అంతకుముందు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు బి.అయ్యబాబు, దీపాకుమారి, ఉపాధ్యాయులు పద్మనాభం, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గిడుగుకు ఘన నివాళి

డీజీపురం(సంతబొమ్మాళి): గిడుగు రామ్మూర్తి జయంతిని డీజీపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ తెలుగు జాతిని, భాషా ఔన్నిత్యాన్ని ప్రపంచ దేశాలకు గిడుగు చాటిచెప్పారని అన్నారు. తెలుగు భాషాభివృద్ధికి గిడుగు చేసిన సేవలను మరువలేనివన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బి.అయ్యబాబు, పి.దీపాకుమారి పాల్గొన్నారు.

'గిడుగును ఆదర్శంగా తీసుకుందాం'

కోటబొమ్మాళి: తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులను ఆదర్శంగా తీసుకుందామని స్థానిక పీఎన్ కాలనీలోని బీసీ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబు, ఊడికిలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు లఖినేని కరుణాకర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వారు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషకు వన్నెతెచ్చిన గిడుగును మననం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అంతటి మహోన్నత వ్యక్తిని మనందరం ఆదర్శంగా తీసుకొని తెలుగుభాషాభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.

గిడుగుకు నివాళి

హరిదాసుపురం(నందిగాం): వ్యవహారిక భాష అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఎనలేనిదని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నంనాయుడు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితుడు ఆర్.నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు సాయిరాజు, శ్రీరామ్మూర్తి, శ్రీదేవి, మురళీకృష్ణ, లోకనాథం, శ్యామలరావు, శ్రీధర్, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇలాగేనా పనిచేసేది?

● సీఎఫ్‌లపై పీడీ ధ్వజం

టెక్కలిటౌన్: తోటలు, మొక్కలు నాటే కార్యక్రమంలో లక్ష్యాలను పూర్తిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని డీఆర్‌డీఏ పీడీ కూర్మారావు అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో జరిగిన టెక్కలి క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలల్లో రెండెకరాల్లో మాత్రమే మొక్కలు నాటుతారా అని సీఎఫ్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 41 ఎకరాల పండ్లతోటలు, 132 కిలోమీటర్ల రోడ్లపక్కన మొక్కలు నాటాలని లక్ష్యం విధి స్తే, 19 ఎకరాల్లో మాత్రమే పండ్ల మొక్కలు నాటడంతో పాటు 92 కిలోమీటర్లు మాత్రమే రోడ్డుపక్కన మొక్కలు నాటారని, కనీసం 50శాతం కూడా లక్ష్యం చేరుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. 855 ఎకరాల్లో పశుగ్రా స క్షేత్రాలు గుర్తించాల్సి ఉండగా, 256 ఎకరాలు మాత్ర మే గుర్తించారని, ప్రతి సీసీ లక్ష్యానికి చేరకపోతే మెమోలతో పాటు ఇంటికి పంపేస్తామని హెచ్చరించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఏపీవోలతో తరచూ మాట్లాడి ఉపాధి కూలీలతో పనులు చేయించాలన్నారు.పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ మంచు కరుణాకర్, ఏరియా కో-ఆర్డినేటర్ వైకుంఠరావు, పశువైద్యాధికారులు గురువెల్లి మన్మధరావు, ఎ.రాంకుమార్, ఏపీఎంలు ఉమారాణి, మనోరత్నం, సీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కూర్మారావు

రూ.20,600 పలికిన వినాయకుడు లడ్డూ

టెక్కలి: మండలంలోని రావివలస పంచాయతీ పరిధి దామోదరపురం గ్రామంలో సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో యడ్ల కిరణ్ రూ.20,600కు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ లడ్డూను వేలం పాటలో స్వాధీనం చేసుకోవడం సంతోషంగా ఉందని కిరణ్ తెలిపారు. ఈ ప్రసాదాన్ని గ్రామస్థులకు పంచిపెట్టారు.

ఎలక్ట్రికల్ షాప్‌లో చోరీ

టెక్కలిటౌన్: స్థానిక జడ్పీ రోడ్డులోని అంబికా ఎలక్ట్రికల్ షాపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. రూ.25 వేలు నగదు, రూ.30 వేల ఎలక్ట్రికల్ సామగ్రినికి దోచుకుపోయారని షాపు యజమాని లక్ష్మణరావు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

ఆదిత్య ప్రొఫెసర్‌కు డాక్టరేట్

కె.కొత్తూరు(టెక్కలి): కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ మల్లా జయమన్మథరావుకు ఆంధ్రా యూనివర్శిటీ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎఫిషియంట్ అల్గారిథమ్స్ ఫర్ ఇంపల్స్ నోయిస్ రిమూవల్ ఇన్ రిమోట్ సెన్సింగ్ ఇమేజ్-ఎ కంప్యూటేషనల్ అప్రోచ్' అనే అంశంపై మన్మథరావు పరిశోధన చేశారు. ఆయనకు గైడ్లుగా ఏయూ ప్రొఫెసర్లు కె.వి.వి.ఎస్.రెడ్డి, ఎం.మల్లికార్జునరావు వ్యవహరించారు. మన్మథరావు అసోసియేషన్ డీన్ స్టూడెంట్ అఫైర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బి.మధుసాహు, పలువురు డీన్లు, హెచ్‌వోడీలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



జయమన్మథరావు

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం

'సంపద తయారీ కేంద్రాలు ఉండాల్సిందే'

సంతబొమ్మాళి: ప్రతి పంచాయతీలోను చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలు ఏర్పాటు కావాలని మండల స్పెషల్ ఆఫీసర్, మత్స్య శాఖ డీడీ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన సంతబొమ్మాళిలో చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ఎక్కడా చెత్త ఉండకూడదన్నారు. తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారుచేసి ఎరువుగా వాడుకోవచ్చన్నారు. దీనివలన రైతులకు ఎరువు అందించడంతో పాటు పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో ఎం.ప్రభావతి, టెక్నికల్ అసిస్టెంట్ వి.వి.రమణ ఉన్నారు.

వరద నీటిలో పంట పొలాలు

● ఎన్ఎం రోడ్డులో కిలోమీటరు మేర నీరు ● వర్షపు నీరుతో ఆది ఆంధ్రా వీధి పాఠశాల విద్యార్థుల అవస్థలు


టెక్కలి: జెండాపేట సమీపంలో నీట మునిగిన పొలాలు


టెక్కలి: ముంపు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు


నందిగాం: సండెమ్మగెడ్డలో నీటి ఉధృతి

జెండాపేట(టెక్కలి): అల్పపీడన ప్రభావంతో మంగళవారం టెక్కలి మండలంలో ఆరు సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో లోతట్టు ప్రాంతాలైన పాతనౌపడ పంచాయతీ పరిధి జెండాపేట, సింగుమహంతిపేట గ్రామాల్లోని పంట పొలాలు నీట మునిగాయి. వరదనీరు పెరుగుతుండడంతో అధికారులు ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఎన్.ఎం.రోడ్డులో రావివలస జంక్షన్ నుంచి చిన్ననారాయణపురం వరకు కిలోమీటరు మేర భారీగా నీరు చేరింది. దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తప్పలేదు. ఎంపీడీవో వై.రవీంద్రకుమార్, ఆర్ఐ రామారావు సూచనల మేరకు రావివలస సర్పంచ్ బడే జగదీష్ హుటాహుటిన జేసీబీతో కాలువ తీయించి వరదనీరు వెళ్లే మార్గాన్ని ఏర్పాటుచేశారు. కాగా దుర్గగెడ్డ, మాలపేటగెడ్డ, భీంపురంగెడ్డ, బొప్పాయిపురంగెడ్డల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎన్ఎం రోడ్డులో దమర వద్ద చెట్టు రోడ్డుపై అడ్డంగా పడడంతో స్థానికులు వాటిని తొలగించారు. ఇక టెక్కలిలోని మండాపొలం, ఎన్టీఆర్ కాలనీల్లో వరద నీటితో స్థానికులు ఇక్కట్లకు గురయ్యారు. ఆది ఆంధ్రా వీధి సమీపంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోకి వర్షం నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఇంజన్లతో నీటిని తోడించారు.

ముంపు ప్రాంతాల్లో టీడీపీ నేతల పర్యటన

మండలంలోని వరదముంపు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు పర్యటించారు. నీట మునిగిన పొలాలు, గండిపడిన గట్ల వివరాలు సేకరించారు. ఏటా ముంపు వలన తీవ్ర నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు తెలిపారు. శాశ్వత పరిష్కారం చూపించి ఆదుకోవాలని రైతులు చిరంజీవి, పార్వతమ్మ, టెంక బిజ్జయ్య విజ్ఞప్తి చేశారు. నష్టం వివరాలను మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లామని టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరి, చాపర గణపతిరావు, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, పరపటి చిన్నయ్యరెడ్డి పాల్గొన్నారు.

పోటెత్తిన వరద నీరు

కోటబొమ్మాళి: భారీ వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు, గెడ్డలు పోటెత్తుతున్నాయి. అనేకచోట్ల పొలాల్లో వరినాట్లు ముంపునకు గురయ్యాయి. నష్టం భారీగానే ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాది పంట నష్టం తప్పేలేదని అంటున్నారు

తగ్గని వరద ఉధృతి

నందిగాం: సండెమ్మగెడ్డలో వరద ఉధృతి తగ్గకపోవడంతో బెజ్జిపల్లి గ్రామస్థులకు అవస్థలు తప్పడం లేదు. మూడోరోజూ బెజ్జిపల్లి నుంచి నందిగాం వచ్చే మార్గంలోని సండెమ్మగెడ్డ వంతెన పైనుంచి నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కాగా నందిగాం ఎస్సీ కాలనీలో ఓ ఇంటి గోడ నేలమట్టమైంది. ఎడతెరిపిలేని వర్షాలకు బట్టేరు మాధవరావు ఇంటి గోడ నానిపోయి కూలింది.

విద్యార్థులే పోలీసులుగా వ్యవహరించాలి


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఐ రాజేష్

నౌపడ ఆర్ఎస్(టెక్కలి): ప్రజలు, పోలీసులు ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవడంతో సమాజంలో అక్రమాలు, దోపిడీలను అరికట్టవచ్చునని ఎస్ఐ జి.రాజేష్ అన్నారు. మంగళవారం ఆయన నౌపడఆర్ఎస్ దరి సాహితీ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్యాయాలను ఎదుర్కొనేందుకు విద్యార్థులు సహకరించాలన్నారు. అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినా సత్వరమే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులకు సహకరించే విద్యార్థులు ఫోన్‌నెంబర్లు, చిరునామా అందించాలని కోరారు. విద్యార్థులు వీలుగా ఉన్న సమయంలో పోలీస్‌స్టేషన్‌లో కార్యకలాపాలను పరిశీలించవచ్చునన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


కిష్టుపురంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కిష్టుపురం(కోటబొమ్మాళి): బదిలీలు ఉపాధ్యాయులకు కొత్తదనాన్ని ఇస్తాయని ఎంఈవో టి.నారాయణరావు అన్నారు. కిష్టుపురం ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన నలుగురు ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించి మాట్లాడారు. బదిలీలు వ్యవస్థలో మార్పును తెస్తాయని, విద్యాభివృద్ధికి, పలు మార్పులకు దోహదపడతాయని అన్నారు. ఇక్కడ పనిచేసి బదిలీ అయిన పట్నాయకుని షణ్ముఖరావు, బి.మాధవీలత, బి.లక్ష్మీకుమారి, వై.స్వాతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిష్టుపురం సర్పంచ్ బి.పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు భారతి, బి.చిన్నవాడు, ప్రధానోపాధ్యాయుడు జి.వి.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి నీలంపేట పాఠశాలకు బదిలీ అయిన ఎల్.వి.ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు.

ఎర్రన్నాయుడుకు నివాళి


ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ

టెక్కలి: జగతిమెట్ట జంక్షన్ సమీపంలోని కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి మంగళవారం ఎంపీ రామ్మోహన్‌నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం పంచాయతీ పరిధి సీరపువానిపేటకు చెందిన బి.రమేష్ ఎర్రన్నాయుడు విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడంతో కార్యకర్తలు జగతిమెట్ట జంక్షన్ వద్ద ఎంపీ వాహనాన్ని నిలిపి ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేయించారు. ఎర్రన్నాయుడు అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు కర్నిక సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రొయ్యల చెరువులను ఉపేక్షించం

● వారం రోజుల్లో తొలగిస్తాం ● స్పష్టం చేసిన ఆర్డీవో వెంకటేశ్వరరావు


మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

సంతబొమ్మాళి: మండలంలో అక్రమ రొయ్యల సాగును ఉపేక్షించేది లేదని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ప్రభుత్వ భూముల్లో రొయ్యల సాగు చేస్తున్న రైతులతో సమావేశమయ్యారు. రొయ్యల చెరువులు అక్రమంగా నిర్మించడంతో వేలాది ఎకరాల పొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతుల నుంచి రోజూ ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల్లో ఎలా రొయ్యలు సాగు చేస్తారంటూ మండిపడ్డారు. ఎన్నిసార్లు చెబుతున్నా పట్టించుకోవడం లేదని, ఈసారి ప్రొక్లైన్లతో రొయ్యల చెరువులను తొలగిస్తామని చెప్పారు. ఆకాశలక్కవరం, రాజపురం, మూలపేట, మేఘవరం, కొల్లిపాడు, కుమందవానిపేట, ఉదయపురం, కారిపేట, రుంకుహనుమంతుపురం, జగన్నాథపురం, ఉమిలాడలో అక్రమ రొయ్యల చెరువులు ఉన్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని, అయినా పద్ధతి మార్చుకోవడం లేదన్నారు. దీనిపై స్పందించిన కొంత మంది రైతులు మండలంలోని మొత్తం రొయ్యల చెరువులు తొలగించాలని, సంతబొమ్మాళిలో కొందరివి మాత్రమే తొలగించడం భావ్యం కాదన్నారు. అందరికీ ఒకేవిధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో ప్రభావతి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు జీరు భీమారావు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి సహస్ర నామార్చన

నందిగాం: మండల కేంద్రం నందిగాంలో వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సామూహిక గణపతి సహస్ర నామార్చన నిర్వహించారు. స్థానిక ప్రగడ వీధి, గణేష్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద గ్రామ పురోహితుడు ఎం.రమేష్‌శర్మ నేతృత్వంలో సహస్ర నామార్చన నిరాటంకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

గొదలాం(సంతబొమ్మాళి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని గొదలాం వీరాంజనేయ వ్యాయామ మండలిలో మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యాయామ మండలి కోచ్ పిలక ధనుంజయ్‌కుమార్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ వర్ధమాన క్రీడాకారులకు ఆదర్శమన్నారు. హాకీకి విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించిన మహనీయుడని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ పీఈటీలు శివాజీ, గవరయ్య, క్రీడాకారులు కృష్ణమోహన్, ఆదిలక్ష్మి, చైతన్య, ధనం, మహేష్, అంజి, అవినాష్, రుద్రయ్య పాల్గొన్నారు.


గొదలాంలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం